
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమగోదావరి
16 శుక్రవారం 18 ఆగస్టు 2017






తీపి దోపిడీ

- అద్దాల షాపుల్లో అందమైన ప్యాకింగ్‌లు
- ఖర్చు రూ.400..అమ్మకం రూ.1000
- తయారీలో ప్రమాదకర రసాయనాలు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

9లో...



ఇక్కడంతా సీతయ్యలే..

- ప్రజా ప్రతినిధుల మాట వినేవారే కరువు
- పిలిపించి మాట్లాడితే సరే.. ఆపై పూర్తి నిర్లక్ష్యం
- అన్ని ప్రభుత్వ శాఖల్లోను ఉదాసీన వైఖరి..
- కొందరు ముడుపులిస్తేనే పనిచేస్తారు
- భీమవరంలో అధికార యంత్రాంగం తీరు

వారు ఎవరిమాటా వినరు.. వారికి నచ్చిన వారికోసమే పనిచేస్తారు.. లేదంటే ఎవరు చెప్పినా డోన్ట్‌కేర్.. ఆర్థిక రాజధాని.. ఆక్వాహబ్‌గా పేరు తెచ్చుకున్న భీమవరంలో కొంతకాలంగా అధికార యంత్రాంగానిదే పైచేయిగా సాగుతోంది. టన్నుల కొద్దీ అలసత్వం.. నిర్లక్ష్యం.. నిర్లిప్తత పెరిగిపోయిందనే విమర్శలు నిజమేనని ప్రజాప్రతినిధులే ఒప్పుకుంటున్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న తమ మాటకు కనీసం విలువ ఇవ్వకపోతే ఎలా అన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

(భీమవరం): ప్రజలతో నిత్యం అవసరముండే పురపాలక శాఖ , పోలీస్ , రెవెన్యూ యంత్రాంగాలు , మిగిలిన ప్రధాన శాఖల్లోని కొందరి అధికారుల వైఖరి ప్రజాప్రతినిధులకు మింగుడు పడడం లేదు.. అధికార పార్టీ అయినా, ప్రతిపక్షమైనా వారికి డోంట్‌కేర్. ఆయా కార్యాలయాల్లో ముడుపుల వ్యవహారాలు పెరిగిపోతున్న కారణంగానే నిబంధనలు ఇక్కడ అమలుకు నోచుకోవు. అక్రమ నిర్మాణాలు, అసంపూర్తి పనులు, అవసరమైన డాక్యుమెంట్ల జారీలో జాప్యం... ఫిర్యాదులపై సకాలంలో స్పందించకపోవడం వంటి బాధ్యతారాహిత్యం

■మిగతా 15వ పేజీలో..



పోలవరం చూసొద్దాం..!

- నేడు ప్రాజెక్టు వద్దకు పార్లమెంటరీ కమిటీ
- నిర్మాణ పనులపై అధ్యయనం
- కొద్ది రోజుల వ్యవధిలోనే కేంద్రానికి నివేదిక
- అప్రమత్తమైన ఇంజనీర్లు
- అన్ని కోణాల్లోనూ కమిటీ పరిశీలన
- వచ్చే వారంలో ప్రాజెక్టు సాధికార కమిటీ రాక

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కీలక దశకు చేరుకుంది. ఇదే తరుణంలో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్రాలు పరస్పర సమన్వయం కుదుర్చుకున్నాయి. ప్రాజెక్టు నిర్మాణ ప్రగతిని కేంద్ర మంత్రులు ప్రశంసిస్తుండగా మరో వైపు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ శుక్ర వారం ప్రాజెక్టును సందర్శించింది. పనులు జరుగుతున్న తీరు, కావాల్సిన నిధులు, ఇప్ప టిదకా అయిన వ్యయం వంటి అంశాలన్నింటిని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తుంది. తమ నివేదికను కొద్ది రోజుల వ్యవధిలోనే కేంద్రానికి నివేదించబోతుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ప్రాజెక్టు తీరుతెన్నులను పార్లమెంటరీ కమిటీకి వివరించేందుకు ఇంజనీర్లను, కాంట్రాక్టు ఏజెన్సీలను అప్రమత్తం చేసింది. ఒక స్పష్టతతో కూడిన వివరాలన్నింటిని కమిటీకి అందించబోతున్నారు. ఇప్పటిదాకా 16 వేల కోట్ల వరకు నిర్మాణ వ్యయం అయ్యింది. దీనికితోడు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి, భూసేకరణ కింద భారీ వ్యయం కాబోతుంది. వీటన్నింటికి మించి పోలవరం ప్రాజెక్టు పరిధిలో మొత్తం వ్యయం 50 వేల కోట్లుగా నిర్ధారించారు. ఇటీవలే కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపింది. 2013 భూసేకరణ సవరణ చట్టం ప్రకారం ఎకరాకు 10.50 లక్షలు చెల్లిస్తున్నారు. ఒక్క కుక్కునూరు, వేలేరుపాడు

■మిగతా 15వ పేజీలో..

వాంతులు అవుతున్నాయని ఆస్పత్రికి వెళ్లిన గర్భిణీ మృతి



వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు ఆగ్రహం

7లో...

అవినీతి చేపకు అంతులేని ఆస్తులు

- అక్రమ ఆస్తులు రూ. 1.21 కోట్లు
- డీఈఈ సలీంపై కొనసాగుతున్న దర్యాప్తు
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీజీ ఠాగూర్

మెయిన్‌లో

నిర్లక్ష్యం.. ప్రాణం ఖరీదు..

- ప్రమాదం అంచుల్లో పిల్లలు
- బోరు బావి, నేల నూతులు
- విద్యుత్ వైర్లు.. రోడ్డు ప్రమాదాలు
- అనేక రూపాల్లో పొంచి ఉన్న ముప్పు..

జంగారెడ్డిగూడెం :


ప్రమాదం ఎప్పుడు ఎలా ముంచుకొస్తుందో తెలియదు.. ఇంటి నుంచి బయటకు వెళితే తిరిగి వచ్చే వరకు నమ్మకం లేని రోజులు ఇవి.. బోరుబావుల్లో పిల్లలు పడి చనిపోతున్నారు.. ఆటవిడుపుకోసం ఇంట్లో చెప్పకుండా వెళ్ళి కాల్వల్లో, గోదారి ప్రాంతాల్లో ఈతలు కొడుతూ గల్లంతవుతున్నారు..పెద్దలే మారాం ముసుగులో పిల్లలను ప్రమాదాల వైపు నెడుతున్నారు.. జరగరానిది జరిగిపోయాక లబోదిబోమంటున్నారే తప్ప పిల్లలకు క్రమశిక్షణ అలవాటు చేయడంలో విఫలమవుతున్నారు. మితిమీరిన గారా బంతో పిల్లలు ప్రమాదాలకు గురవడానికి నేరుగా తల్లి దండ్రులే కారకులవుతున్నారు. వారి కోరింది ఇవ్వడం కోసం నేటి తల్లితండ్రులు పోటీ

■మిగతా 15వ పేజీలో..



ఎర్రకాలువ జలాశయ పంట కాలువలో స్నానాలు చేస్తున్న పిల్లలు (ఫైల్)

● కామెంట్



సమాజంలో అన్ని రంగాల్లో పేరుకుపోయిన చెడును రూపు మాపి సమాజానికి మేలు కలిగేలా పాత్రికేయులు నీతి నిజాయితీతో నిర్భయంగా నిజాలు రాయాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు మూల స్తంభాలైన వాటిలో ఒకటైన పాత్రికేయ రంగం పటిష్టంగా ఉన్నప్పుడే సమాజాభివృద్ధి పరిఢవిల్లుతుంది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పాత్రికేయులు పని చేయాలి. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంతోపాటు చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలి. - ముళ్ళపూడి బాపిరాజు, జడ్పీ చైర్మన్

● మావుళ్లమ్మకు శ్రావణ మాస సారె

శ్రావణ మాసం సందర్భంగా భీమవరం పట్టణంలోని గునుపూడి గ్రామదేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం మావుళ్ళమ్మకు శ్రావణ మాస సారెను అందజేశారు. గునుపూడిలోని అమ్మవారి ఆలయం దగ్గర నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా మావుళ్ళమ్మ ఆలయానికి చేరుకోగా మావుళ్ళమ్మ దేవస్థానం అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. ముందుగా అశ్వత్థ గణపతికి పూజలు చేయించుకున్నారు. తదుపరి మావుళ్ళమ్మను దర్శించుకుని సారెను అందించగా ఆలయ అర్చకులు అమ్మవారికి పూజలు చేసి సారెను సమర్పించారు. భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

- భీమవరం టౌన్





దేవాలయం వద్ద ఉచిత క్షీర ప్రసాదం (పాలు) ప్రారంభించిన దృశ్యం

చిన్నారులకు క్షీర ప్రసాదం

ద్వారకాతిరుమలలో ప్రారంభించిన ఆలయ చైర్మన్

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకునే భక్తులకు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్టు దేవస్థానం చైర్మన్ ఎస్‌వి.సుధాకర్‌రావు అన్నారు. దేవాలయం తూర్పురాజు గోపురం వద్ద ఐదేళ్లలోపు చిన్నారులకు ఉచితంగా పాలును అందజేసే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయంలో భక్తుల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. నూతనంగా నిత్యాన్నదాన భవనం, కళ్యాణకట్ట నిర్మాణం చేయడం జరిగిందని, ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గోశాల వద్దే గోవుల పూజ.. వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకునే భక్తులు దేవాలయం వద్ద ఉన్న గోకులంలోనే కాకుండా గోశాల వద్ద కూడా గోవు పూజలు నిర్వహించుకోవచ్చునని చైర్మన్ సుధాకర్‌రావు తెలిపారు. గోశాల వద్ద గోపూజలు నిర్వహించుకోవడానికి గోకులంను ఏర్పాటు చేశారు. గురువారం గోకులంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను పూజిస్తే సకల దేవతలను పూజించినట్లేనని అన్నారు. గోవులను సంరక్షించాల్సిన బాధ్యత ఉందని, దీనిని పురస్కరించుకుని స్వామివారి దేవస్థానంకు సంబంధించి గోశాలలో 280 గోవులను సంరక్షించడం జరుగుతుందని తెలిపారు. గోవులకు అవసరమైన దానాలు, గడ్డి అన్ని సంమృద్ధిగా అందజేస్తున్నామని తెలిపారు. గోపూజలు చేయించుకునేవారు 516 రూపాయలు చెల్లించి గోపూజలో పాల్గొంటారని, గోపూజలో పాల్గొన్న వారికి కండువా, జాకిట్టు, శ్రీస్వామివారి రెండు లడ్డూ ప్రసాదాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు, ఈఈ వైకుంఠరావు, ఏఈవో ఎం.దుర్గారావు, సూపరింటెండెంట్ కె.కిషోర్ పాల్గొన్నారు.



విరాళం అందజేసిన దాతలకు బాండు అందజేస్తున్న దేవస్థానం ఈవో

అన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన అన్నదాన ట్రస్టుకు భీమడోలుకు చెందిన వి.వెంకటరాజు ఉనికిలి రామమోహన్‌రాజు పేరున లక్ష రూపాయలు విరాళంగా అందజేసినట్టు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు తెలిపారు. విరాళం అందజేసిన దాతలకు శ్రీస్వామివారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదాలను అందజేశారు.



ఏ రంగానికైనా టెక్నాలజీ తోడైతే ఆ రంగం అభివృద్ధిలో పయనిస్తుంది. నేడు అన్ని రంగాల్లో టెక్నాలజీని అందిపుచ్చుకుని అభివృద్ధి ఫలితాలను సాధిస్తున్నారు. ఇప్పుడు వ్యవసాయ రంగంలో కూడా మంచి ఫలితాలు సాధించడం కోసం ప్లాంటిక్ యాప్ అందుబాటులోకి వచ్చింది. ప్రపంచ వ్యాప్తం గా వ్యవసాయ రంగంలో సంచనాలు సృష్టిస్తోంది. ఈ యాప్‌ను జర్మనీకి చెందిన శాస్త్రవేత్తలు 2015వ సంవత్సరం జూన్‌లో ప్రవేశపెట్టారు. అక్కడి నుంచి ప్రపంచ దేశాలు వ్యవసాయ రంగం ఏ దేశాల్లో ఉందో ఆ దేశాలను ఈ యాప్‌కు అనుసంధానం చేశారు. మన దేశంలో కూడా ఇక్రిశాట్ సహాయంతో ప్రాంతీయ భాషలు కూడా ఉండేలా తయారు చేశారు. దీంతో ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఆయా ప్రాంతీయ భాషల్లో యాప్ అందుబాటులోకి వచ్చింది. రైతులు చేయాల్సిందల్లా స్మార్ట్ ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ ఉంటే కొత్త విషయాలు తెలుస్తాయి. తెగుళ్ల నివారణకు సరైన సూచనలతోపాటు అధిక దిగుబడులు సాధించడానికి సలహాలు అందుతాయి.

- ఇరగవరం

అరచేతిలో వ్యవ'సాయం'..!



వ్యవసాయానికి టెక్నాలజీ అనుసంధానం-ప్లాంటిక్ యాప్‌తో అభివృద్ధి ఫలితాలు

సరైన సమయంలో తెగుళ్ల నివారణతోపాటు అధిక దిగుబడుల సాధనకు అవకాశం

వ్యవసాయ రంగంలో రైతులు ఒక భూమిలో వేసినటువంటి అపరాలు, వాణిజ్య, ఉద్యాన పంటలు ఏమైనప్పటికి వాటిని వేసిన తరువాత వాటికి వ్యాధి సోకినా, పురుగు పట్టినా పోషక విలువలు తగ్గినా ఏం చేయాలో తెలియని పరిస్థితి.. ఆ సమయంలో పక్క రైతు ఏది వాడితే అవే మందులను మిగిలిన రైతులు వాడుతుంటారు. ఈ యాప్ ద్వారా రైతులు ఒక భూమిలో వేసినటువంటి పంట ఫొటోను తీసి అప్‌లోడ్ చేస్తే ఆ తెగులుకు

ప్లాంటిక్ యాప్‌తో ఉపయోగం ఇదీ..

కారణం ఏంటి.. అనే విషయం అందులో ఉన్న స్టోరేజీ సామర్థ్యంతో సరి పోల్చి పరిష్కారం మార్గం సూచిస్తుంది. వెంటనే రైతుకు వాడాల్సిన క్రిమిసంహారక మందు వివరాలకు సంబంధించి మొబైల్ ద్వారా సమాచారం వస్తుంది. ఇప్పటి వరకు వ్యవసాయ పంటల్లో వ్యాధులను గుర్తించే సరైన పరిజ్ఞానం లేదు. దీని ద్వారా వ్యాధిని గుర్తించే పరిజ్ఞానం రైతుకు కలుగుతుంది. అంతేకాకుండా ఏ నేలలో ఏ పంట వేయాలి.. అక్కడ వాతావరణం ఏ విధంగా ఉంది అనేది కూడా తెలుస్తుంది. ముఖ్యంగా ప్లాన్‌టెక్స్ యాప్‌లో నాలుగు భాగాలు ఉంటాయి... ఇలా..

● మొదటిది కెమేరా..

కెమేరాలో రైతు క్షేత్ర స్థాయిలో పంటను ఫొటో తీసి ట్యాబ్‌లో పెట్టడం ద్వారా తెగుళ్లకు సంబంధించిన సమాచారం లభిస్తుంది. నివారణకు ఏం చేయాలన్నది రైతులకు తెలుస్తుంది.

● రెండోది సంఘం..

ఇందులో మళ్లీ రెండు రకాలు.. నా సమాజం. ప్రపంచ వ్యాప్తంగా.. నా సమాజంలో మొదటిగా సమస్య స్థితికి దగ్గరలో ఉన్న పరిస్థితిని అన్వయించి చూస్తారు. చుట్టుపక్కల రైతులకు ఇందులో అవకాశం ఉంటుంది. అలా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ సమస్య తెలియజేయాలంటే యాప్‌లో ఉండే కోట్ల మంది రైతులకు ఈ సమస్య అప్‌లోడ్ చేస్తే వారి వద్ద నుంచి సలహాలు, సూచనలు అందుతాయి.

● మూడోది వాతావరణం..

రైతు ఏ ఉష్ణోగ్రతలో పని చేయాలి.. గాలిలో తేమ శాతం ఎంత ఉంది.. పీడనం, ఆర్ద్రత, గాలి వేగం, గాలి ఏ దిశగా వీస్తుంది.. అనే సమాచారం యాప్‌లో ఉంటుంది. అంతే కాకుండా రాగల ఐదు రోజుల్లో వాతావరణం ఏ విధంగా ఉంటుంది..

● నాలుగోది గ్రంథాలయం..

అన్ని రకాల పంటలకు సంబంధించిన తెగుళ్లు, పోషక లోపాలు ఉన్నటువంటి పరిస్థితులు, ఛాయా చిత్రాలతో ఈ గ్రంథాలయంలో పొందుపరుస్తారు. రైతు యొక్క పంట స్థితిని ఇందులో పొందుపరిస్తే వెంటనే దానిని తగ్గించడానికి యాప్‌లో సమాచారం ఉంటుంది. రైతు పండిస్తున్న పంటకు సంబంధించి తెగుళ్లను గ్రంథాలయంలో ఉన్న సమాచారంతో సరిపోల్చుకుని పరిష్కారం పొందవచ్చు. ఈ విధంగా యాప్‌లో పొందుపరచిన వాటితో క్షేత్రస్థాయిలో రైతులు లోపాన్ని వెంటనే గుర్తించి పరిష్కారం పొంది ఎక్కువ దిగుబడి పొందవచ్చు.

సెల్‌ఫోన్‌తోపాటు అవగాహన ఉంటే చాలు..

- ఏవో కరుటూరి రాజేంద్రప్రసాద్, ఇరగవరం



రైతులు పొలాల్లో ఏదైనా సమస్య ఏర్పడితే దాన్ని గుర్తించడం కష్టంగా ఉండి నాటు పద్ధతిలో క్రిమి సంహారక మందులు వాడి ఎక్కువ ఖర్చు పెడుతున్నారు. అయితే అది పోషక విలువల లోపం వల్ల వచ్చిందా.. పురుగు పట్టడం వల్ల వచ్చిందా.. అనేది అధికారులు చెబితే గానికి వారికి తెలియదు. ఈ యాప్ ద్వారా రైతులు సమస్యను వెంటనే గుర్తించి చక్కని పరిష్కారం పొందవచ్చు. ఈ రోజుల్లో సెల్‌ఫోన్‌లు లేని వారు ఎవరూ లేరు. సెల్‌ఫోన్‌పై అవగాహన ఉంటే రైతులు ఏ అధికారి అవసరం లేకుండా పంటలపై దిగుబడిని పొందవచ్చు.

టెక్నాలజీతో రైతుకు చాలా మేలు

- గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, రైతు



రైతులకు ఇటువంటి టెక్నాలజీ వల్ల చాలా మేలు జరుగుతుంది. అయితే ఈ టెక్నాలజీ ఏ విధంగా ఉపయోగించుకోవాలి.. ఎలా ఉపయోగించుకుంటే మంచి ఫలితాలు రాబట్టవచ్చు అనే దానిపై అవగాహన కల్పిస్తే చాలా బాగుంటుంది. అయితే ఈ రోజుల్లో ప్రతీ ఒక్కరూ సెల్ ఫోన్ వాడుతున్నారు. కాబట్టి ఇది నేర్చుకోవడం ఏమి కష్టసాధ్యమైన పని కాదు.

21 నుంచి టీచర్లకు టెలీకాన్ఫరెన్స్

ఏలూరు అర్బన్: విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే-2017లో పరీక్షిస్తామని, సర్వేపై టీచర్లకు అవగాహన కలిగించేందుకు ఈ నెల 21, 22, 23 తేదీల్లో టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎస్ఏ పీవో వి.బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ప్రాథమిక పాఠశాల టీచర్లలో సగంమంది 21న, సగంమంది 22న సంబంధిత ఎంఈవో నిర్ణయించిన ప్రదేశంలో టెలీకాన్ఫరెన్స్‌కు హాజరుకావాలని సూచించారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న తెలుగు, గణితం, సోషల్ సబ్జెక్టు టీచర్లకు 23న టెలీకాన్ఫరెన్స్ ఉంటుందన్నారు.

పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల ఖాళీల భర్తీ

జిల్లాలో పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ ఉద్యోగాల భర్తీకి నియామకాలు చేపడతామని ఎస్ఎస్ఏ పీవో వి.బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీ ఖాళీల భర్తీకి అభ్యర్థుల నుంచి గురువారం దరఖాస్తులు స్వీకరించారు. ప్రధానోపాధ్యాయుల నుంచి టీచర్ల కొరత గురించి వివరాలు రప్పించుకుని ఈ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. పోటీ ఎక్కువగా ఉన్నచోట రాతపరీక్ష ఆధారంగా ప్రతిభావంతులను ఎంపిక చేసి నియమిస్తామన్నారు. దరఖాస్తులను సంబంధిత స్కూలు ఎస్ఎంసీకి పంపిస్తామని, ఎస్ఎస్ఏ ప్రధాన కార్యాలయం నుంచి నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే నియామకాలు జరుగుతాయన్నారు.

రైల్‌టెల్ ప్రత్యేక రేడియో ట్రాన్స్‌పాండర్

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యా కార్యక్రమాల అమలుకోసం ఎస్ఎస్ఏ ప్రత్యేకంగా రైల్ టెల్ పేరిట రేడియోట్రాన్స్‌పాండర్‌ను ప్రారంభించింది. గురువారం ప్రత్యేక రేడియోట్రాన్స్‌పాండర్ పనిచేసే విధానంపై టెస్ట్‌సిగ్నల్స్‌ను పరీక్షించారు. రైల్‌టెల్ పాఠశాల పనిదినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిరంతరాయంగా పనిచేస్తుందని ఎస్ఎస్ఏ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాస్ వెల్లడించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యాకార్యక్రమాల ప్రసారం చేయడానికి వెసులుబాటు లభించిందన్నారు. ఇదిలావుండగా విలీన విద్య రాష్ట్రస్థాయి రెండురోజుల ప్రదర్శన ఈ నెల 21, 22 తేదీల్లో విజయవాడలో నిర్వహిస్తున్నట్లు ఎస్‌పిడి ప్రకటించారు.

మత్స్యశాఖ శిక్షణ కార్యక్రమాలు

ఏలూరు ఫైర్‌స్టేషన్: బాదంపూడి మత్స్య కేంద్రంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు మత్స్యశాఖ జేడీ ఎస్.అంజలి తెలిపారు. కోస్తా జిల్లాల్లోని మత్స్యకార యువకులు, జాలర్లు, సహకార సంఘాల సభ్యులకు చేపల పెంపకంపై శిక్షణ ఇస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఇతరులు శిక్షణ పొందడానికి అర్హులన్నారు. ఈనెల 20న ఏలూరులోని మత్స్యశాఖ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఎంపికైన వారికి సెప్టెంబర్ 1 నుంచి నవంబర్ 30 వరకు మూడు నెలలపాటు శిక్షణ ఉంటుందన్నారు. ఐదో తరగతి, ఆపై చదివిన వారు అర్హులన్నారు. 18 నుండి 30 సంవత్సరాలలోపు వారిని పరిగణనలోకి తీసుకుంటామన్నారు. దరఖాస్తులు జేడీ మత్స్యశాఖ కార్యాలయానికి పంపించాలని ఆమె సూచించారు.

గరగపర్రు దళితులకు న్యాయం చేయాలి

◆ కలెక్టరేట్ వద్ద మహా ధర్నా ◆ ప్రభుత్వ హామీలు అమలు చేయండి : డేగా ప్రభాకర్


ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ, గరగపర్రు బాధితులు

ఏలూరు రూరల్: సాంఘిక బహిష్కరణకు గురైన గరగపర్రు దళితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలుకాలేదని, ప్రభుత్వానికి దళితులపై వ్యతిరేక వైఖరికి ఇది నిదర్శనమని సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ అన్నారు. గరగపర్రు దళితులకు మంత్రులు ఇచ్చిన హామీలు అమలు కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహించారు. డేగా ప్రభాకర్ మాట్లాడుతూ దళితుల పట్ల ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధిలేదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అంబేద్కర్ విగ్రహాన్ని గరగపర్రు గ్రామంలో దళితులు కోరిన చోట నిర్మించాలని చట్టబద్దంగా అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలు, మంత్రులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామ దళితులు కోరిన చోట నెలకొల్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి తీరుతామన్నారు. మృతి చెందిన గ్రామ దళిత నాయకుడు యాకోబు కుటుంబానికి పది లక్షలు ఎక్స్‌గ్రేషియా తక్షణమే అందించాలని, దళిత కుటుంబాలు వారందరికీ లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని, రేషన్‌కార్డు, ఆధార్, ఓటరు గుర్తింపు కలిగి ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకుని అందరికీ ఆర్థిక సాయం అందించాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ గరగపర్రులో దళితులను సాంఘిక బహిష్కరణకు గురిచేసి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ సమస్య పరిష్కరించకపోవడం దారుణమన్నారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రామంలో దళితుల నుంచి వెనక్కి తీసుకున్న కౌలు భూములు తిరిగి ఇప్పించాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్వో కట్టా హైమావతికి అందించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.హేమశంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.అప్పలస్వామి, మహిళా సమాఖ్య నాయకురాలు గల్లా శారద, ఇన్సాఫ్, అమాలుద్దీన్, గిరిజన సమాఖ్య నాయకులు కె.దారయ్య, పి.సోమశేఖర్, ఎం.డి.మున్నీర్, నెక్కంటి జగదాంబ, పి.కన్నబాబు, కె.కృష్ణ, రెడ్డి శ్రీనివాసడాంగే, బండి వెంకటేశ్వరరావు, కె.వెంకట్రావు, వంగా వరలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌కు మరింత వన్నె తేవాలి : ఎంపీ బాబు


భవనం ప్రారంభిస్తున్న ఎంపీ మాగంటి

ఏలూరు సిటీ: ఎంతో ఘనచరిత్ర కలిగిన జిల్లా పరిషత్‌కు మరింత వన్నె తెచ్చేవిధంగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఎంపీ మాగంటి బాబు పేర్కొన్నారు. జిల్లాపరిషత్ కార్యాలయంలో కోటి 74 లక్షలతో ఆధునీకరించిన భవనాలను ఎంపి మాగంటి గురువారం ప్రారంభించారు. తన తాతగారైన మాగంటి సీతారామదాసు జిల్లాబోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు నిర్మించిన భవనాన్ని 65 ఏళ్ళ తర్వాత ఆధునీకరించి నూతన శోభ తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రస్తుత జడ్పీఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ప్రజాసంక్షేమం కోసం చేసే పనుల్లో ఎటువంటి అవకతవకలు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో చేయాలని ఆయన సూచించారు. జడ్పీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు మాట్లాడుతూ జడ్పీటీసీ సభ్యులందరూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని, వారి కృషి మరువలేనిదన్నారు. జడ్పీఛైర్మన్ ఛాంబర్, సీఈవో ఛాంబర్, కార్యాలయ ఛాంబర్లను ఎంపి మాగంటి, ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, సీఈవో డి.సత్యనారాయణ ప్రారంభించారు. మాగంటి సీతారామదాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ సభ్యులు ఎం.సక్కుకుమారి, కె.మార్తమ్మ, ఎం.రాజేశ్వరి, ఘంటా సుధీర్ బాబు, ఎస్.రామచంద్రరావు, ఎ.బుల్లిదొరరాజు, మన్నె లలితాదేవి, కె.అనంతలక్ష్మి, బి.రామారావు, పంచాయతీరాజ్ ఈఈ ప్రకాష్‌నాయుడు, డిప్యూటీ ఈఈ దుర్గారావు పాల్గొన్నారు.

జడ్పీఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజును పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లాపరిషత్ యూనిట్ నాయకులు విజయ్‌కుమార్, సంతోష్, సాయిరామ్‌దుర్గ దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

ఏలూరు రూరల్: ఎస్సీ నిరుద్యోగ యువతకు ఎస్సీ కార్పొరేషన్, ఎస్ఏజీ అకాడమి ఆధ్వర్యంలో 45 రోజులపాటు వెబ్ డిజైనింగ్, డీటీపీ, టాలీ, బ్యూటీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించి అనంతరం వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎస్ఏజీ ట్రైనింగ్ అకాడమి నిర్వాహకులు కాట్రు బాలకృష్ణ తెలిపారు. ఎన్ఆర్ పేటలోని అకాడమి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతి నుంచి పీజీ వరకు చదివి ఉద్యోగ అవకాశాల కోసం చూస్తున్న వారికి శిక్షణ ఇస్తామన్నారు. సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణులై అర్హత కలిగిన అభ్యర్థులకు రూ.12 వేల వరకు జీతం వచ్చే ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయం, కోరుకున్న కోర్సుతోపాటుగా కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా నేర్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు రేషన్, ఆధార్‌కార్డు, విద్యార్హత, కుల ధ్రువీకరణ నకళ్లతో ఈనెల 25లోపు ఎస్సీ కార్పొరేషన్, ఏలూరులో ఉన్న ఎస్ఎజి టౌనింగ్ అకాడమిలో సంప్రదించాలని సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎస్ఐల బదిలీలకు రంగం సిద్ధం

ఏలూరు క్రైం: జిల్లాలో పనిచేస్తున్న ఎస్ఐలలో కొంతమంది బదిలీకి రంగం సిద్ధమైంది. ఇప్పటికే కొందరిని బదిలీ చేయగా మరికొంతమందిని నేడో, రేపో బదిలీ చేయడానికి అధికారులు కసరత్తు చేపట్టినట్టు తెలిసింది. ప్రస్తుతం ఏలూరు వన్‌టౌన్, ఏలూరు రూరల్, ఏలూరు మహిళా పోలీస్‌స్టేషన్, పెదవేగి, గణపవరం, నిడమర్రు, చాగల్లు, గోపాలపురం, కొవ్వూరు టౌన్, కొవ్వూరు రూరల్, ఏలూరు టూటౌన్, టి.నరసాపురం, కొయ్యలగూడెం, చింతలపూడి, పెదవేగి డీటీసీలలో బదిలీలు జరగనున్నట్టు సమాచారం. వీటితోపాటు మరికొన్ని జరిగే అవకాశాలు ఉన్నాయి.

29న మినీ బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక

ఏలూరు రూరల్: జిల్లా బాలబాలికల మినీబాస్కెట్ బాల్స్ ఎంపిక ఈ నెల 20న నిర్వహిస్తామని జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బన్నరెడ్డి జనన ధ్రువీకరణ, ఆధార్‌కార్డులతో హాజరుకావాలన్నారు. వివరాలకు 9440358770, 9441171933 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బీఎస్ఎన్ఎల్ వార్షిక డేటా కార్డులు

ఏలూరు రూరల్: బీఎస్ఎన్ఎల్ ప్రమోషనల్ ఆఫర్‌గా ప్రీపెయిడ్ సెల్ వినియోగదారులకు వార్షిక, అర్ధవార్షిక డేటా ఎస్‌టివిలను ప్రవేశ పెట్టిందని కె.ఎస్.వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. డేటా ఎస్‌టివి 1197 జీఎస్‌టితో కలిపి 14 జిబి డేటా 360 రోజుల కాలపరిమితితో పొందవచ్చని తెలిపారు.

సార్వా ఆరంభంలోనే..



ఎండిపోయింది

అధికారుల నిర్లక్ష్యం అందని సాగునీరు

ఏలూరు రూరల్: సార్వా సాగు ఆరంభంలోనే రైతులకు నీటి కష్టాలు ఎదురయ్యాయి. నాట్లు వేసిన చేలకు నీరు సరఫరా చేయడంలో ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం శాపంగా మారింది. మండలంలో ఐదు వేల హెక్టార్లలో చేలు నీరు లేక ఎండిపోయాయి. అధికారుల వైఖరిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటానంటూ ఇచ్చిన భరోసా నీటి మూటే అయింది. నాట్లు వేసిన చేలు, నాట్లు వేయబోయే భూములు బీటలువారాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

మండలంలోని పోణంగి, సుంకరవారితోట, పాత జాలిపూడి, పోణంగి రోడ్డు తదితర గ్రామాల్లో వేసిన వరి పొలాల్లో భవిష్యత్ ప్రశ్నార్థకమైంది. వర్షాలు కూడా కురవని పరిస్థితి నెలకొంది. ఖరీఫ్ మొదటి నుంచి వాతావరణం అనుకూలించడంతో రైతులంతా వరి సాగు చేపట్టారు. వర్షాలు కురవడంతో దుక్కిదున్ని నాట్లు వేశారు. ఒక్కసారిగా వర్షాలు తగ్గుముఖం పట్టడం, వరి నాట్లకు పూర్తిస్థాయిలో నీరు అందక మాడిపోతున్నాయి.

బీమాపై అవగాహనలేమి

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులు వేసిన పంటలకు ప్రభుత్వం పంటల బీమా ప్రకటించింది. ప్రభుత్వం ఇచ్చిన కటాఫ్ సమయంలోనే రైతుల బీమా ప్రీమియం చెల్లిస్తే పంట వేసినా వేయకపోయినా బీమా వర్తిస్తుందని అధికారులు ప్రచారం చేశారు. కాని క్షేత్రస్థాయిలో రైతులకు బీమాపై అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీమాపై రైతులకు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.



కళ్ల ముందే ఎండిపోతుంది

కౌలుకు సాగు చేస్తున్నా. ఎన్నో కష్టాలు పడి నాట్లు పూర్తి చేసుకున్నా. చుక్కనీరందడం లేదు. ఇంజన్లు పెట్టి నీరుమళ్ళిద్దామంటే సమీపంలో మురుగునీరే ఉంది. కళ్లముందే పంట ఎండిపోతుంది. మందు చల్లుదామంటే నీరుంటేనేగాని సాధ్యంకాదు. ఎకరాకు ఇప్పటికే పదివేలు చొప్పున పెట్టుబడి పెట్టా.

అన్నంరెడ్డి రంగారావు, రైతు

సాగునీరు అందడం లేదు

ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నా. ఇప్పటివరకు పంట పొలాలకు నీరు అందకపోవడంతో నేటికీ నాట్లు వేస్తున్నా. నాట్లు కాపాడుకునేందుకు ఇంజన్లు పెట్టి నీటిని మళ్ళించుకుందామన్నా నీరు రాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

పి.రెడ్డియ్య, రైతు



గురు బోధ



విద్యార్థులకు క్రీడలు తప్పనిసరి

డి.ఉదయకుమార్, డీవైఈవో

“మానసికోల్లాసానికి, శారీరక దారుఢ్యానికి విద్యార్థులంతా క్రీడల్లో పాల్గొనాలి. ప్రతీ పాఠశాలలో విద్యార్థులతో ఆటలు ఆడించేందుకు టైంటేబుల్ రూపొందించడం జరిగింది. టైంటేబుల్ ప్రకారం వ్యాయామోపాధ్యాయులు విద్యార్థులతో ఆటలు ఆడించాలి. ప్రతీ స్కూలులో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడం జరుగుతోంది. క్రీడాపరికరాలను కూడా అందుబాటులో పెడుతున్నారు. క్రీడలతోపాటు యోగా కూడా విద్యార్థులు ప్రాక్టీస్ చేయాలి. దీనికోసం సాయంత్రం వేళల్లో ప్రత్యేక పిరియడ్‌లను నిర్ణయించాం.”

● ఏలూరు అర్బన్

టీడీపీ హయాంలో గ్రామాలు అభివృద్ధి : విప్ చింతమనేని



సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్

ఏలూరు రూరల్: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందని ప్రభుత్వ విప్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. మండలంలోని పైడిచింతపాడులో పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. లంక గ్రామాల్లో మౌలిక వసతులకల్పనకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. అర్హులైన వారికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు నిర్మిస్తామని, స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి లక్షా 50 వేల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రాబోయే రెండేళ్లలో గ్రామాల రూపురేఖలు మారుస్తానని చెప్పారు. కార్యక్రమంలో ప్రత్తికోళ్లలంక సర్పంచ్ ఘంటశాల వెంకటేశ్వరరావు, ఎంపీపీ మోరు హైమావతి, జడ్పీటీసీ సభ్యురాలు మట్టా రాజేశ్వరి, వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, కొల్లేరు, మత్స్యకార వ్యవసాయ సంఘం అధ్యక్షుడు సైదు సత్యనారాయణ, టీడీపీ నాయకులు మోరు సుబ్బారావు, వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రిపబ్లికన్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కుమార్

ఏలూరు రూరల్: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడిగా భీమడోలు మండలం ఎం.ఎం.పురం గ్రామానికి చెందిన సుంకర కుమార్(చినబాబు)ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పి.అంజయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తానని, రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కుల పరిరక్షణకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ గౌరవ అధ్యక్షుడు విపర్తి ప్రసాదరావు, పార్టీ నాయకులు గంజి మురార్జిరాజు, గుర్రా రమేష్‌బాబు, కె.జయరాజు అభినందించారు.

టెన్నికాయిట్‌కు ‘ఉర్దూ’ విద్యార్థుల ఎంపిక

ఏలూరు రూరల్: జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ సెలక్షన్స్‌లో ఎంఎకెఎ నగరపాలక ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థుఉ ఎంపికయ్యారు. బాలికల విభాగంలో సలీమాతస్నీర్, బాలుర విభాగంలో ఎస్.కె.అబ్దుల్‌రహిం ఎంపికయ్యారు. గురువారం పాఠశాల ఆవరణలో వారికి అభినందన సభ నిర్వహించారు. పీఈటీ, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం.డి.జక్రియా, ఎస్ఎంసి చైర్మన్ రహ్మతున్నీసా, ఉపాధ్యాయ సిబ్బంది వారిని అభినందించారు. వీరిద్దరూ ఈనెల 19 నుండి 21వ తేదీ వరకు అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు.

యువత స్వయం శక్తితో ఎదగాలి



బయోమెట్రిక్ హాజరు వేస్తున్న అభ్యర్థులు

ఏలూరు రూరల్: యువత స్వయంశక్తితో ఎదగాలని, రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించాలని ఎంపీపీ మోరు హైమావతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో స్వయం ఉపాధి సోపానం పథకంలో దరఖాస్తుదారులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువత, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసి, కాపు, మైనార్టీలకు రుణాలను అందజేస్తుందన్నారు. వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ అర్హులను ఎంపిక చేసి వారు సక్రమంగా యూనిట్లు నెలకొల్పుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. పోణంగి, చొదిమెళ్ళ, వెంకటాపురం, జాలిపూడి, కొమడవోలు, శ్రీపర్రు, తంగెళ్ళమూడి ప్రాంతాలకు చెందిన వారికి ఎన్ఆర్ పేటలోని ఇండియన్ బ్యాంకు అధికారులు గురువారం ఇంటర్వ్యూ నిర్వహించారు. మధ్యాహ్నం ఏలూరు యూనియన్ బ్యాంకు అధికారులు వెంకటాపురం పంచాయతీలోని చాటపర్రు, చొదిమెళ్ళ, పోణంగి, శనివారపుపేట, సత్రంపాడు కొమడవోలు, తంగెళ్ళమూడి ప్రాంతవాసులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. జన్మభూమి కమిటీ, అధికారులు కలిసి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం అక్రమాలపై నిఘా

ఎక్సైజ్ డీసీ భాస్కరరావు

ఏలూరు క్రైం: జిల్లాలో మద్యం అక్రమ విక్రయాలు జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ వై.వి.భాస్కరరావు తెలిపారు. జిల్లాలో నాటుసారా ఆనవాళ్ళు కనిపించకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేశామన్నారు. మద్యం అక్రమ అమ్మకాలు నిర్వహిస్తున్న వారిపై నిఘా ఉంచడంతోపాటు జిల్లాల్లోని 48 మండలాల్లో ఎక్సైజ్‌శాఖ అధికారులను మండల ఇన్‌చార్జ్‌లుగా నియమించి ఆ మండలంలోని గ్రామాల్లో గ్రామ కమిటీలు కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే వారి సమాచారాన్ని వెంటనే సేకరించి అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. 48 మండలాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించి వ్యూహాత్మకంగా దాడులు నిర్వహిస్తున్నామన్నారు. గత నెల 19వ తేదీ నుంచి ఇప్పటి వరకు 127 కేసులు నమోదు చేసి 138 మందిని అరెస్టు చేసి 596 లీటర్ల మద్యం, 51 లీటర్ల బీరు, నాలుగు వాహనాలు స్వాధీనం చేసుకున్నట్టుగా భాస్కరరావు తెలిపారు.

21న రుద్రహోమం

ఏలూరు రూరల్: పోణంగి ప్రాచీన వైనతేయ స్వామి ఆలయంలో ఈనెల 21న మహామృత్యుంజయ అమృత పాశుపత రుద్రహోమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆలయ చైర్మన్ కమ్మెల సోమశేఖర్ తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు హోమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నేడు హస్త కళల వస్తు ప్రదర్శన

ఏపీ హ్యాండి క్రాఫ్ట్స్ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేపాక్షి క్రాఫ్ట్ మేళాను స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో శుక్రవారం ప్రారంభిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్ మేళా ప్రారంభిస్తారన్నారు. ఈ మేళా సెప్టెంబర్ 3 వరకు నిర్వహిస్తామన్నారు.

హేమ సుందర్‌కు సత్కారం

ఏలూరు రూరల్: స్వతంత్ర భారతి నృత్యరూపకం దశమ వార్షికోత్సవం సందర్భంగా పదేళ్ళగా జాతీయస్థాయిలో వందకుపైగా ప్రదర్శనలు ఇచ్చిన బృందానికి అభినందన సభ విజయవాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్య రూపకంలో ముస్లిం రాజు, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి మూడు భూమికలు పోషించిన ఏలూరుకు చెందిన నాట్యాచార్య డి.హేమసుందర్‌ను ప్రముఖ రచయిత, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ డి.విజయభాస్కర్, స్వతంత్ర భారతీ రూపకర్త సూరవరపు రమేష్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి అభినందించారు.



నాట్యాచార్య హేమసుందర్‌ను సత్కరిస్తున్న దృశ్యం





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో
గురువారం నాటి
కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	50-00
వంగ	20-00
బెండ	18-00
మిర్చి	28-00
కాకర	20-00
బీర	14-00
క్యాబేజి	20-00
క్యారెట్	38-00
దొండ	20-00
బంగాళదుంపలు	13-00
ఉల్లిపాయలు	30-00
దోస	14-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	32-00
గోరుచిక్కుడు	24-00
చామదుంపలు	30-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	36-00
కీరదోస	32-00
ఫ్రెంచ్‌బీన్స్	80-00
రైస్	34-00
కందిపప్పు	63-00
మినపప్పు	72-00
పెసరపప్పు	71-00
చింతపండు	100-00
ఆయిల్	59-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	జయ జానకి నాయక
అంబికా స్క్రీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	గౌతమ్‌నంద
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	లై
క్రాంతి	ఇదేం దెయ్యం

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల రక్తదానం

ఏలూరు అర్బన్: సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల విద్యార్థినులు గురువారం రక్తదానం చేశారు. వంగాయగూడెంలోని గుడ్‌సమరిటన్ కేన్సర్ ఆసుపత్రికి వెళ్ళి స్వచ్ఛందంగా రక్తదానం ఇచ్చారని ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ తెలిపారు. కళాశాల జాతీయ సేవాపథకం (ఎన్‌ఎస్‌ఎస్) వలంటీర్లు స్వచ్ఛంద రక్తదానంలో పాల్గొన్నారని వివరించారు. ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చునని వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మానవతాదృక్పథంతో రక్తదానం ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇటీవల కాలంలో స్వచ్ఛంద రక్తదానంపై విద్యార్థినులు ముందుకు వస్తున్నారని, ఇది శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వై.నీరజ, డాక్టర్ వై.రమ, లుంబిని, బి.మరియమ్మ, ఆర్.జగదీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో ఆరోగ్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ఆదినారాయణ రెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలి



ఆందోళన నిర్వహిస్తున్న మాల మహానాడు యువ నాయకులు

ఏలూరు రూరల్: దళితులను అగౌరవ పరిచేవిధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మాల మహానాడు యువ నాయకులు డిమాండ్ చేశారు. పాతబస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ఆందోళన నిర్వహించారు. మంత్రి ఆదినారాయణరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గొల్లా నరేష్ మాట్లాడుతూ దళితులను జాతి వివక్షతకు గురిచేస్తున్నారని, స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. మంత్రిని తక్షణం బర్తరఫ్ చేసి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే 2019 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. దళితుల మనోభావాలను కించపరుస్తూ తరచూ వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. దీనిపై టీడీపీలోని దళిత ఎమ్మెల్యేలు స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోడా కిరణ్, నగర అధ్యక్షుడు నిడిగట్టు నాగరాజు, పద్మారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి క్షమాపణ చెప్పాలి

ఏలూరు టూటౌన్: దళితులను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలని సీపీఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ ఆదినారాయణరెడ్డి దళితులు శుభ్రంగా ఉండరని, వారికి చదువులురావని, వారికి రిజర్వేషన్లు కొనసాగించడం అనవసరమని వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. దళితులకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించాలన్నారు. లేనిపక్షంలో మంత్రి వ్యాఖ్యలు తెలుగుదేశం పార్టీ వైఖరిగా భావించాల్సి వస్తుందన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించే వ్యాఖ్యలు చేయడం దారుణమని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



చిన్నారులకు యూనిఫాం అందజేస్తున్న ఎమ్మెల్యే బుజ్జి

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే బడేటి బుజ్జి

ఏలూరు రూరల్: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, పేదరికాన్ని పోగొట్టాలనే ఉద్దేశ్యంతో టీడీపీ ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి అన్నారు. స్థానిక పవరుపేటలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో గురువారం అంగన్‌వాడీ కేంద్రం 32లో 18 మంది చిన్నారులకు, అంగన్‌వాడీ సిబ్బందికి యూనిఫాంలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికాన్ని తొలగించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మూడు కేంద్రాలను కలిపి ఒకే చోట ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయిలో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజిలకు వేర్వేరు గదులు కేటాయించి అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. దాతల సహకారంతో యూనిఫాం అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీడీపీవో వై.జయలక్ష్మి, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, చోడే వెంకటరత్నం, జిజ్జువరపు ప్రతాప్, కోరాడ బాలకృష్ణ పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి ఏడాది జైలు

ఏలూరు క్రైం: చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తిపై నేరం రుజువుకావడంతో ఏడాది జైలుశిక్ష, పది వేల రూపాయల జరిమానా విధిస్తూ ఏలూరులోని మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ ఆర్.వెంకటేశ్వరశర్మ గురువారం తీర్పు చెప్పారు. ఏలూరులోని సత్యనారాయణపేటకు చెందిన దత్తాల కృష్ణంరాజు వద్ద విశాఖ జిల్లా గాజువాకకు చెందిన అల్లూరి రామకృష్ణ రవిరాజు తన స్థలాన్ని తనఖా పెట్టి అప్పుగా 31 లక్షల రూపాయలు 2011 సెప్టెంబర్ 11న తీసుకున్నాడు. కొంత అప్పు చెల్లించే నిమిత్తం 2016 అక్టోబర్ 24న 3 లక్షల 25 వేల రూపాయలకు చెక్కును రామకృష్ణ రవిరాజు తీసుకువెళ్ళి దత్తాల కృష్ణంరాజుకు ఇచ్చాడు. ఆ చెక్కును కృష్ణంరాజు తన బ్యాంకు అకౌంట్‌లో వేయగా అది చెల్లలేదు. దీంతో ఏలూరు మొబైల్ కోర్టులో కేసు వేశారు. ఈ కేసు విచారించిన మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ ఆర్.వెంకటేశ్వర శర్మ గురువారం తీర్పు చెప్పారు. అల్లూరి రామకృష్ణ రవిరాజుపై నేరం రుజువుకావడంతో ఏడాది జైలుశిక్ష పది వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడు నెలలు అదనంగా జైలుశిక్ష అనుభవించాలని ఆ తీర్పులో పేర్కొన్నారు.

నిర్వాసితులపై లాఠీచార్జి దారుణం

ఏలూరు టూటౌన్: వంశధార నిర్వాసితులపై పోలీసులు లాఠీచార్జి చేయడం దారుణమని సీపీఎం జిల్లా కమిటీ ఖండించింది. కార్యదర్శి బలరాం మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో రైతులపై, నిర్వాసితులపై దౌర్జన్యం చేయడం, పంటలను రక్షించుకునేందుకు అడ్డుపడుతున్న రైతులు, ప్రజలపై పోలీసులను ఉపయోగించి పాశవికంగా దాడి చేయడం, అరెస్టులు చేసి కేసులు పెట్టడాన్నితీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. నిర్వాసితులకు పునరావాసం కల్పించకుండా, పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించినా, అడ్డుకున్న వారిపై పోలీసులను మోహరింపచేయడం దారుణమన్నారు.

తపాలా సిబ్బంది సమ్మెకు మద్దతు

తపాలా శాఖలోని గ్రామీణ డాక్ సేవక్స్ సమ్మెకు సీపీఎం మద్దతు తెలుపుతున్నట్టు జిల్లా కార్యదర్శి బి.బలరాం తెలిపారు. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉత్తరాల రూపంలో వచ్చే సమాచారాలను ఏ రోజుకారోజు చేరవేయడంలో కీలక పాత్ర వహిస్తున్న సిబ్బందికి న్యాయం చేయాలన్నారు. తపాలా సిబ్బందికి నెలకు కేవలం ఆరు నుంచి ఏడు వేల రూపాయలు జీతం ఇచ్చి వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. జీడిఎస్‌లకు సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని, ఎనిమిది గంటలు పనిచేసే విధంగా నిర్ణయించాలని, పించన్ సదుపాయం కల్పించాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలనే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు పెంపు

ఏలూరు అర్బన్: సర్వశిక్షాఅభియాన్ (ఎస్‌ఎస్‌ఏ)లో అతితక్కువ వేతనాలపై పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపికబురు. ఇప్పుడున్న వేతనాలను పెంచుతూ ఎస్‌ఎస్‌ఏ పీడీ జి.శ్రీనివాస్ గురువారం ఉత్తర్వులు జారీచేశారని పీఆర్‌టీయూ రాష్ట్ర సహ అధ్యక్షుడు పి.ఆంజనేయులు తెలిపారు. పెరిగిన వేతనాలు ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సిఆర్‌పిలకు నెలకు రూ.17,755 (ఇపిఎఫ్, ఇఎస్ఐ కలిపి) చెల్లిస్తారు. డిఎల్‌ఎంటిలు, ఐఇఆర్‌టిలకు నెలకు రూ.17,500, మెస్సెంజర్లకు, పిటిఐలకు రూ.12 వేలు చెల్లిస్తారు. డేటాఎంట్రీ ఆపరేటర్లు, సిస్టమ్ ఎనలిస్టులు, డిపివో మెస్సెంజర్లకు, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయ (కెజిబివి)లో స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్‌టిలు, అక్కౌంటెంట్లు, కుక్‌లు, అటెండర్లు, స్వీపర్లు, పార్ట్‌టైం కంప్యూటర్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లు, ఉర్దూ టీచర్లు, ఏఎన్‌ఎంలు, స్కావెంజర్లు, వాచ్‌మెన్‌లు, పీఈటీలకు కూడా వేతనాలు పెంచారు.

మినీ లోకం



నువ్వే నిలువెత్తు బంగారానివి డియర్...
నీకు బంగారంతో పనేంటి...!

సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	33	25
భీమవరం	33	25
తణుకు	33	26
తాడేపల్లిగూడెం	34	25
నరసాపురం	33	26
పాలకొల్లు	33	26
నిడదవోలు	33	25
కొవ్వూరు	33	26
జంగారెడ్డిగూడెం	34	25

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	9
రాణి చిన్నయమ్మారావు సదనం	17
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	ఖాళీలేవు
ఆండాళ్ సదనం	ఖాళీలేవు
పద్మావతి సదనం	ఖాళీలేవు
ధర్మ అప్పరాయ సదనం	85
కాటేజీలు	13

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	80.00
లైవ్ రిటైల్	94.00
విత్ స్కిన్	132.00
స్కిన్ లెస్	155.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,707
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 27,350
వెండి (కేజీ)	: 40,164

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

ముహూర్తాల్లేవ్!



- ●పెళ్లిళ్లకు నెల రోజులు సెలవే
- ●సెప్టెంబర్ 20 వరకు శూన్య మాసం
- ●ఈ ఏడాది చివరి వరకు ముహూర్తాలు తక్కువే

శ్రావణ ముహూర్తాలు గురువారంతో ముగిశాయి. ఈ నెల 22 నుంచి శూన్యమాసం రానుంది. ఈ కారణంగా సెప్టెంబర్ 20 వరకు మళ్లీ ముహూర్తాలు లేవు. దీంతో పెళ్లి బాజాలు నెల రోజుల పాటు మూగబోనున్నాయి. కార్తీకం లోనూ పెద్దగా ముహూర్తాలు లేవు. కేవలం రెండు రోజులే ఉన్నాయి. అక్టోబరులో గురుమూఢం. ఫిబ్రవరిలో శుక్రమూఢం 3 నెలలు ఉంది. దీంతో ముహూర్తాలు కరువయ్యాయి.

(నరసాపురం)

ఈ ఏడాది శ్రావణమాసంలో పెద్ద సంఖ్యలో వివాహాలు జరిగాయి. ఎక్కువ ముహూర్తాలు ఈ వారంలోనే వచ్చాయి. దీంతో జిల్లాలో వేల సంఖ్యలో గృహ ప్రవేశాలు, వివాహాలు, తాంబులాలు వంటి శుభకార్యాలు జరిగాయి. అత్యధిక సంఖ్యలో వివాహాలు 11, 16, 17 తేదీల్లో జరిగాయి. ఈ మూడు ముహూర్తాల్లో వందల సంఖ్యలో పెళ్ళిళ్ల జరిగాయి. ఈ నెల 22 వరకు శ్రావణమాసం ఉంది. అయితే ముహూర్తాలు లేవు. ఆ తరువాత శూన్య మాసం ప్రవేశిస్తుంది. నెల రోజు పాటు శుభకార్యాలకు మంచి ముహూర్తాలు లేవు. సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 23 వరకు ముహూర్తాలు ఉన్నాయి. ఆ తరువాత గురుమూఢం వస్తుంది. ఈ కారణంగా కార్తీకమాసంలో కూడా ఈసారి పెద్దగా ముహూర్తాలు లేవు. నవంబర్ 11, 12 తేదీల్లోనే రెండు ముహూర్తాలు వచ్చాయి. సాధారంగా గృహ ప్రవేశాలు, వివాహాలు కార్తీకమాసంలో జరుగుతుంటాయి. కానీ ఈసారి అక్టోబర్ 12 నుంచి నవంబర్ 9 వరకు గురుమూఢం వచ్చింది. దీంతో శుభకార్యాలకు ఈ సీజన్‌లో బ్రేక్ పడింది. ఆ తరువాత కూడా మంచి రోజులు లేవు. మళ్లీ ఫిబ్రవరిలో శుక్ర మూఢం వచ్చింది. ఇది ఈసారి మూడు నెలల వరకు ఉంది. ఈ కారణంగా మూడు నెలల పాటు ముహూర్తాలు లేవు. దీంతో శ్రావణ మాసంలో ముహూర్తాలు పెట్టుకున్న వారంతా సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 11 వరకు ఉన్న మంచి రోజుల్లో వివాహాలు చేసుకునేందుకు ముహూర్తాలు పెట్టుకుంటున్నారు.



మాట్లాడుతున్న డీఐజీ రామకృష్ణ



శిక్షణకు వచ్చిన కానిస్టేబుళ్ళు

తల్లిదండ్రుల గౌరవాన్ని పెంచండి

నూతన కానిస్టేబుళ్లతో డీఐజీ రామకృష్ణ

పెదవేగి: తల్లిదండ్రుల గౌరవాన్ని పెంచేలా అందరి మన్ననలను అందుకునేలా విధులను నిర్వహించాలని ఏలూరు రేంజ్ డీఐజీ పీవీఎస్ రామకృష్ణ చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన కొత్తగా ఉద్యోగాలు సాధించిన 234 మంది పోలీస్ కానిస్టేబుళ్ళకు పెదవేగిలోని పోలీస్ శిక్షణా కేంద్రం (డీటీసీ)లో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కమ్యూనికేషన్ ఇండక్షన్ ట్రైనింగ్‌ను డీఐజీ రామకృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతకాలపు సంస్కృతి, సంప్రదాయాలను వదలకుండా దానికి నేటి సాంకేతిక పరిజ్ఞానాన్ని జతపరచి, ఆధునిక విధానంలో కేసుల నమోదు, పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. నేర్చుకున్న విద్యను విధి నిర్వహణలో సక్రమంగా వినియోగించాలని, అప్పుడే విలువతో కూడిన హోదా వెతుక్కుంటూ వస్తుందని డీఐజీ వివరించారు.

క్రమశిక్షణతో శిక్షణ పూర్తిచేయండి: ఎస్పీ

జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ క్రమశిక్షణతో శిక్షణ పూర్తిచేయాలని చెప్పారు. సమాజంలో పోలీస్ వ్యవస్థకు ఒక ప్రత్యేకమైన గౌరవం ఉందని, ఆ గౌరవాన్ని పెంచేలా పోలీసులు వ్యవహరించాలే తప్ప గౌరవానికి మచ్చ తెచ్చేలా ప్రవర్తించకూడదని ఆయన తెలిపారు. పోలీసులను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని బాధితులు మన దగ్గరకు వస్తారని, వారి నమ్మకానికి అనుగుణంగా బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా చూడాలని, అప్పుడే పోలీస్ వ్యవస్థకు మరింత గౌరవం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డీటీసీ ప్రిన్సిపాల్, ఏఎస్పీ వి.రత్న, ఏఆర్ అదనపు ఎస్పీ ఎం.మహేష్‌కుమార్, డీటీసీ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరరెడ్డి, ఎస్‌బీ డీఎస్పీ పి.భాస్కరరావు, ఏఆర్ డీఎస్పీ బి.చంద్రశేఖర్, డీటీసీ ఆర్ఐ మురళి, సీఐలు రమణమ్మ, నాగమురళి, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం కావాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా ఎన్నికల అధికారి శివరామన్

కాంగ్రెస్ కార్యకర్తలతో పార్టీ జిల్లా ఎన్నికల అధికారి శివరామన్

ఏలూరు రూరల్: వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు విజయం అందించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎన్నికల అధికారి వి.ఆర్.శివరామన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక డీసీసీ కార్యాలయంలో సిటీ కాంగ్రెస్, బ్లాక్-2, బూత్ కమిటీల ఎన్నికలకు సంబంధించి కార్యకర్తలతో అభిప్రాయ సేకరణ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. అన్ని రంగాల ప్రజలు మోదీ తీరుతో రోడ్డునపడే పరిస్థితి నెలకొందన్నారు. గడచిన గుజరాత్ మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ ఓటమి చవిచూసిందని, ఆ పార్టీపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందన్నారు. 2019 ఎన్నికల్లో కేంద్రంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. పార్టీ బలోపేతానికి కమిటీలను నియమిస్తున్నామన్నారు. చిన్నచిన్న లోపాలను పక్కనపెట్టి కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. సమావేశంలో పార్టీ నగర అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్‌రావు, నియోజకవర్గ కన్వీనర్ ఏవీఎస్. పద్మరాజు, పార్టీ సీనియర్ నాయకులు దారం బాబూరావు, దండుబోయిన చంద్రశేఖర్, కె.బి.ఎన్.పుండరీకాక్షుడు, గాడి సరోజిని, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి సుబ్బారావు, గొల్లా జోగిరాజు, ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ, చిట్టిబొమ్మ వెంకటస్వామి, రవి కుమార్, కాటూరి దుర్గాప్రసాద్, రిజ్వాన్ అహ్మద్, దాసరి రాంప్రసాద్, టి.ఎన్.స్వామి పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.




వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.



మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘకాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. వైద్య, ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభప్రదం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వాంతులు అవుతున్నాయని
ఆస్పత్రికి వెళ్లిన గర్భిణీ మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆగ్రహం

ఆకివీడు : వాంతులు అవుతున్నాయని ఆస్పత్రికి వెళ్లిన నాల్గవ నెల గర్భిణీ మృతి చెందడంతో వైద్యుల నిర్లక్ష్యమే కారణమని మృతురాలి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకివీడుకు చెందిన ఘంటా భద్రం, సాయిల కుమార్తె మేరీ (31)ని ఖమ్మం జిల్లా దమ్మపేటకు చెందిన తుపాకుల సురేష్‌కు ఇచ్చి వివాహం చేశారు. వారికి మూడు సంవత్సరాల కిందట ఆడపిల్ల పుట్టింది. మేరీ రెండ వసారి గర్భం దాల్చడంతో పుట్టింటికి వచ్చింది. నాల్గవ నెల వచ్చిన తర్వాత గ్రామంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోగా అంతా సక్రమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అయితే ఈ నెల 14న (సోమవారం) ఆమెకు తీవ్రంగా వాంతులు అవ్వడంతో స్థానిక సీహెచ్‌సీలో చేరింది. వైద్యురాలు పరీక్షించి మూడు గ్లూకోజ్ బాటిళ్లు ఎక్కించి ఇంజక్షన్లు చేసి మెరుగైన వైద్యం కోసం భీమవరం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలని చెప్పడంతో భీమవరం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్ళమని చెప్పగా సోమవారం అర్ధరాత్రి ఒంటి గంటకు ఏలూరు ఆస్పత్రిలో చేర్పించారు. మేరీకి వైద్య పరీక్షలు నిర్వహించి మంగళవారం సాయంత్రం 5 గంటలకు కడుపులోని బిడ్డ చనిపోయిందని, బిడ్డను బయటకు తీయడానికి ఈ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు లేవని విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళాలని స్టాఫ్ నర్సు చెప్పింది. అంబులెన్స్ ఏర్పాటు చేయడంతో మేరీని తీసుకుని మంగళవారం రాత్రి విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళగా ఆస్పత్రి గేటు వద్దే తల్లీబిడ్డ చనిపోయారని అక్కడ సిబ్బంది చెప్పారు. రూ.4వేలకు ప్రైవేటు అంబులెన్స్ మాట్లాడుకుని బుధవారం అర్ధరాత్రి మృతదేహాన్ని ఆకివీడులోని ఇంటికి చేరారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ కుమార్తె చనిపోయిందని మేరీ తల్లిదండ్రులు ఆవేదన చేస్తున్నారు. గురువారం పంచాయతీ బోర్డు సభ్యుడు బత్తుల రవికి విషయం తెలపడంతో సర్పంచ్ గొంట్లా గణపతి, ఎంపీటీసీ బొల్లా వెంకట్రావు దృష్టికి తీసుకెళ్ళారు. మేరీ కుటుంబ సభ్యులను గణపతి, వెంకట్రావు పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకుని విలేకర్లతో మాట్లాడారు. ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు లేవనడం హాస్యాస్పదమన్నారు. ఈ విషయం ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్లాతామన్నారు.


మేరీ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, (ఇన్‌సెట్‌లో) మేరి (ఫైల్)

● గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

కొవ్వూరు : పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు మండలం ఆరికిరేవుల బ్రాహ్మణ రేవులో దూకి గల్లంతైన వ్యక్తి మృతదేహం గురువారం లభించింది. తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన నూనె సూర్యభాస్కరరావు (50) ఈ నెల 16వ తేదీన ఉదయం 7.30 సమయంలో సిల్వర్ కలర్ ప్యాషన్ ప్రో బైక్‌పై ఆరికిరేవుల గ్రామం వచ్చాడు. బ్రాహ్మణ రేవులో బైక్‌ను, పాదరక్షలు వదిలి ఒక్కసారిగా గోదావరిలోకి దూకేశాడు. అటుగా వెళుతున్న వ్యక్తులు గ్రామ సర్పంచ్ చావా పాపారావుకు సమాచారం అందించడంతో ఈ విషయాన్ని పట్టణ పోలీసులకు తెలిపారు. పట్టణ పోలీసులు జగ్గంపేట పోలీసులకు సమాచారం అందించగా సూర్య భాస్కరరావు బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం తెల్లవారు జామున మృతదేహాన్ని బయటకు తీసి జగ్గంపేటకు తరలించారు.

● అత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్

ఏలూరుక్రైం : ఒక యువతికి మాయమాటలు చెప్పి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై ఏలూరు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. విజయవాడకు చెందిన ఒక యువతి ఏలూరులోని ఒక కాలేజీలో చదువుతోంది. ఏలూరు రూరల్ మండలం వెంకటాపురం పంచాయతీ ఎన్.పి.రాజుకాలనీకి చెందిన బేతా చక్రధర్ అలియాస్ చక్రి(19) అనే యువకుడికి ఆ యువతితో పరిచయం ఉంది. ఆ యువతికి మాయమాటలు చెప్పి సత్రంపాడు తీసుకువెళ్లి మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేసి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనపై బాధితురాలు తన కుటుంబ సభ్యులు చెప్పి ఏలూరు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ ఎ.ఫైడిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో నిందితుడైన బేతా చక్రధర్‌ను నగర సీఐ ఎన్.రాజశేఖర్ అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్ టెర్రర్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరి మృతి.. ఏడుగురికి తీవ్ర గాయాలు

జిల్లాలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. కలపర్రు టోల్‌గేటు సమీపంలో పాదచారిని మోటార్‌సైకిల్ ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు గాయపడగా సత్యనారాయణపురం వద్ద మద్యం మత్తులో ఆటో డ్రైవర్‌ను మోటార్‌సైక్లిస్టు ఢీకొన్నాడు. లింగపాలెంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు.


తీవ్రంగా గాయపడిన విజయ, సురేష్

● పాదచారిని ఢీకొన్న మోటార్‌సైకిల్..

ఏలూరుక్రైం : మోటారు సైకిల్‌పై వస్తున్న ఒక కుటుంబంతోపాటు రోడ్డుపై నడిచి వెళ్తున్న మరో వ్యక్తి కూడా రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలకు గురయ్యాడు. పెదవేగి మండలం పెదకడిమి గ్రామానికి చెందిన మల్లంపల్లి సురేష్(36), అతని భార్య విజయ(28), వారి ఇద్దరు కుమారులైన మురళీశ్రీకృష్ణ(7), విజయసాయి(4)లు కలిసి విజయవాడలో ఉన్న విజయ తల్లిదండ్రుల వద్దకు వెళ్ళి తిరిగి మోటారు సైకిల్‌పై పెదకడిమి వస్తున్నారు. కలపర్రు టోల్‌గేటు సమీపంలో రోడ్డుపై నడిచి వెళ్తున్న హైదరాబాదుకు చెందిన షేక్ దేవుల్లా(50)ను ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో విజయ తలకు బలమైన గాయమై ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయింది. సురేష్‌కు, అతని ఇద్దరు కుమారులకు కూడా గాయాలయ్యాయి. దేవుల్లాకు తలకు బలమైన గాయమై అతని పళ్ళు ఊడిపోయాయి. క్షతగాత్రులను అంబులెన్సులలో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు ఎంఎల్‌సీగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

● మద్యం మత్తులో...

ఒక యువకుడు మద్యం మత్తులో మోటారు సైకిల్ అతివేగంగా నడిపి రోడ్డుపక్కన ఆటో ఆపి ఇంజన్ బాగు చేసుకుంటున్న ఆటో డ్రైవర్‌ను ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గుంటూరులోని లక్ష్మీనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ అంగిరేకుల శ్రీనివాసరావు(50) తన ఆటోతో కాకినాడ వెళ్ళి తిరిగి గురువారం సాయంత్రం ఇంటికి వెళ్తున్నాడు.


గాయపడిన శ్రీనివాసరావు, మేరుగు రాజేంద్ర

మార్గంమధ్యలో దెందులూరు మండలం సత్యనారాయణపురం వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై ఆటో ఆపి ఇంజన్ చూసుకుంటున్నాడు. అదే సమయంలో పెదవేగి మండలం భోగాపురానికి చెందిన మేరుగు రాజేంద్ర(22) తాడేపల్లిగూడెం వైపు నుంచి మోటారు సైకిల్‌పై వస్తూ శ్రీనివాసరావును ఢీ కొన్నాడు. ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిద్దరిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో హైవే పెట్రోలింగ్ పోలీసులు చేర్పించారు. రాజేంద్ర వేపల ప్యాకింగ్ పనులు చేస్తుంటాడని, గురువారం మధ్యాహ్నం పూటుగా మద్యం తాగి మోటారు సైకిల్‌పై వస్తూ ప్రమాదం చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. వైద్యులు ఎంఎల్‌సీగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

కిరాణ సరుకులు కోసం వెళ్లి దుర్మరణం

లింగపాలెం : గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన లింగపాలెంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం లింగపాలెం గ్రామానికి చెందిన చిక్కవరపు నాగేశ్వరరావు (42) కిరాణ సరుకులు తీసుకునేందుకు ఇంటి వద్ద నుంచి ఉదయం సెంటర్‌కు వచ్చాడు. రాత్రి 11 గంటలైనప్పటికీ ఇంటికి రాకపోవడంతో అతని కుమారుడు నాగేంద్ర గ్రామంలో వెతికాడు. అయితే స్థానిక పెట్రోలు బంక్ సమీపంలోని రోడ్డుపై మృతి చెందిన విషయాన్ని స్థానికులు నాగేంద్రకు తెలిపారు. ఈ మేరకు గురువారం నాగేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి. క్రాంతికుమార్ తెలిపారు.

● యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు

ఏలూరుక్రైం : ఆటో కోసం ఎదురు చూస్తున్న ఒక యువతికి పరిచయం ఉన్న యువకుడు ఆమెను ఇంటి వద్ద దించుతానని నమ్మబలికి తన సోదరి ఇంటికి తీసుకువెళ్ళాడు. ఈ విషయంపై ఆమె తన తల్లిదండ్రులకు చెప్పడంతో ఆ యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు చేశారు. ఏలూరులోని యాదవనగర్‌కు చెందిన ఒక యువతి ఈనెల 12వ తేదీన ఉదయం తన స్నేహితురాళ్లతో కలిసి ఏలూరు పడమరవీధిలో ఫంక్షన్‌కు వెళ్ళింది. ఆమె జూట్‌మిల్లు సమీపంలో ఆటోకోసం ఎదురుచూస్తుండగా వట్లూరునకు చెందిన పండు అనే యువకుడు ఇంటి వద్ద దించుతానని నమ్మబలికి మోటారు సైకిల్‌పై ఎక్కించుకుని దెందులూరు మండలం వేగవరంలో ఉన్న తన సోదరి ఇంటికి తీసుకువెళ్ళాడు. కొద్దిసేపటికి అక్కడ నుంచి బయట పడిన ఆ యువతి ఇంటికి వచ్చి జరిగిన విషయం తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీటౌన్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి హనుమంతరావు


గోదాములను తనిఖీ చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్ : దీపావళి సామగ్రి భద్రపరిచే గోదాముల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి వి.హనుమంతరావు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం, పరిసర ప్రాంతాల్లో దీపావళి సామగ్రి నిల్వచేసే కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపాటి నిర్లక్ష్యం నిండు ప్రాణాలు పోయేందుకు అవకాశం కల్పిస్తుందని హెచ్చరించారు. తాడేపల్లిగూడెం అగ్నిమాపక అధికారి వి.సుబ్బారావు, లైసెన్సుదారులు పాల్గొన్నారు.

ఆక్వేరియం... అందం హాయిగా దం


గోల్డ్‌ఫిష్

▲ ఇంటికి అదనపు హంగు

▲ ఇళ్ళల్లో ఎక్వేరియమ్స్

తాడేపల్లిగూడెం అర్బన్ : విలాసవంతమైన భవనాల్లోనే కాదు.... సామాన్య మానవుల ఇళ్ళలో కూడా నేడు ఎక్వేరియంలు కన్పిస్తున్నాయి. మారుతున్న ట్రెండ్‌కి అనుకూలంగా ప్రజల జీవనశైలి మారుతోంది. విలాసాలతో పాటు ఆహ్లాదాన్ని పెంచే వాటి కోసం ప్రజలు వెతుకులాట ప్రారంభించారు. దీనిలో భాగంగా ఇళ్ళల్లో ఏర్పాటు చేసుకునే ఎక్వేరియమ్స్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వీటికి ఆదరణ కూడా పెరుగుతోంది. కొంత మందికి ఈ ఎక్వేరియమ్స్ ఉపాధిని కల్పిస్తున్నాయి. స్థోమతను బట్టి ఎక్వేరియంలో పెంచే చేపలను కొనుగోలు చేస్తున్నారు. ఎక్వేరియమ్‌లో ఉండే చేపలను తమిళనాడు, కోల్‌కత్తా నుంచి ఇక్కడకు దిగుమతి చేసుకుంటున్నారు. ఈ చేపలు అక్కడ ఆక్సిజన్‌తో నింపిన బ్యాగుల్లో ఇక్కడకు సరఫరా అవుతున్నాయి. వీటిని ఎక్వేరియమ్ షాపుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎక్వేరియాల్లో ఉంచి విక్రయాలు సాగిస్తున్నారు. చేపల తినే ఆహారం, మందులు కూడా విక్రయిస్తున్నారు. రకరకాల అకృతుల్లో ఎక్వేరియమ్స్ మార్కెట్‌లో దర్శనమిస్తున్నాయి. ఎక్వేరియమ్ బాక్సులు సైజును బట్టి రూ.150 నుంచి రూ.5వేల వరకు విక్రయాలు సాగుతున్నాయి. వీటిలో పెంచే చేపలు కూడా రేట్లు ఎక్కువగానే ఉన్నాయి. రూ.3వేల నుంచి రూ.30 వేల వరకు ధరలు పలుకుతున్నాయి. వీటిలో అత్యధికంగా మార్కెట్‌లో ధర పలికే వాటిలో అర్వాణం రకం జాతి రూ.2వేలు, ఫ్లవరాన్ రూ.1500ల వంతున విక్రయిస్తున్నారు. సైజును బట్టి బెలూన్‌మాలి జత రూ.40, రెయిన్‌బోషార్క్ రూ.100-250, ఏంజిల్స్ రూ.30-150, ఫైటర్స్ రూ.50-300, కోయికార్ రూ.50-300, వైట్,బ్లాక్, ఎల్లో మాలిలు రూ.30-50, అస్కర్స్ రూ.500, పేరెట్ గోల్డ్ రూ.600, బ్లాక్‌గోల్డ్ (టెలిస్కోప్) రూ.50-300, గోల్డ్‌ఫిష్ రూ.50-300, షార్క్ రూ.30-300, ఎస్‌కే గోల్డ్ రూ.50-100, జీబ్రాలు రూ.70-200ల వంతున విక్రయిస్తున్నారు.


ఏంజెల్స్



జీబ్రాలు

జాగ్రత్తలు ఇలా...


ఎక్వేరియంలో చేపలు పెంచే వారు కనీస జాగ్రత్తలు తీసుకోకపోతే అవి చనిపోయే అవకాశం ఉంది. ఎక్వేరియంలో సాల్ట్ వాటర్ మాత్రమే నింపాలి. బ్లీచింగ్ లేని నీళ్ల కూడా పోయవచ్చు. ట్యాంకును సబ్బు, షాంపుతో కడగకూడదు. ఏరియేటర్‌ను 24 గంటలపాటు ఉపయోగించాలి. రోజుకు రెండుసార్లు మాత్రమే ఆహారాన్ని అందించాలి. కొద్దికొద్దిగా ఆహారాన్ని మాత్రమే ఇవ్వాలి. ఆహారం నిల్వ ఉండకూడదు.


ఎల్లోపెరాట్




వైట్,బ్లాక్,గోల్డ్ ఫిష్స్

శ్రద్ధ తీసుకోవాలి



కనీస జాగ్రత్తలు తీసుకుంటే ఎక్వేరియంలో పెంచే చేపలకు ఇబ్బందులు ఉండవు. నీటి విషయంలోను, ఆహార పదార్థాల విషయంలోను నిర్వాహకులు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. శుభ్రత విషయంలో కూడా నియమాలు పాటించాలి.

- షాపు యజమాని సాయిప్రసాద్

ఆహ్లాదకర వాతావరణం



ఆహ్లాదకరమైన వాతావరణం ఎక్వేరియం వల్ల ఇంట్లో కనిపిస్తోంది. పిల్లలు కూడా కొద్దిసేపు వీటిని చూస్తూ ఆనందిస్తారు. చేపలకు మేత వేస్తూ వాటిని చూసుకుంటూ ఉండటం వల్ల సమయం ఇట్టే గడిసిపోతుంది. వ్యయప్రయాసలు తక్కువ.

- సీహెచ్ రమణారావు




ఇరవై ఏళ్లుగా ఎక్వేరియం నిర్వహణ




మార్కెట్‌లో కొత్త చేపలు వచ్చాయంటే కొనుగోలు చేయాల్సిందే. ఇరవై సంవత్సరాలుగా ఎక్వేరియం నిర్వహణ చేస్తున్నా. ఇది మనస్సుకు ఎంతో ఆనందం కలిస్తుంది. ఇంటిల్లాపాది చేపలను పెంచేందుకు ఇష్టపడటం వల్ల ఇది సాధ్యపడుతోంది.

- గంగాధరరెడ్డి


సింగపూర్ టార్టాయిస్


ఎక్వేరియమ్ షాపు





తీపి దోపిడీ

(పాలకొల్లు)

ఇదో రకమైన తీపి దోపిడీ... ఖరీదైన మిఠాయిలు కొనుగోలు చేస్తున్నాం అని మురిసిపోతున్నాం కానీ వాటి తయారీ.. అందులో వినియోగించే పదార్థాలు చూస్తే విస్తుపోతాం. ఘుమఘుమలాడే నెయ్యి వాసన వస్తుంటే అబ్బా నేతి మిఠాయి అని మురిసిపోతాం. అయితే అందులో కొందరు మిఠాయి వర్తకులు ఘీ ఫ్లేవర్ కలుపుతారని తెలిస్తే అవాక్కవుతాం. అద్దాల షాపుల్లో అందమైన రంగులు వేసిన మిఠాయిలు కనువిందు చేసే ప్యాకింగుల్లో అమ్మకాలు జరుపుతూ వినియోగదారులను నిలువునా దోచేస్తున్నారు.

ఇప్పుడు జీడిపప్పు ధర గణనీయంగా పెరిగింది. కిలో రూ.800లకు చేరుకుంది. జీడిపప్పుతో తయారుచేసే బెల్లం అచ్చు, బర్ఫీ, కాజూ రోల్ తదితర మిఠాయిలు షాపు పరపతిని బట్టి కిలో రూ.800లు నుంచి రూ. 1000లకు అమ్ముతున్నారు. వాస్తవంగా ఈ మిఠాయిల తయారీలో కాజూ 400 గ్రాములు మాత్రమే వాడతారు. అర కిలో పైబడి పంచదార లేదా బెల్లం కలిపి మిగిలిన 100 గ్రాములు రుచిని తెచ్చిపెట్టే పదార్థాలు కలుపుతారు. ఇలా మొత్తంగా ఒక కిలో స్వీటు తయారుకావడానికి సుమారు రూ. 500లు ఖర్చు అవుతుంది. అయితే అమ్మకాలు రెట్టింపు ధరకు జరుగుతున్నాయి.

● చిన్న కార్ఖానాల్లో తయారీ..

వినియోగదారులు పెద్దషాపుల్లో కొన్నామని మురిసిపోతుంటారు. క్వాలిటీ ఆయిల్, నెయ్యి వాడతారని ఆశిస్తారు. అయితే కొనుగోలుదారులకు తెలియని రహస్యం ఒకటుంది. కొన్ని పెద్ద షాపుల్లో విక్రయించే స్వీట్స్‌లో 50శాతం పైబడి ఇతర చిన్న ఖార్కానాల్లో, ఇండ్ల వద్ద తయారుచేయించినవే. ఆయా తయారీదారులు వాటిలో ఏ మేరకు నాణ్యత పాటిస్తున్నారో వాళ్ళకే తెలియాలి. కేవలం షాపు బ్రాండ్ ఇమేజ్‌తో మిఠాయిలు అమ్మేసి కోట్లు ఆర్జిస్తున్నారు.

● కిలో కనీస ధర రూ. 200

పెద్ద అంగళ్ళల్లో అమ్మే మిఠాయిలు కనీసపు ధర కిలో రూ. 200 లు, ఇవే మిఠాయిలు చిన్న షాపుల్లో రూ. 100 - 120ల మధ్య లభిస్తుంది. అంటే పెద్ద షాపులకు వెళ్ళి చమురు వదిలించుకోవడమే.

● మిఠాయిల తయారీలో..

మిఠాయిల తయారీలో కొన్ని ప్రమాదకర రసాయనాలు ఉపయోగిస్తున్నారు. దీని వల్ల స్వీట్లు తినే వారిపై తీవ్ర ప్రభావం చూపి అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇప్పుడు నెయ్యి కిలో ధర రూ. 500లు పైబడటంతో ఘీ ఫ్లేవర్ ఉపయోగిస్తున్నారు. కిలో నెయ్యి ఉపయోగించే మిఠాయిల్లో కేవలం 5 లేదా 10 ఎంఎల్ ఘీ ఫ్లేవర్ ఉపయోగిస్తే సరిపోతుంది. స్వచ్ఛమైన నేతి వాసనను మైమరపించే విధంగా సువాసనలు వెదజల్లుతాయి.

● నాసిరకం రంగులు...

వివిధ మిఠాయిలు ఆకర్షణీయంగా కనిపించడానికి రంగులు ఉపయోగిస్తున్నారు. అయితే ఆరోగ్య శాఖ నుంచి అనుమతి పొందిన పెద్ద కంపెనీల కలర్స్ కాకుండా నాసిరకం రంగులు మిఠాయిల్లో వాడి వినియోగదారుల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు.

● సిల్వర్ రేపర్..

కొన్ని స్వీట్స్‌పై అందంగా కనిపించడానికి సిల్వర్ రేపర్ అంటిస్తారు. అనుమతి పొందిన రేపర్ అయితే ఆరోగ్యానికి ఇబ్బంది ఉండదు. రేపర్‌తో కలిపి స్వీట్ తిన్నా ప్రమాదం ఉండదు. అయితే అధిక శాతం మిఠాయి అంగళ్ళల్లో తక్కువ రకం సిల్వర్ రేపర్లు ఉపయోగిస్తున్నారు. కొన్ని స్వీట్స్‌పై సిల్వర్ బాల్స్ అంటిస్తారు. ఇవి కూడా ప్రమాదమే. వేడిగా ఉండే మిఠాయిలుపై రేపర్స్, బాల్స్ అంటించడం ద్వారా ఆరోగ్యానికి ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

● కొరవడిన పర్యవేక్షణ..

జిల్లాలోని పురపాలక సంఘాల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తగిన సంఖ్యల్లో లేరు. కొన్ని పురపాలక సంఘాలలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు లేనేలేరు. ఈ పరిస్థితుల్లో పర్యవేక్షణ కొరవడి పలు మిఠాయిల దుకాణాలు తమ ఇష్టానుసారం తయారుచేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. స్థానిక సంస్థల్లో కొందరు ఉద్యోగులు నెలవారీ మాముళ్ళు తీసుకుంటూ తనిఖీలను గాలికి వదిలేశారన్న ఆరోపణలున్నాయి.

కల్తీ - కాటు

- ● అద్దాల షాపుల్లో అందమైన ప్యాకింగ్‌లు..
- ● కేజీకి ఖర్చు రూ.400.. అమ్మేది రూ. 1000కు
- ● మిఠాయిల తయారీ చిన్న కార్ఖానాల్లో.. అమ్మకాలు అద్దాల షాపుల్లో..
- ● తయారీలో ప్రమాదకర రసాయనాలు..
- ● కొరవడిన అధికారుల పర్యవేక్షణ..

శుభ్రత లేని మిఠాయిలతో రోగాలు



బయట మార్కెట్‌లో లభ్యమవుతున్న మిఠాయిలు తయారీలో శుభ్రత పాటించకపోవడం వల్ల అనేక రోగాలు వస్తున్నాయి. దీంతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ఏదైనా రోగం వచ్చి ఆసుపత్రి వెళితే వేలాది రూపాయిలు ఖర్చు అవుతుంది. అందువల్ల ఇంటిలోనే తయారు చేసుకునే మిఠాయిలనే తినడం మంచిది.


- కొల్లి నర్సింహమూర్తి, పాలకొల్లు

కల్తీ మిఠాయిలతో ప్రమాదం



అపరిశుభ్ర, కల్తీ నూనెలతో తయారుచేసిన మిఠాయిలు తినడం వల్ల అనారోగ్యం పాలవుతారు. మిఠాయిల తయారీలో రంగులు, సిల్వర్ రేపర్లు, సిల్వర్ బాల్స్ వాడటం వల్ల అవి తిన్నవారిలో విరేచనాలు, లివర్ సమస్యలు, అలర్జీ వంటి రోగాలు వస్తాయి. క్యాన్సర్, కీళ్ళనొప్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. మార్కెట్‌లో లభ్యమయ్యే మిఠాయిలలో పంది వారు నుంచి తీసిన నూనె కలుస్తోంది. జంక్ ఫుడ్స్ వల్ల పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇంటిలోనే సున్ని ఉండలు, లడ్డూలు, గుళ్ళ శనగపప్పు, వేరుశెనగ గుళ్ళు, జీడిపప్పు వంటి వాటితో మిఠాయిలు తయారుచేసుకుంటే బాగుంటుంది. ఐరన్, మినరల్స్ ఉంటాయి. కార్బోహైడ్రేట్స్‌తోపాటు మాంసకృత్తులు అందేవిధంగా మిఠాయిలు తయారు చేసుకోవాలి.

- డాక్టర్ కేఎస్‌పీఎన్ వర్మ, చిన్నపిల్లల వైద్యులు, పాలకొల్లు



శిథిలావస్థలో లాకులు..షట్టర్లు



ఆధునీకరణలో అత్యవసర పనులు చేపట్టక శివారు భూములకు నీరు అందడం లేదు

కాళ్ళ : డెల్టాలో సాగునీటి కాలువల వ్యవస్థలో కీలకమైన లాకులు, వియర్లు, రెగ్యులేటర్లు దాదాపు 160 ఏళ్ళ కిందట నిర్మించారు. ఈ కట్టడాల నిర్వహణపై దశాబ్దాలుగా నిర్లక్ష్యం కొనసాగుతోంది.ఆధునికీకరణలో వీటి పునర్నిర్మాణానికి అంచనాలు తయారు చేసినా ఒకటి, రెండు చోట్ల మినహా మిగిలిన చోట్ల ఈ పనులు చేపట్టలేదు.ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో క్షేత్రస్థాయిలో ఆయా కట్టడాల పరిస్థితి ప్రమాదకరంగా మారింది.నీటి ఉధృతి ఎక్కువగా ఉండటం వల్ల కట్టడాలు దెబ్బతినే అవకాశాలున్నాయి. గోదావరి నీటి లభ్యత తగ్గినప్పుడల్లా అధికార గణం రబీ సాగును గట్టెక్కించేందుకు అవస్థలు పడుతోంది.

భద్రత కరువు, నీటి వృథా

డెల్టాలో ప్రధాన పంటకాలువలపై 25 లాకుల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. వీటిలో నరసాపురం జీఅండ్‌బీ కాలువపై ఆరేసి చొప్పున లాకులు వీఎండబ్ల్యూ, బ్యాంక్ కాలువలపై మూడేసి, ఉండి, అత్తిలి, కాకపర్రు కాలువలపై రెండేసి,జంక్షన్ కాలువ పై ఒక లాకు ఉన్నాయి. ఎక్కువ శాతం లాకు ద్వారాలు దెబ్బతిని నీరు వృథాగా పోతోంది. అత్యవసర వేళల్లో నీటిని డ్రెయిన్లలోకి మళ్ళించిన చోట్ల ఉన్న వియర్, షట్టర్లు పలుచోట్ల దెబ్బతిన్నాయి.25 లాకుల కట్టడాలు ప్రమాద స్థితికి చేరాయి. ఆధునికీకరణలో గుమ్మంపాడు లాకు, కాకపర్రు వియర్ పునర్నిర్మాణం చేపట్టారు. పశ్చిమ డెల్టాలో సుమారు 7 కాలువల నుంచి విడిపోయే 80 పిల్ల కాలువల్లో ఉన్న స్లూయిజ్‌లు, షట్టర్లు దెబ్బతిన్నాయి. వెంకయ్యవయ్యేరు కాలువలో చిలకంపాడు, యండగండి, ఏలూరుపాడు లాకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఉండి కాలువలో పరిమళ్ళలాకు, చినకాపవరం లాకులు దెబ్బతిన్నాయి.

శిథిలావస్థలో ఏలూరుపాడు లాకులు

డెల్టాలో పరిమళ్ళ లాకు నుంచి ప్రారంభమైన వెంకయ్యవయ్యేరు పంటకాలువ ఏలూరుపాడు లాకుల వద్ద ముగుస్తుంది. ఏలూరుపాడు లాకుల నుంచి ఉప్పుటేరులో కలుస్తుంది. ఒకప్పుడు ఈ లాకుల మార్గం నుంచే జలరవాణా జరిగేది. మచిలీపట్నం వెళ్ళేందుకు మార్గాన్ని ఉపయోగించేవారు.ప్రస్తుతం లాకులు వియర్స్ శిథిలావస్థకు చేరాయి. నిడమర్రు, గణపవరం, ఆకివీడు, కాళ్ళ మండలాల్లోని 40వేల ఎకరాల ఆయుకట్టుకు వెంకయ్యవయ్యేరు ఆయుకట్టు నీరే ప్రధానం. లాకు, వియర్‌లను పట్టించుకునే నాథుడే లేడు.సాగునీటి పారుదలకు అనధికార తూరలు పెద్ద అవరోధంగా మారాయి. ఆక్వాసాగుకు ఆనుకుని ఉన్న వరిచేలకు సాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. వీటి వల్ల శివారు ప్రాంతాల్లో రైతాంగం సాగునీటి కోసం పడుతున్న పాట్లు అంతాఇంతా కాదు. డెల్టాలో అనధికార తూరలు సుమారు 7వేల పైగా ఉన్నాయి. వీటి తొలగింపు పనులపై ఏ నీటి సంఘం ఇప్పటికీ ముందుకు రాలేదని తెలిసింది. నీటి పారుదల, రెవెన్యూ శాఖల అధికారులు ఏ మాత్రం అనధికార తూరల పై దృష్టి పెట్టడం లేదని రైతులు, కౌలు రైతులు వాపోతున్నారు. వీటిని సత్వరమే తొలగించకపోవడంతో శివారున ఉన్న ఆయకట్టు భూములకు సాగునీరు సక్రమంగా రాని పరిస్థితి ఏర్పడనున్నది.

స్నేక్ కింగ్

పేరంపేటకు చెందిన చదలవాడ క్రాంతి

స్నేక్ సేవియర్ సొసైటీ ద్వారా సేవలు

జంగారెడ్డిగూడెం : పామును చూస్తే భయపడని వారుండరు.. ఎంతటి ధైర్యవంతులైనా పామును చూస్తే ఒక్కసారిగా గుండె గుభేలుమంటుంది.. పరుగులు తీయాల్సిందే. అయినప్పటికీ ఎంతోమంది పాము కాటుకు గురై మృత్యువాతకు గురవుతున్నారు. అయితే పాము కన్పిస్తే చెప్పండి.. వచ్చి ఇట్టే పట్టేస్తానంటూ ఒక పాముల పట్టే నేర్పరి (ట్రైనింగ్ పొంది) చె బు త న్నా డు. జంగారెడ్డిగూడెం మండల పేరంపేటకు చెందిన చదలవాడ క్రాంతి పాములను పట్టడంలో నేర్పరి. క్రాంతి కేరళలో స్నేక్ సేవియ ర్ సొసైటీ ద్వారా 8నెలల పాటు పాములు పట్టడంలో శిక్షణ పొందాడు. అక్కడ నుంచి వైజాగ్‌లో 4సంవత్సరాల పాటు పని చేశాడు. ఆ చుట్టు పక్కల ఎక్కడ పాము కన్పించినా క్రాంతి క్షణాల్లో అక్కడ వాలిపోతుంటాడు. ఎంతటి విషపూరితమైన పాము అయినా సరే దానిని పట్టి ఒక గోని సంచెలో ముడి పెట్టి జన సంచారం లేని అటవీ ప్రాంతాల్లో ప్రాణాలతో వదిలి పెడుతుంటాడు. ఇలా వైజాగ్‌లో ఉన్న నాలుగేళ్లలో 7,500 పాములను పట్టుకున్నాడంటే క్రాంతి ఎంతటి నేర్పరో అర్ధ మ వు త ం ది. ప్రస్తుతం ఆయన వైజాగ్ నుంచి సొంత గ్రామమైన పేరంపేట వచ్చి స్నేక్ సేవియర్ సొసైటీని ఏర్పాటు చేసి జిల్లాలోని పలు ప్రాంతాల్లో పాములను పట్టుకుని వాటిని సురక్షితంగా ఉండే అటవీ ప్రాంతంలో వదులుతున్నారు. పాములను పట్టి ప్రజలకు సేవ చేయడంతోపాటు పాముల ప్రాణాలను కాపాడేందుకు సిద్ధమయ్యాడు. జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో కానీ, జిల్లా పరిధిలో కానీ ఎక్కడైనా భయంకర, విషపూరితమైన సర్పాలు కన్పిస్తే వెంటనే తన ఫోన్ నెం. 8099855153ను సంప్రదించాలని కోరుతున్నాడు.


పాములను పట్టుకుంటున్న క్రాంతి


పట్టుకున్న భారీ త్రాచు పాముతో క్రాంతి, జంగారెడ్డిగూడెం ఆర్డీవో లవన్న

Who can approach Insurance Ombudsman?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. What is PMVVY? Give details.
a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
b) The scheme is open to people aged 60 years and above
c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
d) The scheme is exempt from GST
e) All the above

2. When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?
a) 2015 b) November 8, 2016
c) 2014 d) 2012 e) 2011

3. MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?
a) Money Street Memos
b) Mint Street Memos
c) Many Street Memos
d) Most Stressed Memos
e) None of these

4. Current Account and Saving Account (CASA) deposits are called as what?
a) High cost deposits b) Costly deposits
c) Low cost deposits d) Fixed deposits
e) None of these

5. Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?
a) Aadhar card number and mobile phone number
b) PMSBY or PMJJBY c) APY
d) All the above e) None of these

6. A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?
a) Basic Saving Bank Deposit Account (BSBDA);
b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
e) All the above

7. About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?
a) The 'single premium' policies, which are paid in lump sum
b) Monthly c) Quarterly
d) Annually e) None of these

8. The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .
a) June 30, 2017 b) December 2016
c) March 31, 2017 d) April 30, 2017
e) None of these

9. Which type of General Insurance Policies can be purchased online?
a) Motor (2-wheeler & Private car)
b) Health/ Personal Accident/
c) Overseas Mediclaim/ Householder/
d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
e) All the above

10. When a person can renew his general insurance policy?
a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
b) Within one year from the date of expiry
c) Within 2 years from the date of expiry
d) Within 5 years from the date of expiry
e) None of these

11. Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?
a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
b) Below 5 years of age
c) Below 10 years of age
d) Below 12 years of age
e) None of these

12. What is the premium per member under PMSBY?
a) Rs.12/- per annum per member
b) Rs.100/- c) Rs.150/-
d) Rs.250/- e) None of these

13. Who is the Master Policy Holder for PMSBY?
a) LIC b) RBI
c) Participating Bank will be the Master policy holder on behalf of the participating subscribers
d) NABARD e) None of these

14. What is "Group insurance"?
a) Insurance for only one person
b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
c) Insurance for a married couple only
d) Insurance only for unmarried person
e) None of these

15. What is the method of Appropriation of Premium in PMSBY?
a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
d) All the above e) None of these

16. Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?
a) any partial or total repudiation of claims by an insurer
b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
e) All the above

17. Who can approach Insurance Ombudsman?
a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
b) if deceased the legal heir(s) under such policy
c) Both (a) and (b) d) Supreme Court
e) None of these

18. Is there any time limit to approach the insurance ombudsman?
a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
b) Within 2 years c) Within 4 years
d) Within 5 years e) None of these

19. When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?
a) On attaining the age of 50 years
b) On attaining age 70 years (age nearest birth day).
c) On attaining the age of 40 years
d) On attaining the age of 30 years
e) None of these

20. Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?
a) 3 years
b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
c) Both (a) and (b)
d) After the age of 75 years
e) None of these

21. "Health insurance business" means the effecting of contracts for which of the following ?
a) For sickness benefits
b) Medical, surgical or hospital expense benefits, whether in-patient or out-patient travel cover and
c) Personal accident cover
d) All the above e) None of these

22. No policy of life insurance shall be called in question on any ground whatsoever after the expiry of how many years from the date of the policy? (i.e., from the date of issuance of the policy or the date of commencement of risk)
a) three years b) 4 years c) 5 years
d) 6 years e) None of these

23. A contract of marine insurance is an agreement whereby the insurer undertakes to indemnify the assured, in the manner and to the extent thereby agreed, against which of the following?
a) Marine losses, that is to say, the losses incidental to marine adventure
b) Air cargo c) Railway transport
d) Road transport e) None of these

24. State Bank of India (SBI) has informed that it has introduced 'Work from Home Policy' for whom? Give details?
a) Permanent Officers in the Bank.
b) The facility can be availed occasionally up to 5 days a month or for a longer duration
c) It is subject to approval by the Competent Authority not less than officers in the grade of TEGS-VI i.e. Deputy General Manager/TEGSS-I i.e. Chief General Manager
d) All the above e) None of these

25. Which bank has launched a facility where by its existing customers can avail personal loansupto Rs.15 lakhs at its ATMs?
a) ICICI Bank b) Citi Bank
c) American Express d) SBI
e) None of these

26. The second life insurer in India to go public soonis?
a) SBI Life b) LIC
c) New India Insurance
d) United India Insurance
e) Oriental Insurance

Praturi Potayya Sarma

ANSWERS

		7) a	12) a	17) c	22) a
		8) a	13) c	18) a	23) a
1) e	4) c	9) e	14) b	19) b	24) d
2) b	5) d	10) a	15) d	20) c	25) a
3) b	6) e	11) a	16) e	21) d	26) a

ఉద్యోగాలు

బిఎంఆర్‌సిఎల్

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బిఎంఆర్‌సిఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్షన్ ఇంజనీర్ పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 20**

కాంట్రాక్ట్ వ్యవధి: మూడేళ్లు

విభాగాలు - ఖాళీలు: టెలికం 2, ట్రాక్షన్ 2, ఎఎఫ్‌సి 2, సిగ్నలింగ్ 1, సివిల్ / ఆర్‌ఎస్‌ఎస్ 2, సిస్టం డిజైన్ 2, ఇ & ఎం లిఫ్ట్స్ & ఎస్కలేటర్స్ 3, టివిఎస్ & ఇసిఎస్ 2, డిపో 2

వేతనం: నెలకు రూ.35910 + ఇతర అలవెన్సులు

అర్హత: (డిప్లొమా/ బిఇ/ బిటెక్)(మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ మెకట్రానిక్స్/ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇండస్ట్రియల్ కంట్రోల్/ టెలి కమ్యూనికేషన్/ అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ డిజిటల్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ నెట్ వర్కింగ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 35 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని దాని హార్డు కాపీని కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26

చిరునామా: General Manager(HR), Bangalore Metro Rail Corporation Limited, III Floor, BMTC Complex, K.H.Road, Shanthinagar, Bangalore 560027

వెబ్‌సైట్: www.kannada.bmrc.co.in

అడ్మిషన్స్

ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం (ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు)- ఉద్యాన **బిఎస్సీ (ఆనర్స్)**లో ప్రవేశానికి ఉద్దేశించిన **హార్టిసెట్ 2017**కు దరఖాస్తులు కోరుతోంది.

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు పంపాల్సిన చిరునామా: ద రిజిస్ట్రార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, హైదరాబాద్ - 500030

వెబ్‌సైట్: www.skltshu.ac.in

ఐఐఎఎస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ (ఐఐఎఎస్)- కింద పేర్కొన్న రీసెర్చ్ విభాగాల్లో **ఫెలోషిప్**లకోసం దరఖాస్తులు కోరుతోంది

రీసెర్చ్ విభాగాలు: సోషల్/ పొలిటికల్ అండ్ ఎకనామిక్ ఫిలాసఫీ/ కంపేరటివ్ ఇండియన్ లిటరేచర్ (యాన్షెంట్/ మెడ్‌లెవల్/మోడ్రన్/ ఫోక్/ ట్రైబల్)/ కంపేరటివ్ స్టడీస్(ఫిలాసఫీ/ రెలిజియన్/ హిస్టరీ-హిస్టరియోగ్రఫీ, ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ)/ ఎడ్యుకేషన్/ కల్చర్/ ఆర్ట్స్ - పర్ఫార్మింగ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ లాజిక్ అండ్ మేథమెటిక్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్లాబ్లమ్స్ ఆఫ్ నేచురల్ అండ్ లైఫ్ సైన్సెస్/ స్టడీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్/ ఇండియన్ సివిలైజేషన్ ఇన్ ద కాంటెక్స్ట్ ఆఫ్ ఏషియన్ నైబర్స్/ ప్రాబ్లమ్స్ ఆఫ్ కాంటెంపరరీ ఇండియా ఇన్ ద కాంటెక్స్ట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ నేషన్ బిల్డింగ్

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30

చిరునామా: Secretary, Indian Institute of Advanced Study, Shimla- 171005

వెబ్‌సైట్: www.iias.ac.in

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్

2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్

3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి

4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు

5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కెటర్

6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్

7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్

8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
సి) మెర్కెటర్ డి) హెకాటియస్

9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టోగ్రఫి
సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు

10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్


11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు

12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం

13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్

14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యూయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్

15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యూయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని

17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) అండ్రొమెడా డి) బెటిర్‌గ్లిక్స్

18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ప్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్

19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు

20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km

21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సుమెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సుమైనర్

22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%

23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు

25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం

26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హకిన్స్ డి) ఆల్ఫ్‌వెన్

27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు

28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్

29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) కైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు

30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342

31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు

32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు

33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ప్రోటోస్పియర్ బి) కరోనా
సి) క్రోమోస్పియర్ డి) ఏదీకాదు

34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం

35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.

36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కరోనా డి) ఏదీకాదు

37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్పియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు

38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు

39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు

40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

		13) బి	20) సి	27) ఎ	34) ఎ
1) సి	7) ఎ	14) బి	21) డి	28) డి	35) సి
2) బి	8) బి	15) డి	22) ఎ	29) సి	36) సి
3) సి	9) సి	16) ఎ	23) బి	30) ఎ	37) బి
4) ఎ	10) ఎ	17) సి	24) సి	31) బి	38) ఎ
5) బి	11) డి	18) డి	25) బి	32) ఎ	39) సి
6) డి	12) ఎ	19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

నేడు అష్టలక్ష్మీ యాగానికి భూమి పూజ

చింతలపూడి : స్థానిక లయన్స్ క్లబ్ సమీపంలో 15వ అష్టలక్ష్మీ యాగానికి భూమి పూజా కార్యక్రమం గురువారం ఉదయం 8 గంటలకు జరుగుతుందని రఘునాథాచార్యులు తెలిపారు. లోక కల్యాణం కోసం చేస్తున్న ఈ భూమిపూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఈ వేదికకు 'మిదిలా నగరం' అని నామకరణం చేసినట్టు తెలిపారు. ఈనెల 30 వ తేదీ నుంచి సెప్టెంబరు 9వ తేదీ వరకు ఈ యాగానికి సంబంధించి విశేష కార్యక్రమాలు నిర్వహిస్తామని, యాగశాలలో అర్చనలు, హోమాలు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

గురుబోధ



విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

జి. శ్రీనివాసరావు
హెచ్ఎం, ఎంపీపీ పాఠశాల

"విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరు. అందంగా చేతి రాత నేర్చుకోవడం, ఏకాగ్రతతో చదవడం, కష్టంతో కాకుండా ఇష్టపడి చదవడం వల్ల ఉన్నతస్థితికి చేరుకోవడం చాలా సులభం. లక్ష్యాన్ని ఎంచుకుని ప్రణాళికా బద్ధంగా చదివిన వారినే విజయం వరిస్తుంది. ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలి. మంచి స్నేహితులతో మెలుగుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి."

● లింగపాలెం



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ శుక్రవారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

లింగపాలెం, మఠంగూడెం, ధర్మాజీగూడెం, తోచిలకరాయుడుపాలెం, కొణిజర్ల, కలరాయినగూడెం, అయ్యప్పరాజుగూడెం, బాపిరాజుగూడెం, రామచంద్రపురం, కామవరపుకోట, కొత్తూరు

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరత్న	లై
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

గణనాథులు రెడీ..

• గ్రామాల్లో మొదలైన పండుగ సందడి

లింగపాలెం/కామవరపుకోట : పట్టణాల్లోనే అమ్మకాలకు పరిమితమైన గణేష్ విగ్రహాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి వచ్చేశాయి. ప్రస్తుతం వ్యాపారస్తులు గణనాథుని విగ్రహాలు మెట్ట ప్రాంతమైన ధర్మాజీగూడెం, రంగాపురం గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. మరో వారం రోజుల్లో వినాయక చవితి పండుగ సమీపిస్తుండడంతో వినాయకుని విగ్రహాలతో గ్రామాల్లో సందడి నెలకొంది. గతంలో గ్రామీణ భక్తులు ప్రతి ఏడాది వినాయక చవితికి దూరప్రాంతాలైన ఏలూరు, ఇటు చింతలపూడి వంటి పట్టణాలకు వెళ్లి ఆటోలలో, లారీలపై పెద్ద మొత్తంలో ఖర్చులు వెచ్చించి విగ్రహాలు కొనుగోలు చేసి తీసుకొచ్చేవారు. మూడు అడుగుల నుంచి సుమారు 12 అడుగుల ఎత్తు వరకు విగ్రహాలు లభ్యమవుతున్నాయి. విగ్రహాల ధరలు రూ. సుమారు 2,000 నుంచి రూ. 14 వేలు వరకు ఉన్నాయని వ్యాపారస్తులు తెలియజేస్తున్నారు.

కామవరపుకోట మండలంలో...

కామవరపుకోట: గణపతి నవరాత్రులు ఈనెల 25వ తేదీన ప్రారంభం కానుండడంతో విగ్రహాలు తయారుచేసే కార్మికులు విగ్రహాల తయారీలో నిమగ్నమయ్యారు. కామవరపుకోటలో విగ్రహాల అమ్మకాలు మొదలయ్యాయి. రాజస్థాన్, ఒడిస్సా రాష్ట్రాలకు చెందిన కార్మికులు విగ్రహాలను తెల్లసుద్ధతో నమూనా అచ్చులో తయారుచేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. వినాయక విగ్రహాలను పలు రూపాలలో తయారుచేసి భక్తులకు అందజేస్తుంటారు.

తెల్లసుద్ధతో విగ్రహాలు తయారు చేస్తున్నాం



ఆరు నెలల నుంచి విగ్రహాలు తయారు చేస్తున్నాం. ఖమ్మం, సూర్యపేట, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట మండలాల్లో గత 15 ఏళ్లుగా తెల్లసుద్ధతో తయారు చేసిన విగ్రహాలకు రంగులు అలంకరించి కమిటీల వారి ఆర్డర్ల ప్రకారం అమ్మకాలు చేస్తున్నాం. అడుగు సైజు నుంచి 15 అడుగుల వరకు విగ్రహాలను తయారు చేసి అమ్మకాలు జరుపుతున్నాం.

- రవిప్రసాద్, విగ్రహాల తయారీదారుడు

కామవరపుకోటలో..



లింగపాలెంలో వినాయక విగ్రహాలు



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే పీతల సుజాత

చింతలపూడి : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సుజాత అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సమాఖ్యలు ప్రారంభిస్తూ జరిగిన సభలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం సంఘాల ద్వారా కుటుంబాల ఆర్థికాభివృద్ధికి మేకలు, గొర్రెలు వంటి సాయాన్ని అందజేస్తున్నాయని వాటిని వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా 125 గ్రూపులలో 1502 మంది సభ్యులు ఉన్నారని, ఒక్కో యూనిట్‌కు 10 వేలు చొప్పున 8 లక్షల 40 వేలు చెక్కులను అందజేస్తున్నట్టు తెలిపారు. మండలంలో రహదారులు అధ్వానంగా ఉన్న వాటిని రెండేళ్లలో అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తామన్నారు.

నంద్యాలలో మేమే గెలుస్తాం : సుజాత

నంద్యాల ఉప ఎన్నికల్లో గెలుపు మాదేనని సుజాత ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాలలో ప్రతిపక్షాల ఆర్భాటం తప్ప చివరికి గెలుపు మాదేనని, సీఎం చంద్రబాబుపై గౌరవం లేని వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది ప్రతిపక్ష నాయకులకు తగదన్నారు. అభివృద్ధి గురించి మాట్లాడకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముందుగా బైపాస్ రోడ్డులో ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ టీఈ మైఖేల్‌రాజు, ఎంపీడీవో రాజశేఖర్, ఎంపీపీ రామక్క, వైస్ ఎంపీపీ గుత్తా వెంకులు, వెలుగు ఏపీఎం భానుమతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



గొర్రెల పెంపకందారులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుజాత

జర్నలిస్టుల సంక్షేమానికి కఠిన చట్టాలు తేవాలి



జర్నలిస్టుల వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న ఎస్కే ఆజాద్

చింతలపూడి : జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు అరికట్టాలంటే ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీనియర్ జర్నలిస్టు ఎస్.మూర్తజా ఆలీ అన్నారు. గురువారం ఏపీయూడబ్ల్యూజే 60వ వార్షికోత్సవం కార్యక్రమాన్ని చింతలపూడి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరణ అనంతరం సభ నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు ఎస్కే ఆజాద్ మాట్లాడుతూ 60 ఏళ్లు దాటిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా వారి పిల్లలకు ఉన్నత విద్యలో కూడా అవకాశాలు కల్పించాలన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ముందుగా గ్రామంలో మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో రాజారెడ్డి, లంకా డేవిడ్, కేఎస్ఎస్.వీరయ్య, ఎస్కే అమీర్‌పాషా, జిన్నా, మాట్లాడారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధి ఇంటర్వ్యూలు

లింగపాలెం : స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు శుక్రవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహిస్తామని ఎంపీడీవో కృష్ణకుమారి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. శుక్రవారం రంగాపురం ఆంధ్రాబ్యాంక్ పరిధిలోని రంగాపురం, కె.గోకవరం పుప్పాలవారిగూడెం, ములగలంపాడు, ముడిచర్ల, వేములపల్లి, ఆశన్నగూడెం, బాదరాల గ్రామాల దరఖాస్తుదారులకు, 21 న ధర్మాజీగూడెం ఎస్బీహెచ్ (ఎస్బీఐ) పరిధిలోని అయ్యప్పరాజుగూడెం, భోగోలు, నర్సన్నపాలెం, కలరాయినగూడెం గ్రామాల దరఖాస్తుదారులకు, 23న ధర్మాజీగూడెం ఎస్బీఐ పరిధిలోని ధర్మాజీగూడెం, మఠంగూడెం, కొణిజర్ల గ్రామాల వారికి, 28న లింగపాలెం ఎస్బీఐ పరిధిలోని శింగగూడెం, యడవల్లి, తోచిలకరాయుడుపాలెం గ్రామాల వారికి, 30న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ పరిధిలోని లింగపాలెం, కొత్తపల్లి గ్రామాల వారికి ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. అందరూ తమ ఆధార్ కార్డులు తీసుకురావాలన్నారు.

సంక్షిప్త సమాచారం..

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

చింతలపూడి : స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో పూర్వపు విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 2016-17 విద్యా సంవత్సరంలో ఆరు నుంచి పదో తరగతిలలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన వారికి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అల్లంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పది మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశామన్నారు. అనంతరం హెచ్ఎం రాంబాబును సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల నాయకులు కురిశెట్టి తిలక్, ఆచంట శ్రీనివాస్, గోపవరపు వెంకటేశ్వరరావు, మర్రి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



గుండె పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ విశ్వనాథ్

70 మందికి ఉచిత వైద్య పరీక్షలు

కామవరపుకోట : కామవరపుకోట పంచాయతీ తాడిచర్లలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నిర్వాహకుడు పసుమర్తి పార్థసారథి ఆధ్వర్యంలో విజయవాడ ప్రసాద్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ విశ్వనాథ్ గుండె సంబంధిత వ్యాధుల పరీక్షలు జరిపారు. ఈసీజీ, ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. సుమారు 70 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ, ఎ.రాజా, నాగార్జున, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి ఇంటర్వ్యూలకు 60 మంది హాజరు

కామవరపుకోట : కామవరపుకోట ఎస్బీఐ పరిధిలో గురువారం నిర్వహించిన స్వయం ఉపాధి రుణాల ఇంటర్వ్యూలకు 60 మంది హాజరయ్యారని ఎంపీడీవో మనోజ్ తెలిపారు. గురువారం జన్మభూమి కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. కామవరపుకోట, ఉప్పలపాడు, రామన్నపాలెం గ్రామాలకు చెందిన అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారుల నుంచి బయోమెట్రిక్ హాజరు సేకరించామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంటా మాధవరావు, జన్మభూమి కమిటీ సభ్యులు మద్దిపోటి నాగేశ్వరరావు, గంటా రామచంద్రరావు, ఉప్పలపాడు సర్పంచ్ బాలా జలాచంద్రరావు పాల్గొన్నారు.

షిర్డీసాయి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

వట్లూరు (పెదపాడు) : పెదపాడు మండలంలోని పలు సాయిబాబా దేవాలయాల వద్ద గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. పెదపాడు, వసంతవాడ, వట్లూరు, అప్పనవీడు, కలపర్రు తదితర గ్రామాల్లో ఉన్న సాయిబాబా దేవాలయాల వద్ద పెద్దసంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. సాయి భక్తులచే సాయి నామ సంకీర్తన, సాయి నామ పారాయణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా దేవాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. కొన్ని ఆలయాల్లో భక్తులకు అన్నసమారాధాన నిర్వహించారు.

గురు బోధ



విద్యార్థులకు సమయం విలువను తెలియజేయాలి

దేవినేని వెంకటరమణ, మండల విద్యాశాఖాధికారి, పెదపాడు

విద్యార్థులు సమయం విలువను తెలుసుకుని, ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ విషయంలో వారికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు స్ఫూర్తిగా నిలవాలి. క్రమశిక్షణ పాటించి శ్రమిస్తేనే జీవితంలో ఉన్నత విజయాలు సాధించగలరు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందిస్తున్నారు. సృజనాత్మకతను వెలికితీసి, విద్యార్థుల అభివృద్ధిని నిరంతరం సమగ్ర మూల్యాంకణ విధానం ద్వారా సమీక్షిస్తున్నారు. తల్లిదండ్రులు గుర్తించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పి వాటి అభివృద్ధికి సహకరించాలి. ప్రభుత్వం బాలికల విద్యకు ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు కల్పిస్తోంది. వీటిని వినియోగించుకోవాలి.

● పెదపాడు

ఉపాధి రుణాలకు బయోమెట్రిక్ ఇబ్బందులు

పెదవేగి : నిరుద్యోగ యువత ఉపాధికి ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి సోపానం రుణాల మంజూరుకు అభ్యర్థులు ఆదిలోనే అవస్థలు పడుతున్నారు. గతంలో రుణాలు మంజూరైనా నిధులు అందక లబ్ధిదారులు నిధుల కోసం ఎదురుచూసేవారు. కాగా ఇప్పుడు ఇంటర్వ్యూల సమయంలోనే అభ్యర్థులు ఇక్కట్లు పడుతున్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు రుణాలు మంజూరుకు ఇంటర్వ్యూలకు హాజరైన సమయంలో ముందుగా బయోమెట్రిక్ హాజరును తప్పనిసరి చేశారు. పెదవేగిలో గురువారం ప్రారంభమైన సోపానం ఇంటర్వ్యూలలో ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు కేవలం 6మందికి మాత్రమే బయోమెట్రిక్ నమోదు వేశారు. అదేమంటే సిస్టం పనిచేయడంలేదు. మేమేం చేసేదని సిబ్బంది పేర్కొంటున్నారు. కాగా సాయంత్రానికి కూడా బయోమెట్రిక్ హాజరు 50మందికి మించలేదు. బయోమెట్రిక్ నమోదు చేయకపోతే సోపానం రుణానికి అనర్హులవుతారని ముందుగానే అధికారులు చెప్పడంతో అభ్యర్థులు బయోమెట్రిక్ నమోదుకు బారులు తీరారు. 28 యూనిట్లకు 415మంది అభ్యర్థులు హాజరయ్యారు. బయోమెట్రిక్ అందరూ వేయాల్సిందేనని అధికారులు చెప్పడంతో రుణాల మంజూరు తమకే వస్తుందనే ఆశతో అభ్యర్థులు నమోదు కోసం పడిగాపులు పడ్డారు.



అవస్థలు పడుతున్న స్వయం ఉపాధి సోపానం అభ్యర్థులు

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం



ఉద్యోగి సూరిబాబును సన్మానిస్తున్న ఎమ్మెల్యే చింతమనేని

దెందులూరు : ప్రజలందరి సహకారంతోనే జాతీయ ఉపాధి హామీ పథకంలో దెందులూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండోస్థానంలో ఉందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు మండలం జాతీయ ఉపాధిహామీ కార్యాలయంలో కంప్యూటర్ ఉద్యోగిగా పనిచేస్తున్న సూరిబాబును రాష్ట్రప్రభుత్వం జిల్లా ఉత్తమ కంప్యూటర్ ఉద్యోగిగా అవార్డును ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే చింతమనేని, ఎంపీపీ సుశీల, జడ్పీటీసీ సక్కుకుమారి, ఉపాధి ఏపీవో కిషోర్‌కుమార్.. సూరిబాబును ఘనంగా సన్మానించారు. అనంతరం ఉత్తమ జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగిగా అవార్డు పొందిన ఎన్.సత్యనారాయణను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

ప్రజల్లో చైతన్యం రావాలి

● **పెదవేగి స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ రవిప్రకాష్**

పెదవేగి : ప్రజల్లో మార్పు వస్తే నేరాల సంఖ్య తగ్గుతుందని జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ అన్నారు. గురువారం పెదవేగి పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ రవిప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి సమస్యలను సీఐ నాగమురళి, ఎస్సై రామకోటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. మండలంలో లా అండ్ ఆర్డర్ ఎలా ఉంది, ఇసుక అక్రమ రవాణా నిరోధానికి తీసుకుంటున్న చర్యలు, సమస్యాత్మక గ్రామాల్లో బందోబస్తు ఏర్పాట్లు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సున్నితమైన అంశాల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తూ, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. అవాంఛనీయ శక్తుల ఆటకట్టించడం లో ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. పోలీసులు ప్రజలమధ్య మైత్రీ బంధాన్ని పెంచేలా కృషి చేస్తామని, గ్రామాల్లో రాత్రిబస వంటి కార్యక్రమాలతో నేరాల సంఖ్య మరింతగా తగ్గుతుందని ఆయన తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సప్‌వంటి వాటితో మహిళలు వేధింపులకు గురవుతున్నారని, అలాంటివాటి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఆయన హితవు పలికారు. శిథిలమవుతున్న పోలీస్ క్వార్టర్స్ మరమ్మతులకు నిధులు కేటాయిస్తామని ఆయన చెప్పారు. నీతి, నిజాయితీతో పనిచేయాలని, పేకాట, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ రవిప్రకాష్ హెచ్చరించారు.



పెదవేగి పోలీస్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రవిప్రకాష్



గ్రామ దీప్ ఏర్పాటు చేసిన ప్రచార ఫ్లెక్సీ

ఆలోచింపచేసేలా ప్రచార ఫ్లెక్సీ

దెందులూరు : గ్రామం అభివృద్ధికి, ప్రభుత్వ పథకాల అమలు, స్వచ్ఛభారత్, వనం-మనం, గ్రామ ఐక్యతలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ గ్రామదీప్ స్వచ్ఛంద సంస్థ రోజురోజుకూ వినూత్నంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తోంది. దీంతోపాటు సంక్రాంతి, ఉగాది కార్యక్రమాలప్పుడు గ్రామానికి చెందినవారు ఏ దేశంలోగాని, రాష్ట్రంలోగాని, ప్రాంతంలోగాని ఉద్యోగాలు, పలు రంగాల్లో ఉన్నవారందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి గ్రామదీప్ పేరుతో సంప్రదాయబద్ధంగా పండుగను నిర్వహించడం చేస్తోంది. అలాగే ఐక్యతా వనం పార్కు, బస్టాండ్, గ్రామం, గ్రామశివారుల్లో మొక్కల పెంపకం, మొక్కల రక్షణ, విద్యార్థుల భాగస్వామ్యంతోపాటు సెలవుల సమయాల్లో విద్యార్థులకు వినూత్న కార్యక్రమాల ద్వారా విహారయాత్రలు నిర్వహించి ఇప్పటికే ప్రజల మన్ననలు పొందారు. ఇప్పుడు కొవ్వలిలో నూరుశాతం మరుగుదొడ్లు ఉన్నప్పటికీ అక్కడక్కడా మహిళలు, పురుషులు ఆరుబయట మలమూత్రవిసర్జనలకు వెళుతుండడంతో గ్రామదీప్ ఆధ్వర్యంలో మలమూత్రవిసర్జన చేసే ప్రాంతాల్లో ఆరుబయట వెళ్తే మనకు, పశువులకు తేడా ఏమిటని ఆలోచింపచేసేలా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి గ్రామస్థులకు కౌన్సెలింగ్ ఇస్తూ సేవాకార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నారు.



వీరమ్మకుంట వద్ద సీజ్ చేసిన వాహనాలతో రెవెన్యూ, పోలీసు అధికారులు

కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న వాహనాలు సీజ్

వీరమ్మకుంట (పెదపాడు) : చేపల చెరువులో ఐషర్ వేసేందుకు కోళ్ల వ్యర్థాలను ఐషర్ వాహనాల్లో తీసుకువస్తుండగా తనిఖీలు నిర్వహించి వాహనాలను సీజ్ చేసినట్లుగా పెదపాడు ఏఎస్సై ఎన్.వి. సత్యనారాయణ తెలిపారు. టీఎస్ 06 వీబీ 3314, ఏపీ 37టీవై 6168 నెంబర్లు గల ఐషర్ వాహనాల్లో వ్యర్థాలను తరలిస్తుండగా వీరమ్మకుంట గ్రామ సమీపంలో వాటిని పట్టుకున్నట్లు ఏఎస్సై సత్యనారాయణ చెప్పారు. హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాల నుంచి వీటిని తరలిస్తున్నారని పోలీసులు తెలిపారు. చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలను వేయడం వల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని, వీటి వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహన యజమాని, డ్రైవర్లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వ్యర్థాలను పెదపాడు శివారు రామచంద్రపురం గ్రామాన్ని ఆనుకుని ఉన్న కోడువంతెన గట్టున పూడ్చిపెట్టినట్లు పోలీసులు తెలిపారు.

అవకతవకలు నివారించేందుకే గ్రామ సభల నిర్వహణ

దెందులూరు : గ్రామాల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా... ఇళ్లస్థలాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నిజంగా స్థలాలు ఉన్నాయా లేదా అనేది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని దెందులూరు తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వేణుగోపాల్ అన్నారు. గురువారం శ్రీరామవరం గ్రామంలో మండలస్థాయి అధికారులతో గ్రామసభను నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఇళ్లస్థలాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తుదారుడి ఆర్జీని పరిశీలించి స్థలం ఉందా లేదా అని నిర్ధారించిన తర్వాతే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. శ్రీరామవరం గ్రామంలో కొంతమంది వ్యక్తిగత మరుగుదొడ్లలో అవకతవకలు జరిగాయని ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారణ చేశామని, మరుగుదొడ్డి నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లులు చెల్లించామని, గ్రామంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ మోతుకూరి నాని, తదితరులు ఉన్నారు. గోపన్నపాలెంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజారత్నం, కార్యదర్శి ధర్మరాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పెరుగ్గూడెంలో ఎంపీడీవో వేణుగోపాల్, సర్పంచ్ గొన్నూరి మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామవరంలో గ్రామసభ నిర్వహిస్తున్న తహసీల్దార్ కుమార్

స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు ప్రారంభం

దెందులూరు : ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని ప్రతీ ఒక్కరూ అభివృద్ధి చెందాలని దెందులూరు ఎంపీపీ పప్పల సుశీల, జడ్పీటీసీ ముమ్మిడి సక్కుకుమారి అన్నారు. గురువారం దెందులూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్ ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్‌లకు ముఖాముఖి ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఎంపికైన లబ్ధిదారులు యూనిట్‌లను ఏర్పాటు చేసి తద్వారా అభివృద్ధి చెంది బ్యాంకుకు చెల్లించవలసిన రుణాన్ని సక్రమంగా చెల్లించి మరి కొంతమందికి రుణాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. పలు గ్రామాల నుంచి వచ్చిన యువతీ, యువకులు పాల్గొన్నారు.

పెదవేగిలో..

పెదవేగి : 2017 - 18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిరుద్యోగ యువత ఉపాధి రుణాలకు గురువారం ఇంటర్వ్యూలు ప్రారంభించారు. పెదవేగి ఇండియన్ బ్యాంకు పరిధిలోని పెదవేగి, గార్లమడుగు, లక్ష్మీపురం, కొప్పులవారిగూడెం గ్రామాలకు సంబంధించి స్వయం ఉపాధికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బక్కయ్య ఆధ్వర్యంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 28 యూనిట్‌లకు సంబంధించి ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ ఇంటర్వ్యూలకు 415మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇండియన్ బ్యాంకు మేనేజర్ విజయభాస్కరరెడ్డి అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారు.



పెదవేగిలో ఉపాధి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

పెదపాడు : నిరుద్యోగ యువతకు వివిధ బ్యాంకుల ద్వారా సబ్సిడీపై రుణాలను అందజేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను పెదపాడు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు గురువారం జరిగాయి. అప్పనవీడు గోదావరి గ్రామీణ బ్యాంకు పరిధిలోని అప్పనవీడు, ఏపూరు గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు, ఎస్‌బీఐ పెదపాడు బ్యాంకు పరిధిలో పెదపాడు, సత్యవోలు, కొత్తముప్పర్రు, వసంతవాడ, సకలకొత్తపల్లి, పునుకొల్లు, తోటగూడెం, వీరమ్మకుంట, ఏపూరు, కొణికి, ముప్పర్రు గ్రామాలకు చెందిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, బ్యాంకు అధికారులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి సర్టిఫికెట్లను పరిశీలించారు. శుక్రవారం గోదావరి గ్రామీణ బ్యాంకు నాయుడుగూడెం బ్యాంకు పరిధిలో నాయుడుగూడెం, సత్యవోలు, గుడిపాడు, పెదపాడు, సకలకొత్తపల్లి గ్రామాలు, సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏలూరు పరిధిలో వీరమ్మకుంట, ఆంధ్రాబ్యాంకు వసంతవాడ పరిధిలోని గ్రామాల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. BONB ▸......................
2. YABB ▸......................
3. TOAC ▸......................
4. CHIR ▸......................
5. ICNH ▸......................

జంతర్‌మంతర్

1. ర్ణయంని ▸......................
2. భఅయం ▸......................
3. దులుస్తు ▸......................
4. రోపక్షం ▸......................
5. యికిరా ▸......................

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ
ముసుగులో లేను
జేబులో ఉన్నా కానీ జాబులో లేను
గీతలో ఉన్నా కానీ గీటులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

సమస్త తప్పిదాలకూ కారణం మనసు. దాన్ని సరిగ్గా ఉంచుకుంటే ఎప్పటికీ తప్పులు చేయవు.
- గౌతమ బుద్ధుడు

'ఐక్యూ'లో ఐన్‌స్టీన్‌ను దాటేశాడు!



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రాహుల్ అనే కుర్రాడి ఐక్యూ (ఇంటెలిజెంట్ కోషంట్) గురించి గూగుల్‌ను ఎక్కువ శాతం అడుగుతున్నారట. బ్రిటన్‌లోని చానెల్ 4 టీవీలో 'చైల్డ్ జీనియస్' కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే గట్టోడు అనిపించుకున్న రాహుల్ ఓవర్‌నైట్ హీరో అయ్యాడు. ఈ బుడతడు భారత సంతతికి చెందినవాడు కావటం మరో విశేషం.

రాహుల్ కుటుంబం ఉత్తర లండన్‌లోని బార్నెట్ ప్రాంతంలో నివసిస్తోంది. రాహుల్ తండ్రి మనీష్ ఐటి కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కోమల్ ఫార్మసిస్ట్. రాహుల్ వయసు పన్నెండేళ్లు. బ్రిటన్‌లోని 4 చానల్‌లో ఓ వారం పాటు జరిగిన 'చైల్డ్ జీనియస్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటున్నాడు. ఈ పోటీ కోసం సదరు కార్యక్రమ నిర్వాహకులు 8-12 ఏళ్లలోపు వయసున్న 20 మందిని ఎంపిక చేశారు. వారే పోటీలో పాల్గొంటారు. తొలి రౌండ్‌లోనే రాహుల్ కత్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు. స్పెల్లింగ్ టెస్ట్‌లో పూర్తి మార్కులు పొందాడు. జ్ఞాపకశక్తి పరీక్షలో 15 ప్రశ్నలకు గానూ 14 ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చాడు. అతని ఐక్యూ లెవల్‌ను 162గా నిర్ధారించారు. ఇది ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ ఐక్యూ లెవల్ కంటే ఎక్కువ కావటంతో రాహుల్ మోస్ట్ పాపులరయ్యాడు. ఇక తదుపరి పరీక్షల తర్వాత ఈ వీకెండ్‌లో విజేతను ప్రకటిస్తారు.



4 చానల్ 'చైల్డ్ జీనియస్' కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

లాటిన్ భాషపై ప్రేమ..

"మ్యాథ్స్, జీకే అంటే ఇష్టం. నా ఫేవరేట్ భాష లాటిన్. నాకు తెలిసి నేను మేధావి అనుకుంటా. ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుంచుకుంటాను. ఎప్పుడూ అందరికంటే ది బెస్ట్ ఉండాలి.. అనుకునే మెంటాలిటీ నాది" అంటూ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఏదైనా రివైజ్ చేసుకోలేకపోతే రాహుల్ బాధపడిపోతాడట. ఆటలాడుకునే ఆడుకునే ఎక్స్ బాక్స్ తన దగ్గర ఉంటే తెగ హ్యాపీగా ఫీలవుతాడట ఈ బాల మేధావి.

మా వాడే విజేత

రాహుల్ జ్ఞాపకశక్తి భేష్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. అన్నట్లు విశేషమేంటంటే రాహుల్ శిక్షణ తీసుకుంది స్వయాన తన తండ్రి దగ్గరే. మొత్తానికి రాహుల్ తలితండ్రులు మాత్రం ఈ పోటీలో తమ కొడుకు విజేతగా నిలుస్తాడని నమ్మకంగా చెబుతున్నారు. ఈ వారాంతంలో జరిగే ఫైనల్‌లో రాహుల్ విజేత కావాలని మనమూ కోరుకుందాం!


టంగ్ ట్విస్టర్స్

1. Who ever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan
5. A black bloke's back brake-block broke.

ఔనా!

ఎక్కువ ఐక్యూ (ఇంటెలిజెంట్) ఉన్న వాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగా వీళ్ల డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్లకంటే వీళ్లపై 3 రెట్లు ఎక్కువగా ఉంటుంది.

బొమ్మ గీయండి



రంగులు అద్దండి



జత పరచండి




చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : రోహిత్ కళ్లు మూసుకుని రాస్తున్నావేంటి?
రోహిత్ : పరీక్షల్లో చూసి రాయకూడదని మా అమ్మ చెప్పింది టీచర్.
టీచర్ : !!!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. NOBB 2. BABY 3. COAT 4. RICH 5. CHIN **జంతర్‌మంతర్** : 1. నిర్ణయం 2. అభయం 3. దుస్తులు 4. పరోక్షం 5. కిరాయి **చెప్పగలరా?** : విజేత

ఇక్కడంతా సీతయ్యలే..

(మొదటి పేజీ తరువాయి)

కనిపిస్తూ ఉంటుంది. ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీ అమలు చేసినప్పటికీ నిర్ణీత కాలంలో ప్రజాసమస్యలు పరిష్కారం కావడం లేదు. పైగా సీఎం పర్యటన, కలెక్టర్ రివ్యూ, రీజనల్ అధికారి పర్యటన అంటూ కొన్ని సాకులు చెబుతూ ప్రజాసమస్యలు గాలికొదిలేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖలను పిలిపించి ఫలానా వ్యక్తి సమస్య వెంటనే పరిష్కరించమని చెప్పినా అక్కడ సరే అని కార్యాలయానికి వెళ్ళి చేయకపోతే ఏంటి అనే ధోరణి కనిపిస్తోంది.

ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల్లో తీరిదీ

ప్రజలతో నిత్య సంబంధాలుంటే పురపాలక సంఘంలో చాలామంది యంత్రాంగం వైఖరి ప్రజల సమస్యలను పరిష్కారానికి అవరోధంగా మారింది. మంచినీటి సరఫరా, ఇంటిప్లాన్‌లు, వీధిలైట్లు, విద్యుత్ సరఫరా, రోడ్లు, డ్రైయినేజీ వంటి సమస్యలతో నిత్యం ఇబ్బందులకు గురవుతూ ఉంటారు. వీటిపై పురపాలక సంఘం ప్రత్యేక యాప్‌ను కూడా అమలు చేసింది. అయితే దీనిపై ఎన్నో ఫిర్యాదులు వచ్చినా వాటిని సకాలంలో పరిష్కరించలేని యంత్రాంగం కొందరు తీవ్ర జాప్యం చేస్తూ ఉంటారు. టౌన్‌ప్లానింగ్‌లో అయితే ఈ పరిస్థితి మరీ దిగజారిపోయింది. ఎక్కడికక్కడే అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని భవనాలపై ఫిర్యాదులను ఏ మాత్రం పట్టించుకోని సంఘటనలు ఉన్నాయి. నీటి సరఫరా రావడం లేదని, డ్రైయినేజీ, పారిశుధ్యం బాగో లేదని ఫిర్యాదు చేసినా అంతే. అధికార పార్టీ వారికి ఈ సమాచారం ఇచ్చినా వారి ద్వారా విన్న సంబంధిత యంత్రాంగం పరిష్కారంలో వేగం చూపే పరిస్థితులు లేకుండాపోయాయి. అసంపూర్తి నిర్మాణాలు ఎన్నో ఉండిపోయాయి. వాటిని కాంట్రాక్టర్ల ద్వారా వేగంగా చేయడానికి అధికారులు పట్టించుకున్న దాఖలాలు కనిపించవు. కాని కొన్ని శాఖల్లో కొంతమందికి ముడుపులిస్తే చాలు పనులు వేగంగా జరిగిపోతాయని అందరికీ తెలుసు. రూ.3 కోట్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోయినా ఇదే పరిస్థితి. ఇక మరో కీలకమైన పోలీస్ శాఖ. ట్రాఫిక్ నియంత్రణ, జూదాలు అరికట్టడం, దొంగతనాలను నియంత్రించడం వంటి వ్యవహారాల్లో ఈ శాఖ తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఇక్కడ అరడజను పోలీస్‌స్టేషన్లు ఉన్నా ప్రజలకు సంతృప్తి లేని పరిస్థితి. కొంతమంది అధికారులు జూదరులను సైతం ప్రోత్సహిస్తున్న విమర్శలున్నాయి. ట్రాఫిక్‌లో ముడుపులు తీసుకుని వాటి నియంత్రణలో నిర్లక్ష్యం వహించడం సాధారణ విషయంగా మారిపోయింది. ఈ శాఖ పట్ల ప్రజల్లో గౌరవం తగ్గింది. ప్రజాప్రతినిధులు సైతం పోలీస్ శాఖను అదుపు చెయ్యలేని స్థితి. ఇక రెవెన్యూ శాఖ యంత్రాంగం పని తీరులో కూడా తీవ్ర విమర్శలున్నాయి. ప్రజలకు కాలంలో అందించాల్సిన డాక్యుమెంటేషన్‌లో గాని, పట్టాలు పంపిణీలో గాని, వారికి సంబంధించిన కీలకమైన అంశాల్లో గాని కొంతమంది నిర్లక్ష్యవైఖరి వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ శాఖలో కూడా కొంతమందిపై అవినీతి ఆరోపణలు బాగా ప్రచారంలో ఉన్నాయి. పనిపై వెళ్ళిన వారికి ఆ పని పూర్తి చేస్తేనే కార్యాలయ పనులు పూర్తయ్యే పరిస్థితులు ఉన్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇక డ్రైయినేజీ, ఇరిగేషన్, ఆర్ అండ్‌బి వంటి అనేక శాఖల్లో కూడా ఇటువంటి పరిస్థితులే నెలకొన్నాయి. కొంతమంది వైఖరి వల్ల నిధులున్నా పనులు పూర్తి కావడం లేదు. సగం సగం పనులు, 90 శాతం మాత్రమే రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం, 70 శాతం వంతెనలు, ఏడాదికి 20 శాతం డ్రెయిన్‌ల అభివృద్ధి వంటి వైఖరితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇవే కాకుండా అనేక ప్రభుత్వ శాఖల అనాలోచిత నిర్ణయాల వల్ల విలువైన ప్రజా సొమ్ము వృధా అయిపోతుంది.

ఇవి కొన్ని ఉదాహరణలు

● భీమవరం పట్టణ ప్రాంతంలో టౌన్ ప్లానింగ్ అనుమతి లేకుండా పరిసర ప్రాంతాల వారు ఈ అక్రమ నిర్మాణంపై అధికారులకు ఫిర్యాదు చేశారు. పట్టించుకునే వారే లేరు. ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. సంబంధిత శాఖాధికారులను పిలిపించి వెంటనే నిర్మాణం ఆపాలని ఆదేశించారు. సరే అన్నారు.. అయినా స్పందన లేదు. ఇలా ఏడాది గడిచిపోయింది. ఫిర్యాదుదారులు మునిసిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అడ్డగోలు నిర్మాణంపై అధికారుల మాటే గెలిచే పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఎందుకంటే అక్రమ నిర్మాణం చేసేవారు అందరినీ బాగా చూసుకున్నారు. భీమవరంలో ఇదొక సంఘటన మాత్రమే. ఇలాంటి వ్యవహారాలు అన్ని ప్రభుత్వ శాఖల్లోను కొంత మంది యంత్రాంగం వైఖరి వల్ల జనం తీవ్ర అగచాట్ల పాలవుతున్నారన్న ఆవేదన వ్యక్తమవుతున్నది. ఇక్కడ ప్రజా ప్రతినిధుల ఆదేశాలు తుస్సుమంటాయి.

● ఏడాది కిందట మునిసిపల్ పంపుల చెరువు రోడ్డు రూ.కోటిన్నరతో నిర్మించారు. ఇప్పుడు అమృత పథకంలో పైపులైన్ నిర్మాణం కోసం మూడొంతుల రహదారిని తొలగిస్తున్నారు. కనీసం రూ.కోటి ప్రజాధనం ఇందులో వృధా అయింది. ఇలా ఎన్నో ఉదాహరణలకు మనకు కనిపిస్తాయి. ప్రభుత్వ శాఖల పనితీరుపై అధికారపక్ష ప్రజాప్రతినిధులందరిలోనూ తీవ్ర అసంతృప్తి కనిపిస్తోంది. ప్రజాప్రతినిధిగా ఉన్న తమ మాటకు కనీసం విలువ ఇవ్వకపోతే ఎలా అన్న ఆవేదన వ్యక్తమవుతుంది. ఇలాంటి పరిస్థితులు తమ కెరీర్‌లో చూడలేదని కొంతమంది సీనియర్ ప్రజాప్రతినిధులు వాపోతున్నారు.

పోలవరం చూసొద్దాం..!

(మొదటి పేజీ తరువాయి)

మండలాల్లోనే 1500 కోట్లకుపైగా నిర్వాసితులకు చెల్లించారు. మరో 400 కోట్లు ఇక్కడ అవసరం. ఇలా నిర్మాణ వ్యయం, ఇతర వ్యయాలు క్రమేపీ పెరుగుతున్నాయి. ఇంతకు ముందు తొలిదశలో ఎకరా ఒక్కింటికి లక్షా 80 వేల నుంచి 2 లక్షల 40 వేలకులోబడి పరిహారం చెల్లించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ స్థలి ప్రాంతంలో గ్రామాలను ఖాళీ చేసేనాటికి ఇలాంటి ప్యాకేజీలేదు. పోలవరం కోసం త్యాగాలు చేసిన గిరిజనులు అసలు పరిహారం అందక ఇప్పటికే ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఎప్పుడైతే భూసేకరణ సవరణ చట్టం అమలులోకి వచ్చిందో అప్పటి నుంచి మాత్రమే పరిహారం విషయంలో వ్యత్యాసం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ప్రాజెక్టు నిర్మాణాన్ని పరిశీలించేందుకు వస్తున్న పార్లమెంటరీ కమిటీ ముందు ఇదే విషయాన్ని ఉంచాలని భావిస్తున్నారు. ఎందుకనంటే పోలవరం ప్రాజెక్టు స్థాయి తరహా మరెక్కడా ఇలాంటి ప్రాజెక్టుల నిర్మాణం జరిగే అవకాశం ఇక ముందు లేదు. ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించిన నేపథ్యంలో కేంద్రం నేరుగా కొన్ని నిధులు విడుదల చేసింది. మరో మూడు వేల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. ఖర్చు వివరాలను పూర్తిగా వివరించిన తరువాతే పరిశీలన అనంతరం ఈ మొత్తాన్ని చెల్లించేందుకు కేంద్రం అంగీకరించింది. ఇలాంటి విషయాలన్నింటిని పార్లమెంటరీ కమిటీ ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎంపీలు మాగంటి మురళీమోహన్, మాగంటి బాబులు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాదనలను, రావాల్సిన నిధుల విషయంపైనా, ప్రాజెక్టు పురోగతిని ఎలా సాధించారో వివరించే బాధ్యతను వీరికే అప్పగించారు. 'పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పోలవరం ప్రాజెక్టును శుక్రవారం సందర్శిస్తుంది. తగిన ఏర్పాట్లు చేశాం. అన్ని విషయాలను కమిటీ దృష్టికి తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తాం.' ఎంపీ మాగంటి బాబు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని ఇప్పటికే కేంద్ర మంత్రి ఉమాభారతి సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు ఒక్క వైసీపీ మాత్రమే వీలు చిక్కినప్పుడల్లా పోలవరంపై విరుచుకుపడుతూనే ఉంది. సీపీఐ, లోక్‌సత్తా తరహా పార్టీలన్నీ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించిన అనంతరం.. ప్రాజెక్టు నిర్మాణం అద్భుతంగా జరుగుతుంది. కాని బయట ఉన్న అపోహలు వేరు. ఇలాంటివి తొలగిపోవాలంటే కచ్చితంగా నిర్మాణ పనులను స్వయంగా చూసితీరాల్సిందే అంటూ మెచ్చుకోలు ప్రకటన చేశారు. సహజంగానే రాష్ట్ర ప్రభుత్వానికి ఇదెంతో ఊరట ఇచ్చింది.

వారం రోజుల్లో పోలవరం ప్రాజెక్టు అథారిటీ

దీనికితోడు మరో వారం రోజుల్లో పోలవరం ప్రాజెక్టు అథారిటీ రాష్ట్రానికి రానుంది. ఈ అథారిటీ సైతం పనుల పురోగతిపై క్షుణ్ణంగా సమీక్షించబోతుంది. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ దగ్గర నుంచి ఏఏ పనులు ఏఏ స్థాయిలో ఉన్నాయి, నిధుల వినియోగం, అవసరం వంటి వాటిపై ప్రధానంగా దృష్టి పెట్టబోతుంది. వచ్చే ఏడాది గ్రావిటీ ద్వారా గోదావరి జలాలను కాల్వలకు విడుదల చేసేలా చర్యలు ఉంటాయని, 2019 నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మధ్యన పోలవరం ప్రాజెక్టు పనుల సందర్శనకు వచ్చినప్పుడు బహిరంగంగా వెల్లడించారు. మొత్తం మీద ప్రాజెక్టు పురోగతి మరింత శరవేగంగా సాగేలా మిగతా పనుల పైనా దృష్టి పెట్టారు. కీలక స్పిల్‌వేకు సంబంధించి ఇప్పటికే 48 గేట్లు నిర్మాణం పూర్తయ్యింది. డయాఫ్రమ్‌వాల్‌లో 560 అడుగుల మేర నిర్మాణ పనులు జరిగాయి. స్పిల్‌వే, డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు కీలకం. ఇవి రెండూ రెండున్నరేళ్ళల్లోనే అనుకున్న లక్ష్యాలకు మించి చేరువ అవుతుండడం రాష్ట్ర ప్రభుత్వానికి సంతృప్తి ఇస్తుంది.

ప్రాణం ఖరీదు..

(మొదటి పేజీ తరువాయి)

పడుతున్నారు.నిర్లక్ష్యం ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లల ప్రాణాలను హరిస్తున్నాయి.. బోరుబావులు, విద్యుత్ ప్రమాదాలు ప్రాణాలను బలిగొంటున్నాయి.. అప్రమత్తంగా లేకపోతే అడుగడుగునా ప్రమాదాలు పొంచి ఉంటున్నాయి..

పిల్లలకోసం కొంతసమయం కేటాయించవలసిన తల్లితండ్రులు బతుకు పోరాటంలో అలసి వ్యక్తిగత జీవితానికి దూరం అవుతున్నారు. ఫలితంగా పిల్లల్లో నైతికతను కొరవడుతోంది. పిల్లలపై తల్లితండ్రులు పెంచుకుంటున్న విపరీతమైన ప్రేమాభిమానాలు పిల్లలలో విపరీత ధోరణిలకు ప్రాణం పోస్తున్నాయి. దీంతో ఎన్నో జీవితాలు అర్ధంతరంగా ముగిసిపోతున్నాయి.

● చిన్నతనంలోనే డ్రైవింగ్

తమ పిల్లలు చిన్నతనంలోనే వాహనాలను నడిపితే ఎంతో మంది తల్లితండ్రులు మురిసిపోతుంటారు. పిల్లలను బైక్‌లపై ఎక్కించుకుని వారికి డ్రైవింగ్‌పై అవగాహన లేకపోయినా వెనుక ఉండి అలవాటు చేస్తుంటారు. ఫలితంగా వాహనం ఒంటరిగా ఎప్పుడు దొరుకుతుందా అని పిల్లలు వేచి చూస్తుంటారు.. వాహనం దొరికితే రోడ్లపై షికార్లు కొడుతుంటారు. కానీ ఇదే సమయంలో ఎంతో మంది పిల్లలు రోడ్లపై ప్రమాదాలకు గురవుతున్నారు. ముందుగా దీనిపై తల్లితండ్రులకు అవగాహన ఉండాలి. ప్రభుత్వ నియమనిబంధల ప్రకారం 18 సంవత్సరాల వయసు నిండి రవాణా శాఖ గుర్తించి లైసెన్స్ నిబంధనలకు లోబడి పూర్తి సామర్థ్యం కల్గి ఉన్నారనే లైసెన్స్ పొందిన తరువాత కూడా వాహనాన్ని నడపడంపై శిక్షణ ఇవ్వాలి. ఇటువంటిది ఏమీ లేకుండా పిల్లలు మారం చేశారని వాహనాన్ని ఇచ్చి బజారుకు వెళ్ళి రమ్మంటే తరువాత జరిగే ప్రమాదాలను ఎవరు బాధపడి ఏమి లాభం. ముందుగానే ప్రమాదాలను ఊహించి గలిగితే ఎవరూకూడా ఇటువంటివాటిని ప్రోత్సహించరు...

● బోరు బావులు, నేల నూతులు

ఇటీవల కాలంగా ఎంతో మంది పిల్లలు బోరుబావిలో పడడం చూస్తున్నాం.. ఆ పిల్లవాడు బోరు బావిలో పడిన క్షణం నుంచి తల్లి తండ్రులు, బంధువులతో పాటు దేశమంతా కూడా పిల్లాడు క్షేమంగా బయటకు రావాలని ప్రార్థిస్తున్నాము. దురదృష్టవశాత్తు పిల్లలు ప్రాణాలను కోల్పోతే ప్రతీ ఒక్కరూ కన్నీటిని విదుల్చుతున్నాం. ఇటువంటి సంఘటనలు ఎన్ని జరుగుతున్నా నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో బోరు బావులు కన్పిస్తున్నాయి. వీటితో పాటు నేల నుయ్యిలు, ప్రమాదభరితంగా ఉండే చెరువు గట్ల వద్ద పిల్లల ఆటలు, విద్యుత్ ప్రమాదాలు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రాణాలను హరించేందుకు ఎన్నో ప్రమాదాలు పొంచి చూస్తున్నాయి. ఈ సమయంలో చిన్నపిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఏదో ప్రభుత్వమో, అధికార యంత్రాంగమో తల్లిదండ్రులకు చెప్పాల్సిన పనిలేదు. నిత్యం చిన్నపిల్లలను పర్యవేక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నప్పుడు, పిల్లలు తిరిగే ప్రాంతాలు, ఆటస్థలాల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయో లేవో అనే విషయాన్ని తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో గమనించాలి.

● కొన్ని సంఘటనలు

● జంగారెడ్డిగూడెం పట్టణంలోని పంగిడిగూడెం రోడ్డులో ఈనెల 9వ తేదీన దారా సంతోష్ (3) అనే బాలుడు ఇంటి ఎదుట ఉన్న స్టీరియో బాక్స్‌తో ఆడుకుంటూ అది మీద పడి తలకు గాయం కావడంతో మృతి చెందాడు.

● జంగారెడ్డిగూడెం పట్టణంలో పాతబస్టాండ్ జగజ్జీవననగర్‌కు చెందిన పాలా అంబు అనే యువకుడు ఈనెల 12న క్రికెట్ ఆడుకుంటూ సమీపంలో ఉన్న విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు.

● గతంలో పట్టణంలోని రాజీవ్‌నగర్‌లోని క్వారీ గోతిలో ఐదేళ్ల బాలుడు మృతి చెందాడు. స్థానిక త్రివేణి వైజంక్షన్ చిన్నపిల్లలు జెండా కర్రతో ఆడుకుంటున్న సమయంలో ఆ కర్ర పైన విద్యుత్ వైర్లకు తగిలి ఇద్దరు చిన్నపిల్లలు అక్కడికక్కడే మృతి చెందారు.

● గతంలో స్థానిక మసీద్ సెంటర్‌లో ఓ బాలుడు సైకిల్ తొక్కుకుంటూ వస్తూ లారీ కింద పడి అక్కడకక్కడే మృతి చెందాడు. గతేడాది పట్టణంలో నాలుగేళ్ల పిల్లాడు నీటి తొట్టెల్లో పడి మృతి చెందాడు.

● కొన్నేళ్ల కిందట వరలక్ష్మి వ్రతం నోములో ఉపవాసం చేస్తూ సాయంత్రం లీటర్ థమ్సప్ ఒక్కసారిగా తాగడంతో గ్యాస్ పెయిన్ వచ్చి బుట్టాయిగూడెం మండలం అంతర్వేదిగూడెం గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న పరసా దుర్గాదేవి అనే బాలిక మృతి చెందింది.

పెళ్లైన మూడు గంటలకే..

◆ నవ వధువు తండ్రి మృతి ◆ నల్లజర్లలో విషాదం



వీర్రాజు (ఫైల్)

ఎంతో ఆనందంగా.. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూసిన పెద్దమ్మాయి పెళ్లి ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యుల్లో సంతోష క్షణాలు ముగియక ముందే అకస్మాత్తుగా పెళ్లి తంతు ముగిసిన మూడు గంటలకే వధువు తండ్రి గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. పెద్దమ్మాయి పెళ్లి కోసమే బతికి ఉన్నాడా అనేట్టుగా నల్లజర్లలో సంఘటన చోటు చేసుకుంది.

నల్లజర్ల : పెద్ద కుమార్తెకు పెళ్లి చేసిన మూడు గంటలకే తండ్రి మృతి చెందిన సంఘటన నల్లజర్లలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యల్లాల వీర్రాజు (40) గురువారం ఉదయం గుండె పోటుతో మృతి చెందాడు. వీర్రాజుకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె చాముండేశ్వరికి తాడేపల్లిగూడెం చెందిన అంబటి సత్యనారాయణతో గురువారం తెల్లవారుజామున మూడు గంటలకు వివాహం జరిగింది. అనంతరం ఉదయం ఆరు గంటలకు వధువు తండ్రి మృతి చెందాడు. నవ దంపతులు పెళ్లి అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించేందుకు తాడేపల్లి గూడెంలోని స్వామి వారి ఆలయానికి వెళ్లి విషయం తెలియడంతో వెనుదిరిగారు. పెళ్ళైన ఇంట విషాదం చోటుచేసుకోవడంతో బంధువులు దుఃఖసంద్రంలో మునిగారు. కుటుంబ సభ్యులు, నూతన వధువరులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వీరి రోధన పలువురిని కలచి వేసింది.

జడ్పీ ఛైర్మన్ బాపిరాజు పరామర్శ :

పెళ్లైన ఇంట విషాదం చోటుచేసుకోవడంతో జడ్పీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, సర్పంచ్ యలమాటి శ్రీనివాసరావు, పసుమర్తి సతీష్, ఎ.సుబ్బారావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గంజాయి స్వాధీనం : ఇద్దరు అరెస్ట్

దేవరపల్లి: ఒరిస్సా నుంచి హైదరాబాద్ తరలివెళ్తున్న గంజాయి లోడుతో ఉన్న ఇన్నోవా వాహనాన్ని దేవరపల్లి పోలీసులు గురువారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. గురువారం దేవరపల్లి ఎస్ఐ వాసు విలేకరుతో మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు వలవేసి గంజాయితో తరలివెళుతున్న వాహనాన్ని నిలుపుదల చేశామని, అయితే వారు వాహనాన్ని ఆపకుండా ముందుకు దూసుకు వెళ్లిపోవడంతో వెంబడించి వాహనాన్ని నిలిపి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. 86 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, నిందితులను కోర్టుకు తరలిస్తామని తెలిపారు.

నేడు పోలవరం రానున్న

పార్లమెంటరీ కమిటీ



వివరాలు చెబుతున్న ఎంపీ మాగంటి బాబు

ఏలూరుసిటీ : పోలవరం ప్రాజెక్టును వాటర్ రీసోర్సెస్ పార్లమెంటరీ కమిటీ బృందం శుక్రవారం సందర్శిస్తుందని ఎంపీ మాగంటి బాబు చెప్పారు. జడ్పీ కార్యాలయం వద్ద పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన వివరాలను గురువారం ఆయన తెలిపారు. 31 మంది సభ్యులతో కూడిన బృందం శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు పట్టిసీమ ఎత్తిపోతల పథకం సందర్శిస్తుందని, అనంతరం పోలవరం ప్రాజెక్టు వద్దకు కమిటీ చేరుకుంటుందన్నారు. సాయంత్రం 5.30 గంటల వరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని కమిటీ సభ్యులు పరిశీలిస్తారన్నారు. 31 మంది సభ్యులు పర్యటనలో పాల్గొంటారని తెలిపారు.

నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వండి

రాష్ట్ర విభజనతో ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిపరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, కొంతమంది ఓర్వలేక వ్యాఖ్యలు చేయడం తగదని ఎంపీ పేర్కొన్నారు. నోటికి ఎంతవస్తే అంత మాట్లాడడం ప్రతిపక్షనేత జగన్‌కి తగదన్నారు. సంస్కృతీ, సంస్కారంలేని మాటలతో ప్రజలను రెచ్చగొడితే వారు హర్షించరనే వాస్తవాన్ని గ్రహించాలని హితవు పలికారు. పోలవరం మనకు వరం లాంటిదని, 13 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టును పూర్తిచేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, గ్రావిటి ద్వారా 2018 నాటికి నీరు అందించాలని, 2019 నాటికి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తిచేయాలనే తలంపుతో ముందుకు వెళుతున్న ప్రభుత్వానికి ప్రతిపక్షనేత జగన్ అడుగడుగునా అడ్డు తగులుతున్నారని విమర్శించారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, తదితరులు పాల్గొన్నారు.



రైల్వే పరిసరాలను శుభ్రపరుస్తున్న రైల్వే అధికారులు, సిబ్బంది

పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

రైల్వే సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ షిఫాలి

ఏలూరు క్రైం: పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే చక్కటి ఆరోగ్యాన్ని పొందగలమని రైల్వే సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ షిఫాలి అన్నారు. స్వచ్ఛ భారత్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఏలూరు రైల్వేస్టేషన్‌లో గురువారం ఉదయం పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అధికారులు, సిబ్బంది చీపుర్లు చేతబట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు అవగాహన సదస్సు కూడా ఏర్పాటు చేశారు. సదస్సులో పాల్గొన్న మేనేజర్ షిఫాలి మాట్లాడుతూ మన ఇంటిని మన పరిసరాలతోపాటు మన వినియోగించుకునే ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందరూ బాధ్యతాయుతంగా ఉన్నప్పుడే సమావేశంలో పరిశుభ్రమైన వాతవారణం లభిస్తుందన్నారు. వినియోగించిన తరువాత వ్యర్థ పదార్థాలను, వస్తువులను సంబంధిత డస్ట్‌బిన్‌లలోనే వేయాలని సూచించారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటే ఎవరికి ఎలాంటి చికాకుగాని, మానసిక ఒత్తిళ్ళు గాని ఉండవని, ఆరోగ్యంగా ఆహ్లాదకరంగా ఉండగలరని సూచించారు. కార్యక్రమంలో ఎడీఎంవో ఈఈ సురేష్, ఈఈ అభిరామ్, ఏలూరు చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఉమాశంకర్, స్టేషన్ సూపరింటెండెంట్ కామేశ్వరరావు, రైల్వేస్టేషన్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ నానాజీ, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న పాత్రికేయులు



ఏలూరులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జడ్పీ ఛైర్మన్ బాపిరాజు తదితరులు

పాత్రికేయులు సమాజాభివృద్ధికి కృషి చేయాలి

ఏలూరు సిటీ: విలువలతో కూడిన కథనాలతో సమాజాభివృద్ధికి జర్నలిస్టులు కృషి చేయాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు పేర్కొన్నారు. సెయింట్‌థెరిస్సా మహిళాకళాశాల (సెయింట్‌ఆన్స్) ఆడిటోరియంలో గురువారం జరిగిన ఏపీయూడబ్ల్యూజే 60 వసంతాల కార్యక్రమంలో బాపిరాజు ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఏర్పడి 60 వసంతాలు పూర్తికావడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మూలస్థంభాలైన వాటిలో ఒకటైన పాత్రికేయరంగం పటిష్టంగా ఉన్నపుడే సమాజాభివృద్ధి పరిడవిల్లుతుందన్నారు. ఎంపి మాగంటి బాబు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ఎమ్మెల్యే బడేటి కోట రామారావు (బుజ్జి) మాట్లాడుతూ సమాజహితమే ధ్యేయంగా పారదర్శకతతో కూడిన వార్తలు అందించి మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వంటి వారిలా చిరస్థాయిగా నిలబడాలన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా వాసి అయినా మంగళంపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 1957లో ఏర్పాటైన ఏపియుడబ్ల్యుజె పాత్రికేయుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తూ 60 వసంతాలు పూర్తిచేసుకోవడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ సమాజంలో అవినీతి, అక్రమాలను, చెడును వెలుగులోకి తెచ్చి ప్రజలకు మంచి జరిగేలా చూడడంలో పత్రికల పాత్ర ఎంతో ఉందన్నారు. సమావేశానికి ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు జివిఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించారు. సమాచారశాఖ ఏడి బి.భాస్కనరసింహం, సెయింట్‌థెరిస్సా కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, సీనియర్ పాత్రికేయులు మంత్రిప్రగడ శ్రీహరిరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు కె.మాణిక్యరావు, హెచ్ఎం టివి జిల్లా రిపోర్టర్ శేషు, తదితరులు ప్రసంగించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జి.రఘురామ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిహెచ్ రామకృష్ణ, ఏబిఎన్ స్టాఫ్‌రిపోర్టరు ఎ.రాంబాబు, వార్త స్టాఫ్‌రిపోర్టరు గజపతి .ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఏపియుడబ్ల్యుజె పతాకాన్ని జడ్పీచైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు ఆవిష్కరించారు. అనంతరం జడ్పీచైర్మన్ బాపిరాజు, ఎంపి మాగంటి బాబు, ఎమ్మెల్యే బడేటి బుజ్జి, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజులను దుశ్శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఇదే సందర్భంలో ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి జి.రఘురామ్, ఏపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు జివిఎస్ఎన్ రాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు కె.మాణిక్యరావు, ఐజెయు సభ్యుడు డి.వి. రామాంజనేయులు, ఏపియుడబ్ల్యుజె జిల్లా నాయకులు కె.మురళీకృష్ణంరాజు, కంది ఉమామహేశ్వరరావు, ఎ.శ్రీనివాస్, ఏబిఎన్ వెంకటేశ్వరరావు, సిటి కేబుల్ రాజు, మురళీధర్, ఆర్‌కె, వై.రత్నాకర్, తదితరులను కూడా జ్ఞాపిక, దుశ్శాలువాలతో సత్కరించారు.

ఏపీయూడబ్ల్యూజే 60 ఏళ్ల వేడుక



ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రాజుకు సత్కారం

తాడేపల్లిగూడెంలో..

తాడేపల్లిగూడెం అర్బన్: పాత్రికేయులు ప్రమాణాలు, విలువలను పెంపొందించుకోవాలని ఏపీయూడబ్ల్యూజే పూర్వాధ్యక్షుడు సోమసుందర్ పిలుపునిచ్చారు. ఏపీయూడబ్ల్యూజే 60 ఏళ్ల వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సభకు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు యడ్లపల్లి మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సోమసుందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం ఏపీయూడబ్ల్యూజే ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. రాష్ట్ర విభజన జరిగేనాటికి 16వేల మంది సభ్యులతో దేశంలోనే అతిపెద్దరాష్ట్ర సంఘంగా గుర్తింపుపొందిందన్నారు. అంతర్జాతీయ అనుబంధంగా రాష్ట్రంలో ఉన్న ఏకైక సంఘం ఏపీయూడబ్ల్యూజె అని సోమసుందర్‌పేర్కొన్నారు. అధ్యక్షుడు యడ్లపల్లి మురళీ, క్లబ్ కార్యదర్శి సుబ్బారావు, సీఐ ఎంఆర్‌ఎల్ఎస్ఎన్‌మూర్తి ప్రసంగించారు.

60అడుగుల పతాకంతో ర్యాలీ

ఏపీయూడబ్ల్యూజే 60వ వార్షికోత్సవం సందర్భంగా 60 అడుగుల యూనియన్ పతాకంతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ మండపం వద్ద గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రెస్‌క్లబ్ పూర్వాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు, యూనియన్ నాయకులు రొక్కం కిషోర్, బొప్పే విజయ్‌కుమార్, మైలవరపు రవికిరణ్, పాలడుగు సతీష్, తమ్మిశెట్టి రంగసురేష్, ఆశీర్వాదం, ఖాదర్‌మొహిద్దీన్, భానుప్రకాష్, బూరుగుల బాను శ్రీనివాస్, యడ్లపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న సీనియర్ పాత్రికేయుడు దిలీప్ రెడ్డి

జర్నలిజం కోర్సుతో

సామాజిక బాధ్యత అలవడుతుంది

తణుకు : జర్నలిజం కోర్సు ద్వారా ఆలోచనాశక్తి, సృజనాత్మకత, అవగాహనశక్తి, సామాజిక బాధ్యత అలవడుతుందని సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ ఆర్.దిలీప్‌రెడ్డి అన్నారు. తణుకు ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో ఒక సంవత్సరం కాల వ్యవధి జర్నలిజం డిప్లమో కోర్సు గురువారం ప్రారంభించారు. ముఖ్య అతిథి దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ మంచి చెడుల విచక్షణా జ్ఞానమే నిజమైన విద్య అని తెలిపారు. విషయ పరిజ్ఞానం, భాషా నైపుణ్యం, భావవ్యక్తీకరణ ఈ మూడు విద్యార్థులలో ఉంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. పాత్రికేయ శిక్షణ వృత్తి ద్వారా బహుముఖ అవకాశాలు ఉన్నాయన్నారు. మహిళలు ఈ వృత్తిలో ప్రవేశిస్తే సమాజ స్వరూపం మారిపోతుందన్నారు. కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సుబ్బారావు మాట్లాడుతూ సమాజ సేవకు ఉపయోగపడే ఈ కోర్సును విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ మాట్లాడుతూ ఎందరో మహిళా జర్నలిస్టులు ముందుకు సాగుతున్నారన్నారు. కళాశాలలో ప్రారంభించిన కోర్సును విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి డి.రామకృష్ణ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి చక్కని వేదికగా జర్నలిజం ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం జర్నలిజంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఏపీయూడబ్ల్యూజే పూర్వ అధ్యక్షుడు డి.సోమసుందరం మాట్లాడుతూ రానున్న రోజుల్లో జర్నలిజంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. హిందూ ప్రిన్సిపల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ జర్నలిజానికి ఉన్న ప్రాధాన్యం, పాత్రికేయుల సామాజిక బాధ్యత గురించి తెలిపారు.

అమ్మవారికి సారె అందజేత

పెనుగొండ : శ్రావణమాసం సందర్భంగా పెనుగొండ లోని మహిషాసురమర్ధని,వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవార్లకు మహిళలందరూ ఊరేగింపుగా వెళ్లి సారె సమర్పించారు. గురువారం సాయంత్రం బజారు రామాలయం వద్ద నుంచి మేళతాళాలతో వేడుకగా వెళ్లి అమ్మవారికి పూలు, పండ్లు, గాజులు, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు సమర్పించారు. వాసవీక్లబ్, వాసవీ మిత్ర ఆధ్వర్యంలో ఆమ్మవారి ఆలయం వరకూ సారెతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈవో కాట్నం జగన్మోహన్‌శ్రీనివాస్ స్వాగతం పలికి అమ్మ వారికి సారె అందుకున్నారు. కార్యక్రమంలో ఆయా సంస్థల అధ్యక్షుడు నూలి ప్రభాకరరావు, గ్రంధి రాము, కట్టా సత్తిబాబు, అత్యం యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

గురుబోధ



విద్యార్థులు అందమైన దస్తూరిని అలవాటు చేసుకోవాలి

నెక్కంటి కృష్ణవేణి,హెచ్‌ఎం,వేమవరం మెయిన్ పాఠశాల

‘ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలి. అర్థంకాని అంశాలును నివృత్తి చేసుకునే తత్వాన్ని విద్యార్థులు అలవాటు చేసుకోవాలి. స్కూల్‌లో ఇచ్చిన హోంవర్క్‌ను ఇంటి దగ్గర విద్యార్థులు తప్పని సరిగా పూర్తి చేయాలి. పాఠ్యాంశాల్లోని సారాంశాలు మననం చేసుకొని ఎక్కువ సార్లు చదివితే జ్ఞాపకం ఉంటుంది. విద్యార్థులు చదువుతోపాటు అందమైన దస్తూరిని అలవాటు చేసుకోవాలి. చిన్నతనం నుండే లక్ష్యాన్ని ఎంచుకొని ఆదిశగా ప్రణాళికతో ముందకు సాగాలి. ’

● ఆచంట

పోడూరు మండల పంచాయతీల ఫోన్ నంబర్లు

పోడూరు	08814-257142
కవిటం	08814-257961
పి పోలవరం	08814-233063
కొమ్ముచిక్కాల	08814-233754
వేడంగి	08814-224638
జిన్నూరు	08814-242121
మట్టపర్రు	08814-221265
పెనుమదం	08814-259105
గుమ్మలూరు	08814-250324
రావిపాడు	08814-259124
వద్దిపర్రు	08814 252755
మినిమించిలిపాడు	08814-257176
పండితవిల్లూరు	08819-246268
తూర్పుపాలెం	08819-235705

సినిమా గైడ్

ఆచంట :	
కళ్యాణ చక్రవర్తి	లై
వల్లూరు :	
విజయకృష్ణ	జయ జానకి నాయక
పెనుగొండ :	
వినర్వా	డీజే

లేసు భవనానికి మోక్షం కలిగేనా...?

● అపరిశుభ్ర వాతావరణంతో మూతపడిన భవనం

● పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



భవనం చుట్టూ చెత్తచెదారం



పోడూరులో నిర్మించిన లేసు భవనం

పోడూరు : మండల కేంద్రమైన పోడూరు గ్రామంలో సంతమార్కెట్‌కు చించినాడ కాలువకు ఆనుకుని నిర్మించిన లేసుపార్కు భవనం నిరుపయోగంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న పితాని సత్యనారాయణ రూ.24లక్షలు మంజూరు చేయించి మినీలేసు భవనాన్ని నిర్మించారు. భవనాన్ని మంత్రి పితాని అట్టహాసంగా ప్రారంభించి లేసు అల్లికలు చేసే మహిళలకు అప్పగించారు. వారం రోజులు పాటు ఎంతో ఆనందంగా మహిళలు లేసు అల్లికలు చేశారు. అయితే చుట్టూ ఉన్న అపరిశుభ్రత వాతావరణం వలన దుర్గంధం భరించలేక ఖాళీ చేసి వెళ్లిపోయారు. నాలుగేళ్లుగా భవనం నిరుపయోగంగా ఉంది. భవనాన్ని నిర్మించక ముందు ఇక్కడ సామూహిక మరుగుదొడ్లు ఉండేవి, వాటికి దగ్గరలో సంతమార్కెట్ ఉంది. మార్కెట్‌లో విక్రయించే వివిధ రకాల మాంసాహారాలను ఇక్కడే శుభ్రం చేసేవారు. సంత మార్కెట్‌లోని మాంసం, చేపలు, ఎండి రొయ్యల వ్యర్థాలు ఇక్కడికి తెచ్చిపోస్తారు. భవనం ఉన్న ప్రాంతం ఊరు చివర ఉండడంతో గ్రామస్థులు బహిర్భూమికి ఇక్కడికే వస్తారు. దీంతో ఏరియా అంతా నిత్యం భరించలేని కంపుతో ఉంటుంది. అపారిశుధ్యంతో కూడిన స్థలాన్ని అధికారులు బాగు చేయించి స్థలంలో ప్రభుత్వ నిధులు లక్షలు ఖర్చు పెట్టి భవనాన్ని నిర్మించారు. గ్రామ పంచాయతీ ఇక్కడ పారిశుధ్యం మెరుగుకు అనేక పనులు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. ఇక్కడ అపారిశుధ్యాన్ని నిర్మూలించలేక పంచాయతీ అధికారులు చేతులెత్తేశారు. గ్రామంలో ఎక్కడా స్థలం లేనట్లుగా భవనాన్ని ఇక్కడ ఎందుకు నిర్మించారని గ్రామస్థులు నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. పాలకులు అధికారులు స్పందించి భవనాన్ని ఉపయోగంలోనికి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



బస్‌షెల్టర్ భవనాన్ని ప్రారంభిస్తున్న రుద్రరాజు నరసింహరాజు



రచ్చబండ ప్రాంగణం ప్రారంభోత్సవంలో పాల్గొన్న దాతలు, గ్రామ పెద్దలు

గ్రామాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

పోడూరు : గ్రామాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఆంధ్ర యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రరాజు వెంకటసుబ్బరాజు అన్నారు.గుమ్మలూరు గ్రామంలో దాతలు రుద్రరాజు విశ్వనాధరాజు అన్నపూర్ణమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు రుద్రరాజు రామకృష్ణంరాజు, వెంకటరామలింగరాజు(రాంపండు) రూ.6లక్షలు వ్యయంతో నిర్మించిన బస్‌స్టాండ్, కట్లమ్మ అమ్మవారి రచ్చబండ ప్రాంగణాలను హైదరాబాద్ మహీధర కెమికల్స్ కంపెనీ చైర్మెన్ రుద్రరాజు నరసింహరాజు, రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకట సుబ్బరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ నడింపల్లి రామభద్రరాజు అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రొఫెసర్ సుబ్బరాజు మాట్లాడుతూ గ్రామంలో కల్యాణ మండపం, దేవాలయంలో అభివృద్ధి పనులు, విశ్రాంతి భవనాల నిర్మాణాలకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నడింపల్లి సుబ్బరాజు, పాలకొల్లు క్షత్రియ సంఘం చైర్మెన్ కేవీ రామకృష్ణంరాజు, పెనుమదం సొసైటీ అధ్యక్షుడు దొంగ సూర్యప్రసాద్, గ్రామ ప్రముఖులు నడింపల్లి పాండు రంగరాజు, నడింపల్లి రామభద్రరాజు, రుద్రరాజు సుబ్రహ్మణ్యంరాజు, కుమార్, తోట కూర రంగరాజు, రుద్రరాజు పండురాజు, వెంకటరాజు, దేవస్థానం ఈవో డి.రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన దాతలు రుద్రరాజు నరసింహరాజు, కెవి. రామకృష్ణంరాజు, రుద్రరాజు రామకృష్ణంరాజు, రాంపండులను గ్రామ సర్పంచ్ నడింపల్లి సుబ్బరాజు, దేవస్థానం చైర్మన్ నడింపల్లి పాండురంగరాజు, అభ్యుదయ రైతు నడింపల్లి పాండురంగరాజు సన్మానించారు.

కాపులను బీసీల్లో చేర్చాలి

సంఘం నాయకుల డిమాండ్

పెనుమంచిలి(ఆచంట): తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చి కాపులను వెంటనే బీసీల్లో చేర్చి కాపు ఉద్యమనేత ముద్రగడ చేపట్టిన పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ గురువారం రాత్రి పెనుమంచిలి గ్రామంలో కాపు సంఘ నాయకులు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాపు సంఘం నాయకులు గణేశుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ల దాటినప్పటికీ ఎన్నికల మేనిఫేస్టోలో కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రాష్ట్రంలో పేదలుగా ఉన్న కాపులను బీసీల్లో చేర్చి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా కాపుల హక్కుల కోసం ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రకు తక్షణం అనుమతి ఇవ్వాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో పలు విధాలుగా ఆందోళన చేపడతామని నాగేశ్వరరావు హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సుమారు 100 మంది కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న కాపులు



ఏపీయూడబ్ల్యూజే వజ్రోత్సవాల్లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు

సమాజంలో మీడియాదే కీలక ప్రాత

ఆచంట: సమాజంలో మీడియా పాత్ర చాలా కీలకమైందని ఏఎంసీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏపీయుడబ్ల్యూజే జెండాను ఏఎంసీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సురేష్‌బాబు మాట్లాడుతూ సమాజంలో మీడియాకు ఉన్న గౌరవం మరెవ్వరికీ ఉండదని, నిరంతరం రోడ్డు మీద ఉండి సమస్యలను బయటకు తీసుకువచ్చి పరిష్కరించడంలో విలేకరుల పాత్ర చెప్పలేనిదని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను బహిర్గతం చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జాతీయ ఏపీయూ డబ్ల్యూజే కౌన్సిల్ సభ్యుడు కేవీవీ తాతారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు జవ్వాది మోహన్, టి.రాంబాబు, కప్పల విజయ్ కుమార్, ముల్లేటి అరుణ్‌కు మార్, బీవీ నాగేశ్వరరావు, అబ్రహ్మం, ముత్యాల షన్ముఖ్, రామారెడ్డిలతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.



ఎలుకల నిర్మూలనకు విషపు ఎర కలుపుతున్న దృశ్యం

సామూహిక ఎలుకల నిర్మూలనే మేలు

పెనుగొండ :సామూహికంగా ఎలుకల నిర్మూలన చేపడితేనే మంచి ఫలితాలు వస్తాయని మార్టేరు వరిపరిశోధనా సంస్థ శాస్త్రవేత్త కే.ఫణికుమార్ అన్నారు. పెనుగొండలో సామూహిక ఎలుకల నిర్మూలనపై క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫణికుమార్ మాట్లాడుతూ పొలాల్లోనే కాకుండా ఖాళీ భూములు, కాలువగట్లు, డ్రెయిన్‌గట్లపై బొరియల్లో కూడా ఎలుకల నిర్మూలనకు విషపు ఎరలు ఉంచాలన్నారు. మార్టేరు ఏడీఏ ఎంవీ రమేష్ మాట్లాడుతూ ఈనెల 18,19 తేదీల్లో సామూహిక ఎలుక నిర్మూనల కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. 18న ఎలుకల కన్నాలు గుర్తించాలని, 19న పంచాయతీల వద్ద విషపు ఎరను పొట్లాలు కట్టి బొరియ వద్ద ఉంచాలన్నారు.



మునిసిపల్ కార్మికుల పొట్టకొట్టే జీవో 279 రద్దు చేయాలి

విజయవాడ మహాప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

భీమవరం టౌన్ : మునిసిపల్ కాంట్రాక్టు కార్మికుల పొట్ట కొట్టే జీవో 279ని రద్దు చేయాలని, నగరపాలక, మునిసిపల్ సంస్థ పిలిచిన టెండర్లు ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల 22వ తేదీ విజయవాడలో మహాప్రదర్శన నిర్వహించ నున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, కార్యదర్శి నెక్కంటి సుబ్బారావు, చెల్లబోయిన రంగారావులు తెలిపారు. గురువారం ఏఐటీయూసీ కార్యాలయంలో ప్రదర్శనకు సంబం ధించి చలో ఆగస్టు 22 విజయవాడ పోస్టర్‌ను విడుదల చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 279 రద్దు కోసం కార్మికులు 19 నెలలుగా పోరాడుతున్నా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన జీవో 151 ప్రకారం సమాన పనికి సమా నవేతనం కల్పించాలని, కార్మికుల న్యాయబద్ధమైన కోర్కెలు నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తే రానున్న కాలంలో నిరవధిక సమ్మెలు చేపడతామని హెచ్చరించారు. కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. ఏఐటీయూసీ మునిసిపల్ కార్మికులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కిల్లరి మల్లేశ్వరరావు,ఎంసీపీఐ కార్యదర్శి కె మహంకాళి, సీపీఐ కార్యదర్శి ప్రసాద్, లక్ష్మీపతి, ఉండి సీపీఐ కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావ్, వైట్ల విద్యాధరరావు, మంగారా వులు పాల్గొన్నారు.



పోస్టర్‌లను ఆవిష్కరించిన ఏఐటీయూసీ నాయకులు


వర్క్‌షాపులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కృష్ణ

ఎస్ఆర్‌కెఆర్‌లో వర్క్‌షాపు

భీమవరం ఎడ్యుకేషన్ : యువ ఇంజనీరింగ్ విద్యా ర్థులు స్టార్టప్ కంపెనీలు ప్రారంభించేందుకు సాంకేతిక సాయం, శిక్షణ అందించనున్నట్లు అమెరికాలోని బోస్టన్ నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు కృష్ణ, జార్జి కొల్లిగర్ పేర్కొన్నారు. ఇంటర్‌నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎంటర్‌ప్రై న్యూర్ డెవలప్‌మెంట్ (ఐఐఈ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ (ఏపిఎస్ఎస్‌డిసి)సహకారంతో ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఇంజనీరింగ్ విద్యా ర్థులకు ఎంటర్‌ప్రైన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ పై జరిగిన వర్క్ షాపులో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ అవస రాలు గమనించి మంచి ఉత్పత్తులు వచ్చేందుకు యువ ఇంజనీర్లు స్టార్టప్ కంపెనీలు ప్రారంభించాలని సూచించారు. స్టార్టప్ కంపెనీలు ప్రారంభించే యువతకు ఏపీఎస్ఎస్‌డీసీ కూడా సహకారం అందిస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పార్థసారధివర్మ, అక్షసిన్హ, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ఎన్ రాజు, టెక్నాల్జీ సెంటర్ హెడ్ డాక్టర్ గోపాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు :

రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈ ఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహె చ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని. లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని. లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10 ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖప ట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు.

ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా 'వెల్ల'కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమ లకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజ ర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.

చికిత్స పొందుతూ మహిళ మృతి

భీమవరంక్రైం : మనస్తాపానికి గురైన పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్న మహిళ గురువారం మృతి చెందింది. పాలూరివారి వీధికి చెందిన రౌతు మణి అనే మహిళ జేపీ రోడ్డులోని వెంకటే శ్వరస్వామి దేవస్థానంలో స్వీపర్‌గా పని చేస్తుంది. అయితే ఆమెకు ఇద్దరు కుమా ర్తెలు. భర్త మరణించడంతో ఒక కుమార్తెకు వివాహం చేసింది. మొదటి కుమార్తె విజయ గుంటూరులో ఉంటుంది. అయితే మణి ఒక వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. అది నిలదీయడంతో మనస్తాపానికి గురై ఈనెల 6వ తేదీన పురుగులమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె బంధువులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఈనెల 10న ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న మణి గురువారం మృతి చెందింది.

సినిమా గైడ్

అన్నపూర్ణ	దర్శకుడు
పద్మాలయ కాంప్లెక్స్ :	గౌతమ్‌నంద, గ్రీన్‌కార్డులు
నటరాజ్	దువ్వాడ జగన్నాథమ్
కిషోర్ హబ్	ఫిదా, జబ్ హ్యారీ మెట్ సెజల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	నిన్నుకోరి , నక్షత్రం
గీతా మల్టీప్లెక్స్ :	గౌతమ్‌నంద, ఫిదా, నిన్నుకోరి, జబ్ హ్యారీ మెట్ సెజల్


బహుమతుల ప్రదానోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు

విద్యార్థులకు బహుమతులు

భీమవరం ఎడ్యుకేషన్ : మహాత్మాగాంధీ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో భాగంగా విద్యార్థులకు గురువారం బహుమతులందించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. విద్యతోనే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం దాతలు బాలకృష్ణం రాజు, వీసీవీ అధినేత గోపాలరాజుల ఆర్థిక సహాయంతో షూలు, సాక్సులు, కారుమూరి పల్లవి బెల్టులు, తిరుప్పాల్, మీనా బిస్కెట్స్ కంపెనీ వారు నోట్‌బుక్స్, స్వీట్లు విద్యార్థులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పితాని గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు సత్యవతి, సుబ్బారావు, ప్రసాద్, త్రివేణి, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

భీమవరం టౌన్ : ఈనెల 19వ తేదీన భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం ఏరియా ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు. 18న పట్టణంలోని వివిధ పాఠశాలల్లోని విద్యార్థులకు ఫొటోగ్రఫీ, చారిత్రాత్మక మట్టాల పై చిత్రలేఖన పోటీలను నిర్వహిస్తామని తెలిపారు.విజేత లకు 19న బహుమతులను అందిస్తామని, విశిష్ట సేవాతత్ప రులకు సత్కారం నిర్వహిస్తామని తెలిపారు.


గణపతి నవరాత్రుల పందిరి రాట వేసిన బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు

గణపతి నవరాత్రి మహోత్సవాలకు శ్రీకారం

భీమవరం టౌన్ : ఈనెల 25వ తేదీ నుంచి గునుపూడి లోని శ్రీవిద్యాగణపతి దేవాలయం వద్ద గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో జరగనున్న గణపతి నవరాత్రుల మహోత్సవాలకు గురువారం పందిరి రాట వేశారు. కౌన్సిలర్లు నందమూరి ఆంజనేయులు, వేలూరి సుబ్రహ్మణ్యం పందిరి రాట వేశారు. ప్రతీ ఏడాది గణపతి నవరాత్రి మహోత్సవాల ను ఘనంగా నిర్వహిస్తున్నామని, ప్రతీరోజు స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమా లను నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో కొమ్ము శ్రీనివాస్, ఆంజనేయశర్మ, ప్రసాద్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

బీరు సీసాతో దాడి చేశారంటూ ఫిర్యాదు

భీమవరంక్రైం : తాను ఇంటికి వెళుతుండగా గుర్తు తెలి యని వ్యక్తి బీరు సీసాతో తలపై కొట్టి గాయపరిచాడంటూ చినరంగనిపాలెంకు చెందిన కలిసిపూడి అజయ్‌కుమార్ అనే వ్యక్తి వన్‌టౌన్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. చి నరంగనిపాలెంకు చెందిన అజయ్‌కుమార్ గురువారం తన పని ముగించుకుని మధ్యాహ్నం ఇంటికి వెళుతుండగా అదే ప్రాంతంలో బండి మీద వచ్చిన ఓ వ్యక్తి బీరు సీసాతో తలపై కొట్టి అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో అతడిని ఆసుప త్రికి తరలించారు.అజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ యేసయ్య తెలిపారు.



తరగతులు ప్రారంభ సభలో మాట్లాడుతున్న గోకరాజు వెంకట నరసింహరాజు

డీఎన్ఆర్‌లో ఎంబీఏ తరగతులు ప్రారంభం

భీమవరం ఎడ్యుకేషన్ : విద్యార్థులు చదువులో తీసు కునే నిర్ణయాలను బట్టే వారి భవిష్యత్ ఆధారపడి ఉం టుందని డీఎన్ఆర్ కళాశాల అధ్యక్షుడు గోకరాజు వెంకటనర సింహరాజు అన్నారు. గురువారం డీఎన్ఆర్ స్కూల్ ఆఫ్ బిజి నెస్ మేనేజ్‌మెంట్ ఎంబీఏ మొదటి సంవత్సర తరగతులను ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గోకరాజు వెంకటనర సింహరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ప్రతిభ కన బరిచినప్పుడే వారు భవిష్యత్‌లో మంచి పునాది వేసుకున్నట్లు అవుతుందన్నారు. ప్రిన్సిపాల్ వెంకటపతిరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించినంత మాత్రాన ఉద్యోగాలు రావని, సాఫ్ట్‌స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి వాటిపై పట్టు సాధించాలన్నారు. రాజునడింపల్లి, సత్యనారా యణరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రంగరాజు, డీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణంరాజు పాల్గొన్నారు.


చెత్త వేస్తున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

చెత్త తరలింపునకు స్థలం పరిశీలన

భీమవరంటౌన్ : గొల్లవానితిప్ప రోడ్డులోని యనమదుర్రు కాల్వగట్టున ఉన్న మునిసిపాలిటీ చెత్త వేస్తున్న ప్రాంతాన్ని గురువారం ఇరిగేషన్ అధికారులతో కలిసి మునిసిపల్ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు పరిశీలించారు. కాల్వగట్టున చెత్త నిండిపోవడంతో మరికొద్ది దూరం కాల్వ గట్టు వెంబడి చెత్త వేసుకునేందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించి అధి కారులతో మాట్లాడారు. అంతవరకు చెత్త ట్రాక్టర్లు వెళ్ళేందుకు వీలుగా రోడ్డును ఏర్పాటు చేసే విషయంపై మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారు లతో ఆయన మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు.

వీరవాసరం: శుక్ర, శనివారాలు మండలంలోని అన్ని గ్రామాల పరిధిలోనూ సామూహిక ఎలుకల అన్ని గ్రామాల పరిధిలోనూ సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వ్యవసాయశాఖ అధికారి కె.రాజశేఖర్ గురువారం తెలిపారు. బ్రోమోడయోలిన్ విషపు ఎరను ప్రభుత్వం తరపున రైతులకు ఉచితంగా అందచేశారన్నారు. గ్రామస్థాయి కమిటీల ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ, ఎర పంపిణీ

నేడు సామూహిక ఎలుకల నివారణ

జరుగుతుందన్నారు. శుక్రవారం ఎలుక కన్నాలను గుర్తించి వాటిని మట్టితో మూసివేయిస్తారన్నారు. శనివారం తెరచబడిన కన్నాలను లెక్కించి వాటిలో బ్రోమోడయోలోన్ విషపు ఎరను పది గ్రాముల చొప్పున వేయాలని రాజశేఖర్ తెలియచేశారు.సామూహికంగా ఎలుకల నివారణకు రైతుల ఒదరూ సహకరించాలని ఆయన కోరారు.

గురు బోధ



విద్యార్థులు ఎప్పటి సబ్జెక్టు అప్పుడే చదువుకోవాలి.

పీటర్, ఉపాధ్యాయుడు

విద్యార్థులకు సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులు బోధించినట్లుగానే విద్యార్థులు కూడా సబ్జెక్టుల వారీగా ప్రశ్న, జవాబులను ఎప్పటికప్పుడు చదువుకుని ఉండాలి. దానివల్ల పరీక్షల్లో ఒత్తిడికి లోనవ్వకుండా జవాబులు రాయడానికి వీలవుతుంది. చదువుకునే సమయంలో విద్యార్థులు ప్రశ్నకు జవాబు చూడకుండా రాయడం అలవాటు చేసుకుంటే తప్పులు లేకుండా జవాబు రాయడానికి వీలవుతుంది.ఒకసారి చూడకుండా జవాబు రాసినప్పుడు దానిలో ఎన్ని తప్పులు ఉన్నాయో చూసుకోవచ్చు. మరలా చదువుకుని తప్పులు లేకుండా చూడకుండా రాసే వరకు చదువుతూనే ఉండాలి.

భీమవరం రూరల్

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

వీరవాసరం: శ్రావణ శుక్రవారం సు పురస్కరించుకుని వీరవాసరంలోని శ్రీకనక దుర్గాంబ దేవస్థానంలో సామూహిక వర లక్ష్మీ వ్రతాలను ఏర్పాటు చేశామని చైర్మన్, కార్యనిర్వాహణ అధికారులు మద్దాల శ్రీరామకృష్ణ (రాంబాబు),నటరాజ షణ్ముగం తెలిపారు. ప్రతీ సంవత్సరం దేవస్థానం త రపున సామూహిక వ్రతాలు నిర్వహణలో భాగంగా వీటిని ఏర్పాటు చేశారన్నారు. మహిళలు వ్రతాలలో పాల్గొనటానికి న మోదు చేసుకోవాలని తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం :	99854 11550
,, రూరల్ :	94414 48581
,, టౌన్ :	94406 25154
,, క్రైం :	98665 93356
,, అర్బన్ :	99481 40404
వీరవాసరం :	98667 41833

సినిమా గైడ్ :

వీరవాసరం :
వీరహనుమాన్ లై
రామకృష్ణ (కొణితివాడ) జయజానకీ నాయక

సమాచార హక్కుచట్టం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి

ఉన్నత న్యాయస్థానాలు మందలించినా స.హ చట్టం కమిషనర్లను నియమించకపోవడం సరికాదు

సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ దిలీప్‌రెడ్డి

భీమవరం : సమాజంలో పౌరులకు సర్వహక్కులు కలిగించే సమాచార హక్కుచట్టం విషయంలో ప్రభుత్వ వైఖరి సరి కాదు. ఉన్నత న్యాయస్థానం మందలించినా కేవలం జీవో జారీ చేసి ప్రభుత్వం వదిలేసిందని సమాచారహక్కు చట్టం ఏపీ మాజీ కమిషనర్ దిలీప్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కమిటీలను నియమిస్తే అందులో ప్రభుత్వమే నిందితుడిగా ఉంటుందని, అందుకే జాప్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. భీమవరం వచ్చిన దిలీప్‌రెడ్డి వినియోగదారుల సంఘాల నాయకులతో కలిసి గురువారం సాయంత్రం ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు.తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కమిషనర్లను ఏర్పాటు చేయడం ఇష్టం లేదన్నారు. కమిషనర్లను ఏర్పాటు చెయ్యకపోతే ఏమవుతుందిలే అన్న ధోరణి పెరిగిందన్నారు. న్యాయస్థానం ఆరువారాలు గడువు ఇచ్చినా జాప్యం చేస్తుందన్నారు. చట్టంలోని 14,15,16,17 సెక్షన్లలో కమిషనర్ల ఏర్పాటు చాలా ముఖ్యమన్నారు. ప్రతీరోజూ ప్రజల నుంచి అందే హక్కుచట్టాల అంశాలపై చీఫ్ కమిషనర్, సహాయ కమిషనర్లు రివ్యూ చేయాల్సి ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం జీవో జారీ చేసి కమిషనర్ల నియామకంలో వాయిదాలు వేస్తుందన్నారు. ఈ పోస్టులు ఖాళీగా ఉంచకూడదని,ఇవి పారదర్శకంగానూ, పద్ధతిగాను నియమించాలన్నారు. ప్రజల్లో ఉన్న నిపుణులను, అభిరుచి కలిగిన వారిని, మేధావులను ఆహ్వానించి వెంటనే కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు.

నేషనల్ అలయన్స్ ఫర్ పీపుల్స్ మూవ్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ సలహాదారు కె.రామకృష్ణంరాజు మాట్లాడుతూ విభజన చట్టంలో 10వ షెడ్యూల్‌లో సమాచారహక్కు చట్టం అంశాలను ప్రస్తావించారని, ఆ ప్రకారం రెండు ప్రభుత్వాలు ఇంతవరకు కొత్త కమిటీలను ఏర్పాటు చెయ్యలేదన్నారు. హైకోర్టులో పిల్ వేసిన తరువాత కేవలం జీవో మాత్రమే జారీ చేసిందని, ఆపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీని పట్ల సరిగా స్పందించడం లేదన్నారు. పారదర్శకంగా వెంటనే నియమించాలని, మరోసారి న్యాయస్థానాల కామెంట్లకు అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. కన్జూమర్ ప్రొటక్షన్ కౌన్సిల్ సభ్యుడు వి.కరుణాకర్ మాట్లాడుతూ కమిషనర్ల ఏర్పాటులో ప్రభుత్వం చిత్తశుద్ధి లేని విధంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు. సమాచారహక్కు చట్టం ఏపీ కేడర్స్ ఫోరం కో కన్వీనర్ డాక్టర్ మట్టపూడి సత్యనారాయణ మాట్లాడుతూ జాప్యం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.



ఆందోళన చేస్తున్న దళిత నాయకులు

దళిత నాయకుల ధర్నా

వీరవాసరం: దళితులను కించపరిచే వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డి పై చర్యలు తీసుకోవాలంటూ మండలంలోని దళిత నాయకులు ఆందోళన చేశారు. గురువారం వీరవాసరం తహసీల్దార్ కార్యాలయం వద్ద కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ దేవర మహేష్ కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మండల మాలమహానాడు అధ్యక్షుడు తాడిరాజ శేఖర్, జడ్పీటీసీ మానుకొండ ప్రతాప్ కుమార్, చిక్కాల రాజు, బొంతు రమేష్, చంద్రమళ్ళ శ్యాంబాబు, కాటం స్టాన్లీ రాజు, చాబత్తుల ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు పీబీ రాజు, పులగం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ రవాణాధికారి

రమేష్‌కుమార్‌కు అభినందన

భీమవరం: భీమవరం ప్రాంతీయ రవాణా శాఖాధికారి జె రమేష్‌కుమార్‌కు భీమవరం పట్టణంలోని ట్రావెల్స్ సంస్థల యజమానులు అభినందనలు తెలిపారు. స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మంగళవారం ఏలూరులో జరిగిన కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ భాస్కర్‌ల చేతుల మీదుగా భీమవరం ఆర్టీవో రమేష్‌కుమార్ బెస్ట్ డ్యూటీ అవార్డును అందుకున్న విషయం విదితమే. రవాణా శాఖ కార్యాలయంలో బొకేలు ఇచ్చి అభినందించారు. ట్రావెల్స్ యజమానులు మాట్లాడుతూ ఎంతో కాలంగా భీమవరం ప్రాంతీయ రవాణ శాఖాధికారిగా కొనసాగుతున్న రమేష్‌కుమార్ ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా పరిష్కరించడానికి ముందుకు వచ్చేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలు ట్రావెల్స్ కంపెనీల యజమానులు కమ్మిలి పూర్ణచంద్రరావు, కమ్మిలి సురేష్‌కుమార్, కారిచర్ల శ్యామ్, మడిపల్లి మహేష్‌కుమార్, దేనబోయిన వరప్రసాద్, ముత్యాల పార్థసారధి(బుజ్జి), బోడపాటి రవితేజ, ఆకుల శ్రీనువాసరావు, కేతినేని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

వీరవాసరం:తోలేరు జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులను గ్రామస్థులు, ఎస్‌ఎంసి సభ్యులు సంయుక్తంగా సత్కరించారు. గురువారం 12 మంది ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి సర్పంచ్ బొగిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. తోలేరు జడ్పీహైస్కూల్‌లో ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి టీచరు బృందాలుగా ఏర్పడి గ్రామస్థులు, దాతలకు అవగాహన కల్పించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో హ్యాట్రిక్ సాధనకు ఎంతో కృషి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరావు, టీడీపీ నాయకుడు వీరవల్లి చంద్రశేఖర్, గ్రామస్థులు బదిలీ అయిన ఉపాధ్యాయులు హెచ్‌ఎం ముక్కు సత్యనారాయణ, పంపన సాయిబాబు, ఆకన గోవిందరాజులు, పి మల్లేశ్వరావు, అప్పారావు, ఐఆర్‌కె మూర్తి, ఎంఎస్ శ్రీనివాస్ తదితరులను సత్కరించారు.



ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తున్న గరికపాటి నరసింహారావు

కోరికలు లేకుండా అమ్మవారిని ప్రార్థించాలి

భీమవరంటౌన్ : ఎటువంటి కోరికలు లేకుండా అమ్మవారిని ప్రార్థిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకర్త గరికపాటి నరసింహారావు అన్నారు. జువ్వలపాలెం రోడ్డులోని పద్మావతి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో దేవస్థానం ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో ఆయన పాల్గొని శంకరాచార్య రచించిన కనకధార స్తోత్రం, మహాలక్ష్మి వైభవంపై ప్రసంగించారు. కనకధార స్తోత్రం విశిష్టత, అందులోని గొప్పదనాన్ని, ఎందుకోసం ఆయన అమ్మవారికి ఈ స్తోత్రం చేశారో అనే అంశాలు పై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త మంతెన రామ్‌కుమార్‌రాజు, ఈవో ఆర్ గంగాశ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



క్విట్‌ఇండియా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

క్విట్ ఇండియా వజ్రోత్సవాలు

భీమవరం రూరల్ : జిల్లా సర్వోదయ మండలి ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ ఎన్‌ఎస్‌ఎస్ సలహా సంఘం సభ్యుడు చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో క్విట్‌ఇండియా స్థూపం వద్ద 75 సంవత్సరాల క్విట్‌ఇండియా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఏఎంసీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాటి క్విట్‌ఇండియా ఉద్యమంలో మహాయోధులు వీరమరణం పొందారన్నారు. క్విట్ ఇండియా వజ్రోత్సవాలు పది రోజులుగా వాడవాడలా నిర్వహిస్తూ వస్తున్న చెరుకువాడ రంగసాయిని అభినందించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుమారులు, కుమార్తెలు అయిన గొట్టుముక్కల చంటిరాజు, వెంకటనరసింహరాజు, గోకరాజు మణెమ్మ, శ్యామల సుబ్బన్న, రాజారామ్మోహన్‌లను సత్కరించారు. అనంతరం 500 మంది విద్యార్థులతో ప్రకాశంచౌక్ వరకు క్విట్‌ఇండియా అమరవీరులకు జోహార్లంటూ ర్యాలీగా కొనసాగారు. తహసీల్దార్ సీహెచ్ ప్రసాద్, ప్రసాదరాజు, గనిరెడ్డి త్రినాద్, ఎన్‌సీసీ ఆఫీసర్ వీరయ్య, మంటా త్రిమూర్తులు, ఈపి శేషు, అల్లూరి సాయిదుర్గరాజు, చక్రవర్తి, నసీమాబేగం, రామభద్రరాజు, చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఎలుకల బొరియలు మూసివేత

భీమవరంరూరల్ : సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎలుకల బొరియలు మూసివేత కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల వ్యవసాయాధికారి కె నారాయణరావు గురువారం తెలిపారు. మండలంలోని 25గ్రామాల్లో సార్వాసాగు చేసిన ప్రాంతాల్లో ముందుగా ఎలుకల బొరియలను గుర్తించడం జరుగుతుందన్నారు. గుర్తించిన బొరియలను మట్టితో రైతుల చేత మూసివేయిస్తామని పేర్కొన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద నూకలు, నూనెతో కలిపిన బ్రోమోడయోలిన్ మందును రైతులకు సాగు విస్తీర్ణం ప్రకారం అందించడం జరుగుతుందన్నారు. మందు తీసుకున్న రైతులు పొట్లాలు కట్టి తెరిచి ఉన్న బొరియల్లో వేయాల్సి ఉంటుందని, బొరియలు మూసే కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాలని కలిసికట్టుగా ఎలుకలను నివారించినప్పుడే పూర్తిస్థాయిలో ఎలుకలను అరికట్టగలమని నారాయణరావు పేర్కొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో బృందం

అభ్యర్థులకు ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

వీరవాసరం : 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్వయం ఉపాధిసోపానంఇంటర్వ్యూలు ప్రారంభం అయ్యాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఆంధ్రాబ్యాంకు శృంగవృక్షం, తుందుర్రు పరిధిలోని దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.అభ్యర్థులకు విధిగా బయోమెట్రిక్ హాజరు అవసరం కావడంతో ప్రతీఒక్కరిని హాజరు తీసుకుని సేకరించేలా చర్యలు తీసుకున్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌లకు చెందిన దరఖాస్తుదారులను ఇంటర్వ్యూలకు సంబంధించి సమాచారం ఇచ్చారు. శృంగవృక్షం పరిధిలో 38 మంది హాజరు కావలసి ఉండగా 18 మంది హాజరయ్యారు.తుందుర్రు పరిధిలో 35మందికి 33 మంది హాజరయ్యారు. ఉదయం, మధ్యాహ్నం శాఖల వారీగా ఈ ఇంటర్వ్యూలు కొనసాగాయి. ఇంటర్వ్యూల్లో ఎంపీడీవో జగదాంబ, జడ్పీటీసీ ప్రదీప్, సర్పంచ్ విప్పర్తి సౌదామణి, నూకల రమేష్‌నాయుడు, కందిబోయిన రామారావు, తుందుర్రు, శృంగవృక్షం బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో త్రినాథరావు తెలిపారు. పాల్గొనే ముత్తైదువలు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని, పూజా సామగ్రి దేవస్థానం అందజేస్తుందని ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

పవిత్రోత్సవాలకు అంకురార్పణ

ద్వారకాతిరుమల: చినవెంకన్న ఉపాలయమైన లక్ష్మీపురం గ్రామంలోని శ్రీజగన్నాథ వేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో స్వామివారి పవిత్రోత్సవాలు గురువారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. ముందుగా విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, వాస్తుపూజ, వాస్తుహోమం తదితర కార్యక్రమాలను నిర్వహించి అంకురార్పణ కార్యక్రమంను వేదపండితులు, ఆలయ అర్చకులు నిర్వహించారు.

ద్వారకా తిరుమల మండలంలో..

ఆస్పత్రి సమాచారం :

ద్వారకా తిరుమల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలూ వైద్యసేవలు అందిస్తారు. వైద్యాధికారిణి కె.కేథరిన్ ఉదయం 9 గంటల నుంచి అందుబాటులో ఉంటారు. ఫోన్ : 9441718768

సంత మార్కెట్‌లు..

ఆదివారం ద్వారకా తిరుమల, బుధవారం జి.కొత్తపల్లి, గురువారం పంగిడిగూడెం, శుక్రవారం తిమ్మాపురం గ్రామాల్లో...

ధ్యాన, యోగా కేంద్రాలు :

దొరసానిపాడు గ్రామశివారులో శ్రీధ్యానమహా క్షేత్రంలో ధ్యాన శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ గంటసేపు ధ్యానం చేసుకోవచ్చు.. ఈ ధ్యాన క్షేత్రంలో అమావాస్య, పౌర్ణమినాడు శిక్షణ ఇస్తారు.
ఫోన్: 99484 44455(కొండబాబు, గురువు)

అన్నదానం :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. ఐదువేల మంది వరకు అన్నప్రసాదం అందజేస్తారు. శని, ఆది పర్వదినాల్లో మరింత ఎక్కువ మందికి అన్నప్రసాదం అందజేస్తారు..

ఫోన్ : 08829 271427

- ద్వారకా తిరుమల



నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	10.00	17.00
50 కేజీల బస్తా..		
	500	850

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

త్రినాథ్	నేనే రాజు నేనే మంత్రి
రామనాథ్	జయ జానకీ నాయక

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	లై

అనంతపల్లి :

అన్నపూర్ణ	లై

భయం భయంగా చదువులు..



రాజంపాలెం హైస్కూల్ తరగతి గదిలో పెచ్చులూడిన దృశ్యం

శిథిలావస్థకు చేరిన రాజంపేట జడ్పీ హైస్కూల్
పెచ్చులూడుతున్న స్లాబ్
నూతన భవనం ఏర్పాటుకు వినతి

గోపాలపురం: మండలంలోని రాజంపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. మండలంలోని ఎక్కువ మంది విద్యార్థులతో మారుమూల గ్రామంలో ఉన్న ఈ హైస్కూల్‌ను నాలుగు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు నేడు అభివృద్ధి బాటలో పయనిస్తున్నారు. అరకొర సమస్యల మధ్య అత్యధిక ఫలితాలు సాధిస్తున్నారు. అయితే విద్యార్థులకు సరిపడినన్ని తరగతి గదులు లేకపోవడం దశాబ్దాల కిందట నిర్మించిన తరగతి గదులు శిథిలావస్థకు చేరడం వంటి సమస్యలు విద్యార్థులను దీర్ఘకాలికంగా వేధిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ శాఖాధికారులు స్పందించి ఏ విధమైన ప్రమాదాలు చోటు చేసుకోకముందే విద్యార్థుల సౌకర్యార్థం నూతన తరగతి భవనాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం : ముప్పిడి



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

గోపాలపురం: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. దొండపూడిలో గురువారం ఎమ్మెల్యే ముప్పిడి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఎస్సీ ఏరియాలో ఎంపీ నిధులు రూ. 8 లక్షలతో నిర్మించబోయే కమ్యూనిటీ హాలుకు భూమి పూజ చేశారు. అలాగే సాగిపాడులో ఆర్‌డబ్ల్యూఎస్ నిధులు రూ. 19 లక్షలతో 20 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. దొండపూడి గ్రామంలో లక్షలాది రూపాయల వ్యయంతో 7.75 కిలోమీటర్ల మేర రూ.76.50 లక్షలతో సీసీ రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేని జగన్ టీడీపీపై దుష్ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. అభివృద్ధికి పార్టీలు ఆటంకం కారాదని, అలా జరిగితే ప్రజలు సహించరన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన కొందరు గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇళ్ళు అసంపూర్తిగా మిగిలిపోవడంతో వారు డేరాలు వేసుకొని జీవిస్తున్నారని, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో సరైన రోడ్ల నిర్మాణం లేక వరద నీరు ఇళ్ళలోకి వస్తోందని ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు.

సమావేశంలో వచ్చిన సమస్యలపై ఎమ్మెల్యే స్పందిస్తూ గతంలో జరిగిన జన చైతన్య యాత్రలో తాను కాలినడకన తిరుగుతూ ప్రతి సమస్యను గుర్తించానని, దొండపూడి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, ప్రజలకు అవసరమైన ప్రతి సమస్య తీరుస్తానని హామీ ఇచ్చారు. సెప్టెంబర్ 1 నుంచి తాను ఇంటింటికీ వెళ్ళి సమస్యలను తెలుసుకొని వాటిని గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్‌కె పీర్ సాహెబ్, వైస్ ఎంపీపీ రత్నాజీ, ఎంపీటీసీ అనసూయ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముప్పిడి అనిల్‌కుమార్, ఆస్పత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ జ్యేష్ఠ శ్రీనివాసరావు, దొండపూడి, గోపాలపురం గ్రామ కమిటీ అధ్యక్షులు బండారు గనిరాజు, మద్దిపాటి రమేష్, రాజంపాలెం టీడీపీ నాయకులు నందమూరి సత్యనారాయణ, కొర్లపాటి రాము తదితరులు పాల్గొన్నారు.



ఎక్స్‌కవేటర్‌తో సామిల్లు తొలగింపునకు సమాయత్తం.. (ఇన్‌సెట్‌లో) అధికారులతో వాగ్వాదానికి దిగిన యజమానులు

సామిల్లు తొలగింపునకు ససేమిరా

అధికారులను అడ్డుకున్న యజమానులు

దేవరపల్లి: పోలవరం కుడి ప్రధాన కాలువ గట్టుకు సమీపంలో ఉన్న సామిల్, ఇతర కలపను గురువారం ఇరిగేషన్ అధికారులు తొలగించేందుకు ప్రయత్నించగా స్థల యజమానులు అడ్డుకున్నారు. స్థలం తమదని ప్రభుత్వం అప్పట్లో ఇచ్చే ధర తమకు నచ్చక ఇవ్వడం మానివేశామని, అయితే అధికారులు ఈ స్థలాన్ని కూడా పోలవరం గట్టుకు సమీపంలో ఉందని తమకు అవసరమని చెప్పి రికార్డులోకి ఎక్కించారని దీనిపై తాము కోర్టుకు వెళ్ళగా కోర్టు స్టే ఇచ్చిందని బాధితులు మాదవరపు సూర్యచంద్రరావు, శ్రీరాములు, సత్యనారాయణ తదితరులు పేర్కొన్నారు. కోర్టులో పెండింగ్‌లో ఉండగా అధికారులు తమ సామిల్‌కు అడ్డంగా పంట బోదెను తవ్వుతున్నారని సామిల్‌లోకి దారిని మూసేస్తున్నారని, తమకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని అధికారులను హెచ్చరించారు. దీనిపై సంఘటనా ప్రాంతంలో ఉన్న ఇరిగేషన్ డీఈలు రామకృష్ణ, నారాయణరావును వివరణ కోరగా ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ శాఖకు చెందిన భూమిలో ఆక్రమణలు తొలగిస్తున్నామని తెలిపారు. కాగా, బాధితులు మాట్లాడుతూ ఒక్క దేవరపల్లి ఏరియాలోనే 300 ఎకరాలు రైతుల ఆక్రమణలో ఉందని, వాటిని పట్టించుకోకపోవడం మాని తమపై జులుం ప్రదర్శించడం సబబుకాదన్నారు.



వస్త్ర విక్రయశాలను ప్రారంభిస్తున్న సుధాకర్‌రావు

ఆప్కో వస్త్ర విక్రయశాల ప్రారంభం

ద్వారకాతిరుమల: ఆప్కో చేనేత వస్త్రాలు వినియోగించడం వల్ల ఆప్కో రంగం అభివృద్ధితోపాటు ప్రజలకు మేలైన వస్త్రాలు లభిస్తాయని దేవస్థానం చైర్మన్ ఎస్‌వి సుధాకర్‌రావు అన్నారు. చినవెంకన్న దేవాలయం వద్ద ఆప్కో చేనేత వస్త్రవిక్రయశాలను గురువారం దేవస్థానం చైర్మన్ ఎస్‌వి సుధాకర్‌రావు, చేనేత, జౌళిశాఖ కమిషనర్ ఐ.శ్రీనివాస్ శ్రీనరేష్, ఆప్కో చైర్మన్ గుజ్జల శ్రీను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ సుధాకర్‌రావు మాట్లాడుతూ దేవాలయాల వద్ద ఆప్కో చేనేత వస్త్రాలను వినియోగించడానికి విక్రయ శాలను ఏర్పాటు చేయడం మంచిదని అన్నారు.

కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు, ఆప్కో డైరెక్టర్లు, దేవస్థానం సిబ్బంది, ఏఈవో ఎన్.దుర్గారావు, ఈఈ వైకుంఠరావు, తదితరులు పాల్గొన్నారు.



రుణ మంజూరు పత్రాలు అందజేస్తున్న దృశ్యం

అర్హులకు సంక్షేమ పథకాలు

జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు

నల్లజర్ల: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని జెడ్పీచైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలపరిషత్‌కార్యాలయం వద్ద మండలంలోని యస్సీ బీసీ లబ్ధిదారులకు 'సోపానం' పథకంలో రుణ మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకంలో అర్హులైన వారికి ఇళ్ళు మంజూరు చేస్తున్నామని, త్వరలో నిరుద్యోగులకు భృతిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మండలానికి వచ్చిన 15 వ్యవసాయ ట్రాక్టర్లకు సంబంధించి లక్కీడ్రా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జమ్ముల సతీష్, జెడ్పీటీసీ కోటారు అనంతలక్ష్మి మండలాధ్యక్షులు ఏలేటి సత్యనారాయణ (జెడి), గుదే సుబ్బారావు, జగన్నాథపురం సర్పంచ్ బాబురావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల వితరణ

ద్వారకాతిరుమల : మండలంలోని కొమ్మర ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ద్వారకాతిరుమల గ్రామానికి చెందిన పాకనాటి శేషుబాబు మూడు వేల రూపాయల విలువగల నోట్ పుస్తకాలు, ఇంగ్లీషు మెటీరియల్ అందజేశారు. దాత శేషుబాబును ప్రధానోపాధ్యాయుడు జరజాపు రంగారావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరళ, రాజేశ్వరి, ప్రభాకర్, నాగేంద్ర, రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

రేపు టీడీపీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ

గోపాలపురం: గోపాలపురం మండల కేంద్రంలో శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు గోపాలపురం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మద్దిపాటి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు.

నేటి నుంచి యోగా శిక్షణ తరగతులు

జంగారెడ్డిగూడెం : యోగా ద్వారా దీర్ఘకాలిక రోగాలను తగ్గించుకోవచ్చునని లయన్స్ క్లబ్ కోశాధికారి కె.వీరభద్రరావు అన్నారు. శుక్రవారం నుంచి ఈనెల 22వ తేదీ వరకు జంగారెడ్డిగూడెంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఈ యోగా శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ప్రతీ రోజూ ఉదయం 5 నుంచి 6 గంటల వరకు, సాయంత్రం 5నుంచి 6 గంటల వరకు శిక్షణ తరగతులు, మహిళలకు ప్రత్యేకంగా ఉదయం 10గంటల నుంచి 12.30 గంటల వరకు యోగ శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.

పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేయాలి

ఏపీయూడబ్ల్యూజే 60వ వార్షికోత్సవ సభలో ఆర్డీవో ఎస్.లవన్న

జంగారెడ్డిగూడెం : ప్రజలకు, ప్రభుత్వాలకు నిజమైన వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి మరింత పదునైన చట్టాలు అవసరమని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎస్.లవన్న అన్నారు. గురువారం మునిసిపల్ కార్యాలయంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(ఏపీడబ్ల్యుజె) 60వ వార్షికోత్సవ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లవన్న మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థ విజయంలో పత్రికా రంగం పాత్ర ఎంతో కీలకమన్నారు. తెలుగు మీడియా అంతర్జాతీయ ప్రమాణాలతో పురోగమిస్తోందన్నారు. డీఎస్పీ సీహెచ్.మురళీకృష్ణ, విద్యావేత్త అలుగు ఆనందశేఖర్ మాట్లాడుతూ రాజరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు దారి తీసిన పరిస్థితుల్లో ప్రజలకు వెన్నుదన్నుగా నిలబడిన మీడియా మరింత బాధ్యతగా పని చేయాలన్నారు. వాసా సత్యనారాయణ మాట్లాడుతూ సుదీర్ఘమైన 60 ఏళ్ళ కాలంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏపీయూడబ్ల్యూజే కృషి అమోఘమైనదన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన బాధ్యతల నిర్వహణలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారని, జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు, సిటీకేబుల్ ఎండీ పాలపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ అహర్నిశలు ప్రజాసమస్యలపై పోరాడుతున్న జర్నలిస్టుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి, కార్యాలయానికి తన వంతు సహాయం అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని హామీ ఇచ్చారు. మునిసిపల్ ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో మీడియా పాత్రకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా వజ్రోత్సవాల ప్రారంభం సందర్భంగా ఏపీయూడబ్ల్యూజె జెండాను పాలపర్తి శ్రీనివాసరావు ఆవిష్కరించి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సినియర్ జర్నలిస్టులు డీవీఎల్ ఎన్ స్వామి, పంతగాని వెంకన్న, కఠారి సాయిబాబును సత్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వరరావు, ఏపీయూడబ్ల్యూజె జిల్లా సంయుక్త కార్యదర్శులు డీవీ.భాస్కరరావు, ఏపీ ఎలాక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్గ సభ్యులు నండూరి కిషోర్, ఎల్ఆర్ కృష్ణబాబు, ఆర్‌సీఎం చర్చ్ ఫాధర్ విజయ్‌కుమార్, రాజాన సత్యనారాయణ, చిట్రోజు తాతాజి, కొండపల్లి కేశుబాబు, మల్లవరపు సత్యనారాయణ, కొంతేటి షణ్ముఖరావు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, బొబ్బర రాజ్‌పాల్ కుమార్, జొన్నకూటి వెంకటేశ్వరరావు, చాబత్తుల మరియ తదితరులు పాల్గొన్నారు.





సీనియర్ జర్నలిస్టులను సత్కరిస్తున్న దృశ్యం... ఏపీయూడబ్ల్యూజె జెండాను ఆవిష్కరిస్తున్న పాలపర్తి శ్రీనివాస్

గురు బోధ



భక్తి భావం పెరగాలి

పలివెల్ల రాజారావు, పండితుడు, రుద్రమకోట

నేటి యువతరం సంప్రదాయాలు, కట్టుబాట్లు అంటే ఏమిటో తెలియకుండా వ్యవహరిస్తున్నారు. దీని కారణంగా యువత పెడ దోవ పడుతూ అక్రమ మార్గాల్లో వెళ్తున్నారు. వీరిలో మార్పు తీసుకురావాలంటే తల్లిదండ్రులు వారిని సన్మార్గంలో పెట్టేలా చూడాల్సి ఉంది. ఇందుకోసం వారిని భక్తి మార్గంలో నడిచేలా చూడాలి. దీని వల్ల రోజు రోజుకూ దిగజారిపోతున్న సంప్రదాయాలు, కట్టుబాట్లు తిరిగి నిలబడే అవకాశం ఉంది.

● జంగారెడ్డిగూడెం టౌన్

రెండో రోజుకు డాక్ సేవక్‌ల సమ్మె

జంగారెడ్డిగూడెం : అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ (ఎఐజిడిఎస్‌యు) ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ ఎస్ఎస్.మహదేవయ్య పిలుపు మేరకు జంగారెడ్డిగూడెం హెడ్ పోస్టాఫీస్ సబ్ డివిజన్‌లో పని చేస్తున్న గ్రామీణ డాక్ సేవకులు చేపట్టిన సమ్మె గురువారం రెండో రోజుకు చేరుకుంది. ముందుగా బస్టాండ్ మీదుగా అశ్వారావుపేటరోడ్డు, బుట్టాయగూడెం సెంటర్‌లలో ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి సివిల్ సర్వేంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. టార్గెట్‌ల పేరుతో జీడీఎస్‌లను వేధించడం అరికట్టాలన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. పోస్టాఫీసు సూపరింటెండెంట్ ఎస్‌వివి. ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌సిహెచ్.ప్రవీణ్ కుమార్, ఆర్.వెంకటరామాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు వెసులుబాటు..

సమ్మెలో భాగంగా ఖాతాదారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తపాలా శాఖా ఉద్యోగులు కొంత వెసులుబాటును కల్పించారు. పిన్ కోడ్ పరిధి సబ్ పోస్టాఫీస్‌ల ద్వారా ఖాతాదారులు ఏదైనా గుర్తింపు కార్డును చూపించి తమకు వచ్చే రిజిస్టర్ పోస్టులు, స్పీడ్ పోస్టులు బట్వాడ పొందవచ్చు. తపాలా శాఖలో ఎస్‌బీ, ఆర్‌డీ, టీడీ, ఎస్ఎస్‌వై సంబంధించిన లావాదేవీలన్నీ ఆన్‌లైన్ చేసి ఉండడం వల్ల ఏ గ్రామంలో ఉన్న ఖాతాదారుడైనా సమీప సబ్ పోస్టాఫీస్, హెడ్ పోస్టాఫీస్‌లలో ఖాతాల నుంచి సొమ్ములు జమచేయుట, తీసుకునే అవకాశం కల్పించారు. జంగారెడ్డిగూడెం పోస్టాఫీస్‌లో ఉన్న ఖాతాదారుడు ఇండియాలో ఎక్కడైనా లావాదేవీలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం ఏలూరు పోస్టాఫీస్, సూపరింటెండెంట్ ఫోన్ నెం.08812 230053, 08812 230651లను సంప్రదించాలన్నారు.



హెడ్ పోస్టాఫీస్ వద్ద ధర్నా చేస్తున్న జీడీఎస్‌యూ

లక్కవరంలో ఆక్రమణల తొలగింపు

జంగారెడ్డిగూడెం : మండలంలోని లక్కవరం గ్రామంలోని ఆర్అండ్‌బీ రోడ్ల ఆక్రమణల తొలగింపును అధికారులు గురువారం ప్రారంభించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి పంగిడిగూడెం రోడ్డు ఎర్రకాలువ వంతెన వరకు ఉన్న గ్రామ ప్రధాన రహదారి ఇరు ప్రక్కల ఆక్రమణలను అధికారులు తొలగించారు.

పేదలకు బియ్యం, వంట సామగ్రి పంపిణీ

జంగారెడ్డిగూడెం : స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా అంబేద్కర్ స్ఫూర్తితో మండలంలోని దేవులపల్లి గ్రామంలో జైభీమ్ అభ్యుదయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలోని దళితపేట ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. నిరుపేదలైన రెండు కుటుంబాలకు బియ్యం, వంట సామగ్రిని అందజేశారు. అలాగే పాఠశాల పూర్వపు గురువులైన సదర్శన్ మాస్టార్, యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు జువ్వాల వీర్రాజును సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని అదృశ్యంపై కేసు

జంగారెడ్డిగూడెం టౌన్ : ఇంటర్ విద్యార్థిని అదృశ్యంపై తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని బుట్టాయగూడెం రోడ్డులో నివాసముంటున్న పలకొండ రాంబాబు కుమార్తె ఈనెల 14వ తేదీన ఉదయం పట్టణంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయానికి వెళ్లొస్తానని వెళ్లింది.. నేటికీ తిరిగి రాకపోవడంలో తండ్రి రాంబాబు బంధువులను విచారించి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఎస్ఐ కేశవరావు కేసును దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	నిన్నుకోరి
,, స్క్రీన్-2	వైరస్
శ్రీ పద్మ	వాసుకి
శ్రీ రాజరాజేశ్వరి	గౌతమ్‌నంద

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	: 9603519823
,, టౌన్	: 9866666757
కుక్కునూరు	: 9440255016
వేలేరుపాడు	: 9440242054

రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో వృద్ధాశ్రమాలు నెలకొల్పాలి



ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం టౌన్ : వృద్ధుల కోసం ప్రతీ రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో వృద్ధాశ్రమాలు నెలకొల్పాలని బాపూజీ సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసిసోయేషన్ జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు కుకునూరి రామచంద్రరావు కోరారు. గురువారం జాతీయ వృద్ధుల కోర్కెల దినోత్సవాన్ని అసిసోయేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పెన్షనర్స్ భవనం నందు అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామచంద్రరావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం 2 దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన జాతీయ విధానం నేటికి పూర్తిగా అమలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. 2007లో వచ్చిన తల్లి దండ్రులు, వృద్ధుల సంరక్షణ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు జరపాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా గురువారం పాటిస్తున్నామన్నారు. అనంతరం అసోసియేషన్ కార్యదర్శి బాలకృష్ణ నిర్వహణలో సభ్యులు పట్టణ వీధుల్లో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి, ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.కోటేశ్వరరావు, కోశాధికారి కె.త్రినాథరావు, సలహాదారు చావా రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీ కె.ఆంజనేయ శర్మ, కాళేశ్వరరావు, సిహెచ్.యాకుబ్, సూర్యారావు, రామారావు, సూర్యచంద్రరావు, ఇస్మాయిల్, రత్తయ్య, నారాయణ, దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు/వేలేరుపాడు

నేడు కుక్కునూరులో ఎమ్మెల్యే పర్యటన

కుక్కునూరు : మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ పర్యటించనున్నారు. ఉపాధి సోపానం పథకం క్రింద మండలంలో 33 మంది లబ్దిదారులకు రుణాలు మంజూరు చేశారు. ఇందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 33 మందికి చెక్కులను అందజేయనున్నారు. కుక్కునూరులోని ఆంధ్రా బ్యాంక్ రుణపాయం కల్పించింది.

టీడీపీ జిల్లా కమిటీలో ఇరువురికి చోటు

కుక్కునూరు : టీడీపీ జిల్లా కమిటీలో కుక్కునూరు మండలానికి చెందిన ఇరువురికి చోటు లభించింది. జిల్లా తెలుగు రైతు సంఘం కమిటీలో కుక్కునూరుకు చెందిన దండు నారాయణరాజును కోశాధికారిగా, జిల్లా కార్యదర్శిగా రాజీవ్‌నగర్‌కు చెందిన గోలమూడి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఎమ్మెల్యే వీరిని అభినందించారు.



గురు బోధ



క్రమశిక్షణతోనే మంచి నడవడిక

వి.వెంకట రామారావు, డైరెక్టర్,
శ్రీరాజరాజేశ్వరి విద్యాలయ, చాగల్లు

జీవితంలో ప్రతిఒక్కరికీ క్రమశిక్షణ అవసరం. క్రమశిక్షణతోనే మంచి అలవాట్లు, మంచి నడవడిక అలవడుతుంది. వారు మాత్రమే లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానాలను చేరుకుంటారు. సమాజానికి, కుటుంబానికి దేశానికి ఉపయోగపడతారు. క్రమశిక్షణ లేకపోతే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి అరాచక వాదిగా తయారవుతారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థుల భవిష్యత్ బాగుంటుంది. స్వాతంత్ర్య సమర యోధులు, దేశ నాయకులు, పురాణ పురుషుల జీవితాలు మంచి క్రమశిక్షణ కలిగిన జీవితాలకు ఆదర్శం. వారి బాటలో నడవడమే ఉత్తమ క్రమశిక్షణ కలిగి జీవితాలకు నాంది పలుకుతుంది. సమయపాలన క్రమశిక్షణలో ఒక భాగమే.

● చాగల్లు



ఆర్టీసీ సమాచారం..

- ●ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
- ●రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
- ●ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
- ●ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
- ●ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
- ●ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :	
గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి
చాగల్లు :	
వెంకటకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	జయ జానకి నాయక

ప్రమాదాలను నివారిద్దాం ఇలా..

అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రమాదాలను నివారించగలమని అగ్నిమాపక శాఖ అధికారి కౌరు సత్యానందం అన్నారు. గురువారం పట్టణంలోని వివిధ పాఠశాలల్లో అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రమాదాల్లో చిక్కుకున్న బాధితులను ఏ విధంగా బయటకు తరలించాలనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది ఎం.రాజు, బి.రామకృష్ణ, డి.సుధాకర్ పాల్గొన్నారు.

- కొవ్వూరు టౌన్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

మట్టి వినాయకులనే పూజిద్దాం

కొవ్వూరు : పర్యావరణానికి హాని కల్పించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను విడనాడి మట్టితో చేసిన వినాయక విగ్రహాలతోనే పండుగ జరుపుకోవాలని విభూత్ బ్రదర్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ వీధి నాటికను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం స్థానిక మెయిన్ రోడ్డులోని జిల్లా పరిషత్ క్యాంపస్ వద్ద మట్టి గణపతిని పూజించాలని అవగాహన కల్పించారు. కళాజాత నిర్వాహకులు లోవరాజు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయక విగ్రహాల్లో ఇనుము, పాదరసం, క్రోమియం, లెడ్ వంటి విషపూరిత పదార్థాలు వాడుతున్నారన్నారు. విగ్రహాలు నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా నీటి కాలుష్యమై తద్వారా ప్రాణ హాని సంభవిస్తుందన్నారు. ప్రజలతో పాటు పశువులు, చేపలు వంటివి చనిపోతున్నాయన్నారు. అంతేకాకుండా ప్రకృతి సమతుల్యత లోపిస్తుందని కలుషిత నీటితో పండించిన ఆహార పదార్థాలు వినియోగించడం వల్ల మూత్రపిండాల వ్యాధులు, జీర్ణకోశ వ్యాదులు, చర్మవాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణ సమతుల్యలతో కోసం మట్టితో చేసిన మట్టిగణపతి పూజించాలన్నారు. కార్యక్రమంలో వి.శాంతారావు, వెంకటేష్, రాజు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న బుర్రకథ బృందం

పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్
తప్పనిసరిగా వేయించాలి



విద్యార్థులకు ఎంఆర్‌టీకా వేస్తున్న వైద్యులు వైద్యులు ధర్మరాజు

కొవ్వూరు టౌన్ : మీజిల్స్, రూబెల్లా టీకాపై అపోహలు విడనాడి 9నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పక వేయించాలని పీపీ యూనిట్ వైద్యాధికారి ఎస్. ధర్మరాజు అన్నారు. గురువారం స్థానిక హోలి ఏంజెల్స్ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ కొవ్వూరు అర్బన్ పరిధిలో 9 వేల 677 మంది 9నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించగా ఇప్పటి వరకు 4 వేల 926 మందికి టీకాలు వేశామన్నారు. ఆగస్టు 31 వరకు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్దేశించిన తేదీల్లో ఈ టీకాలు వేస్తామన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు అంగన్ వాడీలకు, పాఠశాలకు రాని ఇళ్ల వద్ద ఉన్న పిల్లలకు సమీపంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకా వేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ జ్యోతి, పరిమళ కుమారి, కె.బుజ్జి, కె.భారతి, వి.నెల్సన్ ఆంటోని, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పని చేయాలి

యువరాజ్ సంస్థల అధినేత రామచంద్రరావు

కొవ్వూరు టౌన్ : సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పాత్రికేయులు విధులు నిర్వహించాలని యువరాజ్ సంస్థల అధినేత, కొవ్వూరు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు దుద్దుపూడి రామచంద్రరావు అన్నారు. ఏపీయూడబ్ల్యూజె 61వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం కొవ్వూరు ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడు గంధం పూజ్య నర్సింహ బాబూజీ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామచంద్రరావు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మోటారు సైకిళ్లపై పుర వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కొవ్వూరు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రసుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జీవీవీ.సత్యనారాయణ, పుప్పాల సురేష్, నాదెళ్ల రాము, పొన్నాడ సుబ్రహ్మణ్యం, శ్రీరంగం సత్యప్రసాద్, ఎ.త్రినాథ్, జి.రవి, నండూరి దుర్గా ప్రసాద్, టి.అవినాష్, తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ.. మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న పాత్రికేయులు



నేటి నుంచి సోపానం ఇంటర్వ్యూలు

కొవ్వూరు టౌన్ : పురపాలక సంఘ పరిధిలో స్వయం ఉపాధి సోపానం పథకానికి సంబంధించి శుక్రవారం నుంచి ఈనెల 30 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మునిసిపల్ ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి తెలిపారు. మునిసిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, క్రిస్టియన్ ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా పట్టణంలో 861మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరందరికి మునిసిపల్ కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు ఆధార్‌తోపాటు విద్యార్హతలకు సంబంధించి జిరాక్స్‌లతో ఉదయం 10.30గంటలకు హాజరుకావాలన్నారు.

పారిశుధ్యం మెరుగునకు సహకరించాలి

కొవ్వూరు : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో సంపూర్ణ పారిశుధ్య సాధనలో భాగంగా ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామని మునిసిపల్ ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి తెలిపారు. గురువారం పురపాలక సంఘ ప్రాంగణంలో రూ.4.5 లక్షలు, కోర్టు ప్రాంగణంలో రూ.6 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్మాణం పూర్తయిన మరుగుదొడ్లను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజలు బహిరంగ మల విసర్జనను పూర్తిస్థాయిలో నిషేధించి స్వచ్ఛ కొవ్వూరు సాధనకు సహకరించాలని కోరారు. ఛైర్‌పర్సన్ వెంట కమిషనర్ నాగేంద్రకుమార్, మురుకొండ రమేష్ ఉన్నారు.



వాసవి కన్యకాపరమేశ్వరికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

కొవ్వూరమ్మకు శ్రావణ మాస సారె



సారె తీసుకు వెళుతున్న సభ్యులు

కొవ్వూరు టౌన్ : సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకు వజ్ర వనిత వాసవి క్లబ్ పాటుపడుతుందని వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ వీవీ.సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక ఆర్య వైశ్య కల్యాణ మండపంలో క్లబ్ ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆర్య వైశ్య కల్యాణ మండపం నుంచి శ్రావణ మాస సారె, పసుపు, కుంకుమలతో ర్యాలీగా బయలు దేరి కొవ్వూరమ్మ ఆలయంలో అందించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జోన్ చైర్మన్ మద్దుల సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామం సుఖ శాంతులతో ఉండాలని శ్రావణ మాసంలో సారె అందిస్తున్నామన్నారు.



రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న జైపూర్ షుగర్స్ కంపెనీ కార్మికులు

రెండో రోజుకు కార్మికుల రిలే దీక్షలు

చాగల్లు : స్థానిక జైపూర్ సుగర్స్ కంపెనీ కార్మికులు రిలే నిరాహార దీక్షలు గురువారం రెండో రోజు కొనసాగాయి. తొమ్మిది మంది కార్మికులు రెండో రోజు దీక్షల్లో కూర్చున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకుడు ఎన్‌వీ.కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం, ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరును ఖండించారు. పది నెలలుగా కార్మికులకు వేతనాలు లేకపోయినప్పటికి ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం కూడా తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి కార్మికుల వేతనాలు ఇప్పించాలని, ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎం.శ్రీనివాసరావు, పి.చిన్నారావు, అగస్థేశ్వరరావు, తాళ్ళూరి శ్రీనివాసరావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు టీకాలు వేస్తున్న దృశ్యం

చిన్నారులకు ఎంఆర్ టీకాలు

చాగల్లు : పలు ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు చిన్నారులకు ఎంఆర్ టీకాలు తప్పక వేయించాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కోడూరి ప్రసాద్ అన్నారు. గురువారం చిక్కాలపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులతో పాటుగా గ్రామంలోని పిల్లలకు టీకాలు వేసినట్టు ఏఎన్‌ఎం భారతి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

838 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

పెరవలి : చిన్నారులకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని పీహెచ్‌సీ వైద్యుడు ఆర్‌ఎస్‌ఎస్‌వీ ప్రసాద్ సూచించారు. ముక్కామల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం 838 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు.ప్రపంచంలో 149 దేశాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నా రన్నారు.వ్యాక్సిన్ వేయించడం వల్ల పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. సర్పంచ్ అరుణకు మారి,ఎంపీటీసీ గంగాధరరావు, సీహెచ్‌వో కృష్ణారావు, బి.మంగారావు, వై.సత్యనారాయణ, ఎం.రామృకష్ణ పాల్గొన్నారు.

మంత్రి వ్యాఖ్యలపై దళితుల నిరసన

ఉండ్రాజవరం: దళితులను కించపరిచిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మర్రి మహాలక్ష్ముడు డిమాండ్ చేశారు. ఉండ్రాజవరంలో గురువారం అంబేద్కర్ విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు బీఎస్పీ ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు.అనంతరం తహసీల్దార్ జాన్‌రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్ముడు మాట్లాడుతూ దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి దళితులను కించపరిచారన్నారు. గుమ్మాపు చిత్రసేను మాట్లాడుతూ దళితులంటే టీడీపీ నేతలకు చులకనగా ఉందని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో సీఎం చంద్రబాబుకు దళితులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు బద్దా జాన్, పొట్ల సురేష్, బయ్యే మునీంద్ర, బుర్రా నాగేశ్వరరావు, బి. కృష్ణమూర్తి, పోలుమాటి సందీప్, కప్పల భాస్కరరావు, బొల్లా రాజు, చిన్నం వెంకటేశ్వరరావు, విజయబాబు, ఎం.విజయ, నల్లి రమేష్‌బాబు, పి. రమేష్, ఎం. విజయ్, వి. అశోక్, వి.దానయ్య పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జాన్‌రాజుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎలుకల నివారణపై అవగాహన కల్పించాలి

గ్రామ కార్యదర్శులకు తాళ్ళపూడి ఎంపీడీవో సూచన

తాళ్ళపూడి : సామూహిక ఎలుకల నివారణా కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించడానికి కార్యదర్శులు కృషి చేయాలని వ్యవసాయ శాఖ ఏఓ రత్నప్రభ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జీ.జ్యోతిర్మయి అధ్యక్షతన కార్యదర్శులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఎలుకల నివారణకు వినియోగించే బ్రోమోడయోలిన్ విషపు ఎరను కలిపి రైతులకు అందించడానికి కార్యదర్శులు నూకలు, నూనె సిద్ధం చేయాలని సూచించారు.

మండల పరిధిలో 11పంచాయతీల పరిధిలో గల పంటలకు, పోరంబోకు భూములకు, ఇళ్ళల్లో సంచరించే ఎలుకల నివారణకు శుక్రవారం బొరియలు గుర్తించాలని రైతులకు సూచించాలన్నారు. శనివారం సామూహిక ఎలుకల నివారణకు మందు పొట్లాలను ఆయా పంచాయతీ కార్యాలయాల్లో రైతులకు అందజేయాలన్నారు. గుర్తించిన బొరియలలో రైతులంతా ఏకకాలంలో మందును వినియోగించాలని అన్నారు. అశ్రద్ధ చేస్తే లక్ష్యం నీరుగారుతుందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం గుర్తించడం, శనివారం ఏకకాలంలో రైతులంతా మందును తమ పంట పొలాల్లో వినియోగించాలన్నారు. మండలంలో 5,850 హెక్టార్లలో మందును వినియోగించడానికి 42 కేజీల మందు అందుబాటులో ఉందన్నారు. 4,850 హెక్టార్లలో పంట పొలాలకు, మిగతా వెయ్యి హెక్టార్లలో పోరంబోకు భూముల్లో ఎలుకల నివారణ మందును వినియోగించాల్సి ఉందన్నారు. శనివారం ఉదయం నుంచి మందు పంపిణీకి సమాయత్తం కావాలన్నారు.

రోడ్లకు ఇరువైపుల మొక్కల పెంపకం

ఉండ్రాజవరం : వనం-మనం కార్యక్రమంలో గురువారం తాడిపర్రులో మొక్కలు నాటారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాల్లోనూ,రోడ్లుకు ఇరుపక్కలా గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెండ్యాల గోవిందరావు, నిడదవోలు సత్యనారాయణ, కరుటూరి ప్రసాద్,కార్యదర్శి రాజ్‌కుమార్ ,ఏపీఎం ఏసు రత్నం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పెరవలి: మొక్కల సంరక్షణపై ప్రతీ ఒక్కరూ దృష్టి సారించాలని సర్పంచ్ సొంగా జ్యోతి అన్నారు. కాకరపర్రులో వనం మనం కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలను నాటారు. గ్రామం నుంచి ఆర్‌అండ్‌బీ రహదారి వరకు ఉన్న సుమారు కిలోమీటరు దూరంలో రోడ్డుపక్కగా 300 మొక్కలను నాటారు. మొక్కల పరిరక్షణకు సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. స్థానికులు పి.వెంకటపతివర్మ, ఎ సీతారామయ్య, సీహెచ్ రాంపండు, కె. పాపారావు, రమావతి, దుర్గ పాల్గొన్నారు.



తాడిపర్రులో మొక్కలు నాటుతున్న దృశ్యం

నంద్యాలలో మంత్రి తనయుడి ప్రచారం

కొవ్వూరు : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించాలని టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉ పాధ్యక్షుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి తనయుడు కొత్తపల్లి ఆశీష్ అమృతలాల్ అన్నారు. గురువారం నంద్యాల 1వ వార్డు పీవీ నర్సింహా రావునగర్, 41వ వార్డుల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే బి.ఉమా, ఎన్.ఫరూక్, కౌన్సిలర్ లక్ష్మీదేవితోపాటు ఇంటింటికి తిరిగి నమూనా బ్యాలెట్, కరపత్రాల ను అందించి ఓట్లు అభ్యర్థించారు. నియోజక వర్గంలో భూమా కుటుంబానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని టీడీపీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



నంద్యాలలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి తనయుడు ఆశీష్ అమృతలాల్

నేటి నుంచి సోపానం ఇంటర్వ్యూలు

చాగల్లు : స్వయం ఉపాధి సోపానం పథకంలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నుంచి ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో కే పురుషోత్తమరావు తెలిపారు. శుక్రవారం కలవలపల్లి, బ్రాహ్మణగూడెం గ్రామాలకు చెందిన అభ్యర్థులు ఉదయం 10గంటల నుంచి జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

అర్హులందరికీ గృహాలు

చాగల్లు : మండలంలోని మార్కొండపాడు, దారవరం, చంద్రవరం గ్రామాల్లో గురువారం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఏఈ వై సత్యనారాయణ మాట్లాడుతూ సొంత గృహాలు లేని అర్హులకు ప్రభు త్వం పక్కా గృహాలు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.మెరికమ్మ, ఏవో కే.ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

'పారిశుధ్య మెరుగుదలకు చర్యలు'

పెరవలి : పారిశుధ్య మెరుగుదలపై ప్రతీ ఒక్కరూ దృష్టి సారించాలని ఎన్‌ఆర్ ఈజీఎస్ ఫీల్డ్ ఆఫీసర్ రాజేష్ తెలిపారు. పెరవలిలో డంపింగ్‌యార్డు ప్రొసెసింగ్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. 40 అడుగుల వెడల్పు, 50 అడుగుల పొడవుతో 9.30 లక్షలతో యూనిట్ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సలాది శ్రీహరి,బొడ్డు రామాంజనేయులు,షేక్ మీరావల్లి, ఎం.రాం బాబు, ఎ. కృష్ణారావు, టి. మావుళ్ళు పాల్గొన్నారు.

రేపటి నుంచి రుణాలకు ఇంటర్వ్యూలు

నిడదవోలు : నిడదవోలు మునిసిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,కాపు, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్ రుణాలకు 19 నుంచి 30వ తేదీ వరకూ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మునిసిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు. నిడద వోలు మునిసిపాలిటీలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. దరఖాస్తుదారులంతా సంబంధిత పత్రాలతో నిడదవోలు మునిసిపాలిటీలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. సకాలంలో హాజరు కాకపోతే అనర్హులుగా ప్రకటిస్తామన్నారు. అభ్యర్థులు గమనించాలని సూచించారు. రుణాలు మంజూ రైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ఇదేం దా'రుణం'



గురువారం ఉదయం నుంచి మండల కార్యాలయం వద్ద ఉన్న రుణలబ్ధిదారుల క్యూ... నిలబడలేక కూర్చుండిపోయిన మహిళా లబ్ధిదారులు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : బయోమెట్రిక్ హాజరు ఉంటేనే రుణం పొందేందుకు అర్హులు అంటూ ప్రభుత్వం నిబంధనలు విధించింది. బయోమెట్రిక్ వేసేందుకు యాప్ పనిచేయకపోవడంతో రుణ దరఖాస్తుదారులకు చుక్కలు కనిపించాయి.రుణం పొందేందుకు బయోమెట్రిక్ హాజరే మొదటి ప్రామాణికం.ఈ మేరకు రుణ లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు బ్యాంక్‌ల వారీగా నూతన యాప్ ఏర్పాటు చేశాయి. యాప్‌లో బయోమెట్రిక్ వేస్తేనే రుణాలకు అర్హులు. అయితే యాప్ సక్రమంగా పనిచేయకపోవడంతో రుణ దరఖాస్తుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.. మండలంలో 16వ తేదీ నుంచి ఇంటర్వ్యూలు ప్రారంభించారు. యాప్ డౌన్‌లోడ్ కాకపోవడంతో బుధవారం లిఖిత పూర్వక హాజరువేసి ఇంటర్వ్యూలు నిర్వహించారు. గురువారం యాప్ నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిం చేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు.ఇంటర్వ్యూలు ప్రారంభించేందుకు యాప్‌ను పరిశీలించగా అందులో గురువారం నిర్వహించతలపెట్టిన డీసీసీబి బ్యాంక్ అనుసంధానం కాకపోవడంతో అధికారులు వేచిచూశారు.మధ్యాహ్నం 12 గంటలైనా ఇంటర్వ్యూలు ప్రారంభం కాలేదు.ఎట్టకేలకు ఇంటర్వ్యూలు ప్రారంభించి లికిత పూర్వక హాజరుతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 120 యూనిట్లకు 436 మంది దరఖాస్తు చేసుకోగా 250 మంది మాత్రమే హాజరయ్యారు.

పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు

ఉండ్రాజవరం : ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. మండలంలోని 16 మంది ఎన్‌ఎఫ్‌బీఎఫ్ లబ్ధిదారులకు ఆర్థిక సహాయ మంజూరు పత్రాలను గురువారం అందజేసి మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుటుంబ యజమానిని కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. వీటిని సద్వినియోగించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఉండ్రాజవరంలో 9, పాలంగిలో 3, కాల్దరిలో ఇద్దరు, తాడిపర్రు, మోర్త గ్రామాల్లో ఒక్కొక్కరికి ఆర్థిక సహాయం మంజూరైనట్టు తెలిపారు.



వేలివెన్నులో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు



దళిత జేఏసీ సమావేశంలో ప్రసంగిస్తున్న జువ్వల రాంబాబు

దళితులకు క్షమాపణ చెప్పాలి

నిడదవోలు : మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలని దళిత జేఏసీ కన్వీనర్ జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. నిడదవోలు పట్టణంలో గురువారం దళిత ప్రజా సంఘాల జేఏసీ సమావేశంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇకనైనా దళితులకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎం.సురేష్, దళిత సేన అధ్యక్షుడు అంబటి భాస్కరరావు, దళిత జేఏసీ కన్వీనర్ జువ్వల రాంబాబు , కె.వసంతరాజ్, పెనుమాక డేవిడ్‌రాజు, మోర్త సునీల్, గెల్లా రాజు,కొడమంచిలి రవికుమార్, గెడ్డం రవీంద్ర పాల్గొన్నారు.

డాక్ సేవకుల దేశవ్యాప్త సమ్మె

నిడదవోలు : పోరాటాలతోనే డిమాండ్ల సాధన సాధ్యమని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జువ్వల రాంబాబు అన్నారు. నిడదవోలు పట్టణం రాయిపేటలో ఉన్న పోస్టాఫీసు వద్ద గురువారం గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సమ్మె చేశారు. ఎన్నో ఏళ్ళగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్త సమ్మె చేస్తున్నామన్నారు.సమ్మె శిబిరాన్ని జువ్వల రాంబాబు సందర్శించి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కె.హనుమంతరావు,జి.ఆమరాజు, నీలయ్య, బివి కుమార్, విష్ణు,కృష్ణారావు, గంగరాజు,సుబ్బారావు పాల్గొన్నారు.



సమ్మె చేస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌లు

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతం

నిడదవోలు : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ దేవాలయంలో శుక్రవారం ఉదయం సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో పాతూరి లోకేశ్వరి గురువారం తెలిపారు.ముత్తయిదువులంతా ఈ సామూహిక వరలక్ష్మి వ్రతాలకు హాజరై పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.



బహుమతులు అందిస్తున్న రోటరీ అధ్యక్షుడు నాగేంద్రప్రసాద్

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

నిడదవోలు : విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తూ సృజనాత్మకతను వెలికితీసేందుకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇంట్రాక్ట్ క్లబ్‌ల ద్వారా విద్యార్థులు సేవలందిస్తున్నారని రోటరీ క్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్రప్రసాద్ అన్నారు. నిడదవోలు పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ఇంట్రాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్ర ప్రసాద్ మాట్లాడారు. విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించేందుకు రోటరీ క్లబ్ ఇంట్రాక్ట్‌క్లబ్‌ల ద్వారా కృషి చేస్తుందన్నారు. చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంట్రాక్ట్ క్లబ్ అధ్యక్షుడు జేమ్స్, కార్యదర్శి గౌతమి, గిద్దా వేణుబాబు, జవ్వాది పృధ్వీరాజ్, గోపిరెడ్డి శ్రీనివాస్, గాజుల రంగారావు, పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

గురు బోధ



విద్యార్థులను టీచర్లు తీర్చిదిద్దాలి

వి.హైమావతి, ఎంఈవో, పెరవలి

"విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ ఉండాలి. అటువంటి ఉపాధ్యాయుడినే విద్యార్థులు కూడా ఇష్టపడతారు. ఎప్పుడైతే మనకు శ్రద్ధ ఉంటుందో.. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలనే తపన పెరిగిపోతోంది. నేటి విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదగాలంటే ఉపాధ్యాయులు వారికి చెప్పే నీతి వ్యాఖ్యాలే కారణం. ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విద్యార్థుల మనసును హత్తుకుంటాయి. ఉపాధ్యాయుల ప్రవర్తన కూడా విద్యార్థులపై పడుతుంది."

● పెరవలి

ఎంఆర్ టీకా వేయించండి

నిడదవోలు : చిన్నారులందరికీ ఎంఆర్ టీకా వేయించాలని వైద్య సిబ్బంది గురువారం సూచించారు. 15 ఏళ్ళలోపు వారందరికీ టీకాలు వేయించవచ్చునని తెలిపారు.దీని వల్ల రెండు వ్యాధులు దూరమవుతాయని పేర్కొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎంఆర్ టీకా వేశారు. పాఠశాలల్లోనూ టీకాలు వేశారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 9493448995
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	లై
గణపతి	నేనేరాజు నేనే మంత్రి
రాధాకృష్ణ	జయజానకీ నాయక

ఇలా వదిలేశారేంటి సార్!



ప్రమాదమైనా పట్టించుకునే వారే లేరు.. కనీసం తొలగిద్దామని అనుకున్నవారు లేరు.. ప్రతీ రోజూ చూస్తూనే ఉంటారు.. అటు ఉపాధ్యాయులు స్పందించరు.. ఇటు స్కూలు యాజమాన్య కమిటీ సభ్యులు కన్నెత్తి చూడరు.. ఇది పెరవలి మండలం ముక్కామల ప్రభుత్వ పాఠశాల వద్ద విద్యార్థులు ఆడుకునే జారుడుబల్ల.. ఏనాడో ఇలా శిథిలావస్థకు చేరింది.. రోజు రోజుకు తుప్పు పట్టిపోతోంది. అయినా విద్యార్థులు ఆ జారుడు బల్లను వదలడం లేదు. దీంతో ఏ సమయంలో ఏం ప్రమాదం జరుగుతుందోనని స్థానికులంతా భయపడుతున్నారు. అయితే పాఠశాలలో మాత్రం ఎటువంటి భయం లేకుండా వదిలేశారు. అసలే వర్షాకాలం కావడంతో మరింత తుప్పపట్టిపోయే ప్రమాదం ఉంది. ఇకనైనా అధికారులు స్పందించి తుప్పు పట్టి విరిగిపోయిన ఆ జారుడు బల్లను శాశ్వతంగా తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

- పెరవలి



గురుబోధ



చిన్నతనం నుంచే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

సీహెచ్ఎల్ ప్రభాకరరావు
ఎంఈవో, మొగల్తూరు

‘ విద్యార్థులు ప్రాథమిక విద్యాస్థాయి నుంచి తమ లక్ష్యాన్ని ఎంచుకునేలా తల్లిదండ్రులు ప్రయత్నించాలి. ఇష్టపడి చదివేలా ప్రోత్సహించాలి. ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తున్నందున తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద చదివించి తమ వంతు సహకారం అందిస్తే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారు. ’

● మొగల్తూరు

24 గ్రామాల్లో గృహ లబ్ధిదారుల సర్వే పూర్తి

నరసాపురం టౌన్ : మండలంలో 5500 మందికి సొంత గృహాలు లేవని పల్స్ సర్వేలో స్పష్టమయిందని ఎంపీడీవో కన్నమనాయడు అన్నారు. గురువారం బియ్యపుతిప్ప, చామకూరిపాలెం, తూర్పుతాళ్ళు, పీఎంలంక, పసలదీవి తదితర గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన వినతుల్ని స్వీకరించారు. ఏడు వేలు వరకు ఇళ్లు లేవని దరఖాస్తు చేసుకున్నారన్నారు. అయితే వీటిలో 1500 మంది దరఖాస్తుల వివరాలను సక్రమంగా లేవన్నారు. లబ్ధిదారుల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి ఆన్‌లైన్ చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యనారాయణ రెడ్డి, హౌసింగ్ ఏఈ భాషా, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

హాలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	జయ జానకీ నాయక
శ్రీదేవి జానకి మినీ	నేనే రాజు నేనే మంత్రి

శ్రద్ధ చూపండీ..

◆ యర్రమిల్లి నూతన భవన నిర్మాణ పనులపై అధికారుల నిర్లక్ష్యం
◆ ఇంకా ప్రణాళిక దశలో పనులు ◆ రోడ్డున పడ్డ వ్యాపారులు



కూల్చి వేసిన యర్రమిల్లి కాంప్లెక్స్ భవన స్థలం

నరసాపురం : యర్రమిల్లి కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులపై నీలినీడలు అలుముకున్నాయి. శిథిలావస్థకు చేరిన ఈ కాంప్లెక్స్‌ను ఇటీవల తొలగించారు. దీంతో దశాబ్దాలుగా కాంప్లెక్స్‌లో దుకాణాలు నడుపుకుంటున్న వ్యాపారులు రోడ్డున పడ్డారు. ప్రస్తుతం కూల్చి వేసిన స్థలంలోనే కొందరు వ్యాపారులు తాత్కాలికంగా టెంట్‌లు వేసుకుని దుకాణాలు నడుపుకుంటున్నారు. పురపాలక సంఘం మాత్రం భవన నిర్మాణ పనుల్లో మాత్రం శ్రద్ధ చూపడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. కూల్చివేతకు ముందు ఏడాది కాలంలో కొత్త భవనాన్ని నిర్మిస్తామని వ్యాపారులకు హామీ ఇచ్చారు. దీంతో వ్యాపారస్తులు ఖాళీ చేశారు. మొత్తం 13 మంది వ్యాపారులు కాంప్లెక్స్‌లో షాపులు నిర్వహించుకుంటున్నారు. కొందరు ఐదు నెలలు కిందటే ఖాళీ చేస్తే, మరి కొందరు రెండు నెలల కిందట ఖాళీ చేశారు. భవనాన్ని కూల్చివేసి నెల రోజులు గడిచింది. ఇంతవరకు కొత్త డిజైన్ కార్యరూపం దాల్చలేదు. ఇంకా ప్రణాళిక దశలోనే ఉంది. ఇది పూర్తయి ఈఎన్‌సీ (ఇంజనీర్ ఇన్ చీఫ్) ఆమోదం పొందాల్సి ఉంది. ఈ తతంగం పూర్తికావడానికి ఇంకా మూడు నుంచి ఐదు నెలలు సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటు పాలకులు కూడా ఈ భవన నిర్మాణంపై శ్రద్ధ చూపడం లేదన్న ఆవేదన వ్యాపారుల్లో వ్యక్తమవుతోంది.



త్వరితగతిన పనులు చేపట్టాలి

ఎం. కృష్ణంస్వామినాయుడు
వ్యాపారి

త్వరితగతిన కాంప్లెక్స్ నిర్మించి ఇస్తారన్న నమ్మకంతో వ్యాపారులు దుకాణాలు ఖాళీ చేశారు. అయితే ఇంకా ప్లానింగ్ కూడా కాకపోవడంతో చాలా మంది తాత్కాలికంగా టెంట్‌లు వేసుకుని షాపులు నిర్వహించుకుంటున్నారు. ఇపక్షైటికైనా మునిసిపాలిటీ వారు త్వరితగతిన పనులు చేపట్టి వ్యాపారులను ఆదుకోవాలి.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారథులే పాత్రికేయులు

◆ ఎమ్మెల్యే మాధవనాయుడు ◆ ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వసంత వేడుకలు

నరసాపురం : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులే పాత్రికేయులని ఎమ్మెల్యే మాధవనాయుడు అన్నారు. గురువారం ఏపీయూడబ్ల్యూజే 60వ వసంత వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఏపీయూడబ్ల్యూజే జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆనాడు పత్రికలే కీలకపాత్ర పోషించాయన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి, ప్రజా సమస్యల్ని వెలికితీయడంతో మీడియా సమర్థవంతంగా పని చేస్తున్నాయన్నారు. ఒక సంఘం 60 వసంతాలు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. వైఎన్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు మాటాడుతూ సమర్థవంతంగా పని చేసే సంఘాలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందనడానికి ఈ 60 వసంతాలే నిదర్శనమన్నారు.

సీనియర్ పాత్రికేయులకు సన్మానం... సీనియర్ పాత్రికేయులు తిరుమాని నాగమల్లేశ్వరరావును ఎమ్మెల్యే మాధవనాయుడు, చినమిల్లి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాయుడు శ్రీరాములు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పండా త్రినాథ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు మారుతీనాయుడు, సభ్యులు రంగా, ఇజ్రాయిల్, మురళి, వెంకటేశ్వరావు, నీలకంఠం, శ్రీనివాసు, పోలిశెట్టి నాయుడు, సురేష్, రాంబాబు, భగవాన్, బాబి, సతీష్, కృష్ణానందం, జీవన్, జెమిని రాంబాబు, సందీప్, ప్రభాకర్, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్టు నాగమల్లేశ్వరావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే బండారు

మంత్రి ఆదినారాయణరెడ్డిని కేబినెట్ నుంచి తొలగించాలి

దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి : దళిత సంఘ నేతల డిమాండ్



మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత సంఘ నాయకులు

నరసాపురం టౌన్ : దళితులను తక్కువ చేస్తూ మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిను తక్షణం మంత్రివర్గం నుంచి తొలగించాలంటూ గురువారం దళిత సంఘాలు ఆందోళనకు దిగాయి. నంద్యాల ఉప ఎన్నికల్లో మంత్రి చేసిన వ్యాఖ్యలపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం, రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు వర్ధనపు ప్రసాద్, జాన్ కెనడీ, నక్కా అనందబాబు, గొల్ల విజయబాబు, విజయకుమార్, దొండపాటి స్వాములు, వంగలపూడి యేషయ్య మాట్లాడుతూ మంత్రిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు సోడదాసి శ్రీధర్, రేవు ప్రభుదాసు, వట్టిప్రోలు సతీష్, ముసూడి రత్నం, కత్తుల శ్యామ్, బుడిత దిలీప్, సీపీఎం నాయకులు కవురు పెద్దిరాజు, ఎం.త్రిమూర్తులు, పి.పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నరసాపురం టౌన్ : పట్టణంలోని టేలర్ హైస్కూల్లో 1988-99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా వలంధర్‌రేవులోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ప్రస్తుతం స్కూల్లో చదువుతున్న విద్యార్థుల కోసం పాఠశాలకు రూ. 12 వేలు విలువైన ఎల్‌సీడీ ప్రాజెక్టు, కుర్చీలను బహూకరించారు. పూర్వ విద్యార్థులు చదువుకున్న స్కూలుకు సాయం చేయడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రౌతుల రామ్మోహన్, ఉదయభాస్కర్, బ్రహ్మాజి, రమేష్, పిల్లా శ్రీనివాసు, సునీల్, జయపాల్, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

నేడు పీఎంలంకలో శంకుస్థాపన

నరసాపురం రూరల్ : పీఎంలంక, తూర్పుతాళ్లు గ్రామాల్లో రహదారుల అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే మాధవనాయుడు శంకుస్థాపన చేస్తారని టీడీపీ నాయకుడు వాతాడి ఉమా తెలిపారు. పంచాయతీరాజ్ నిధులు రూ. 5 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

నరసాపురం టౌన్ : పట్టణంలో కొత్తగా మంజూరైన పింఛన్లను శుక్రవారం ఎమ్మెల్యే మాధవనాయుడు చేతుల మీదుగా అందిస్తున్నట్టు కమిషనర్ రమణ తెలిపారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో లబ్ధిదారులకు అందిస్తామన్నారు.



చిన్నారులకు కంచాలు పంపిణీ చేస్తున్న చిరు అభిమానులు

వేములదీవిలో చిరు జన్మదిన వేడుకలు

నరసాపురం రూరల్ : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా గురువారం వేములదీవి గ్రామంలో చిరు, పవన్ అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల చిరు పవన్ యూత్ అధ్యక్షుడు కె.నాగశ్రీను ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్‌వాడీ పిల్లలకు కంచాలు, గ్లాసులు, స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చిరంజీవి రాష్ట్ర సంఘం నాయకులు కోపల్లి శ్రీను, దివి సత్యన్, చెన్నంశెట్టి నాగు, గునిశెట్టి శ్రీనివాస్, కూనపరెడ్డి రామకృష్ణ, ఆకన చంద్రశేఖర్, పులపర్తి రుద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కాపులకిచ్చిన హామీని అమలు చేయాలి

నరసాపురం టౌన్ : ప్రభుత్వం ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన హామీని తక్షణం అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. గురువారం పట్టణంలోని 13వ వార్డు సీనియర్ నాయకులు గాదిరెడ్డి వనమయ్య నివాసంలో పార్టీ సమావేశం నిర్వహించారు. కాపులను బీసీ జాబితాలో చేరుస్తామని మోసపూరితమైన హామీ ఇచ్చిందన్నారు. దీనిపై కాపు నేతలు ఉద్యమాలు చేస్తుంటే పోలీసుల జులంతో నిలుపుదల చేయడం దారుణమన్నారు. చీర్ల రామచంద్రరావు, మిరియాల వెంకటేశ్వరావు, పెదకాపు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
పాలకొల్లు టౌన్



గురు బోధ



విద్యార్థికి మంచి నడవడికను నేర్పేది గురువే

వి.వి. చిరంజీవి శర్మ,
రిటైర్డు ఉపాధ్యాయుడు, పాలకొల్లు

" విద్యార్థి స్థాయిని బట్టి అతనిలో అవగాహన శక్తిని పెంపొందించే వ్యక్తి గురువే. విద్యార్థి ఆసక్తిని గుర్తించి ఆ రంగంలో అతనిని నిష్టాతునిగా చేయగలిగే శక్తి ఒక్క గురువుకే ఉంది. విద్యార్థికి మంచి నడవడికను నేర్పేది గురువే. గురువు చెప్పే పాఠాలను ఇతర అంశాలను శ్రద్ధగా వింటే విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. ప్రతిరోజూ పాఠశాలలో చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అందులోని సందేహాలను టీచర్‌ను అడిగి నివృత్తి చేసుకోవాలి. ప్రతి విద్యార్థి గురువు పట్ల భక్తి, ప్రేమ, అభిమానం కలిగి ఉండాలి. మాజీ రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాంలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. "

● పాలకొల్లు రూరల్

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు	: 99854 11548
పాలకొల్లు అర్బన్	: 97053 46813
పాలకొల్లు టౌన్	: 9966374187
పాలకొల్లు రూరల్	: 92485 25459
యలమంచిలి	: 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	ఏజెంట్ భైరవ
శ్రీనివాస మినీ	గ్రీన్ కార్డు
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	ఆనందో బ్రహ్మ
దాసరి మినీ	దువ్వాడ జగన్నాథం
మారుతి	నిన్ను కోరి

బాడవ.. సమస్యల వెల్లువ!



తాగేందుకు ఉపయోగంగా లేని బాడవ చెరువు

వానాకాలంలోనూ తాగునీటి వెతలు
రెండురోజులకొకసారే తాగునీరు
బస్సు, రోడ్డు సౌకర్యానికి దూరం

యలమంచిలి: బాడవ గ్రామానికి బస్సు, రోడ్డు సౌకర్యాలు లేవని కనీసం దాహం వేస్తే గుక్కెడు నీళ్లు తాగి ప్రాణం నిలబెట్టుకుందామంటే అది కూడా కరువేనని గ్రామస్తులు వాపోతున్నారు. మండల శివారు గ్రామమైన బాడవలో చెరువు నిండా నీరుందని, అయితే తాగడానికి మాత్రం అందడం లేదని ఆ గ్రామ వాసులు గగ్గోలు పెడుతున్నారు. రెండు రోజులకొకసారి మాత్రమే నీరు అందిస్తున్నారని అవి తమ అవసరాలకు ఏ మాత్రం సరిపోవడం లేదని పలువురు మహిళలు వాపోతున్నారు. గ్రామంలో సుమారు 500 కుటుంబాల వరకు ఉంటాయి. వర్షాకాలంలోనే తాగునీరు అందించలేకపోతే ఇక వేసవిలో తమ పరిస్థితి మరీ దారుణమని అంటున్నారు. దూర ప్రాంతం నుంచి తాగేందుకు నీళ్ళు తెచ్చుకోవాలంటే కనీసం 10 కిలోమీటర్లు వెళ్ళాల్సిందేనని, అది కూడా రూ. 20లు చెల్లించి తెచ్చుకోవాల్సిందేనని పలువురు వాపోతున్నారు. చెరువులో పేరుకుపోయిన తామరాకులును తొలగించి, చెరువును శుద్ధిచేసి, ఫిల్టర్‌బెడ్‌ల సంఖ్య పెంచి, పాడైపోయిన పైపులైన్లు, మోటార్లు రిపేరు చేయించి ఉదయం, సాయంత్రం నీళ్ళు అందిస్తే బాగుటుంటదని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



తాగునీరు రెండేసి రోజులకే..

కుళాయిల ద్వారా తాగునీరు కేవలం రెండు రోజులకొకసారి మాత్రమే వస్తుంది. వచ్చిన కొద్దిపాటి నీళ్ళు త్రాగడానికి సరిపోవడం లేదు. ఇక వంటలు, వాడునీటికి ఇబ్బందులు తప్పడంలేదు. చెరువును శుభ్రం చేయించి ప్రతి రోజూ నీళ్ళు సరఫరా చేయాలి.

-ఇంటి నాగమణి, గృహిణి, బాడవ

స్వచ్ఛమైన తాగునీరందించేందుకు చర్యలు



గ్రామ ప్రజలకు తాగునీరు ఇబ్బంది లేకుండా చూడటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. త్వరలో చెరువును శుద్ధిచేయించి, చెరువు చుట్టూ కంచె ఏర్పాటుకు చర్యలు తీసుకుని శుద్ధిచేసిన నీటిని ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

-రాయి రాధ, సర్పంచ్, బాడవ

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ విప్ అంగర రామ్మోహన్



బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఆటోను లబ్ధిదారుకి అందిస్తున్న ప్రభుత్వ విప్ అంగర రామమోహన్

పాలకొల్లు అర్బన్: బీసీ కార్పొరేషన్ ద్వారా బలహీన వర్గాలకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ అంగర రామోహన్ అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఆటోను లబ్ధిదారుకు విప్ అంగర రామమోహన్ గురువారం ఎల్ఆర్‌పేటలో తన నివాసం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా అంగర మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం రూ. 650 కోట్ల రూపాయల రుణాలను నిరుద్యోగులైన బీసీ వర్గాల యువతకు అందజేస్తోందన్నారు. పథకంలో మంజూరైన ఆటోకు లక్ష రూపాయలు సబ్సిడీగా ప్రభుత్వం అందిస్తుండగా, మరో లక్ష రూపాయలు బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం కల్పిస్తోందన్నారు. అంతేకాక బీసీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో కాపవరం సర్పంచ్ అంగర అనిత తదితరులు ఉన్నారు.



మందు తయారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎలుకల నివారణపై అవగాహన

పాలకొల్లు రూరల్: సార్వాలో అధిక దిగుబడులు సాధించేందుకు ఎలుకల నివారణ ప్రధానమైనదని మండల వ్యవసాయాధికారిణి ఇ సుజాత రైతులకు సూచించారు. ఎస్. చిక్కాలలో సామూహిక ఎలుకల నిర్మూలనపై క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమంలో ఎంపీటీసీ నాగమణి అధ్యక్షతన జరిగింది. సుజాత మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ నుంచి జరిగే సామూహిక ఎలుక నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఏడీఏ ఎల్‌బీవీ సత్యనారాయణ మాట్లాడుతూ 27 గ్రామాలకు గాను 45.6 కిలోల ఎలుకల మందు వచ్చిందని దీనిని రైతులకు పంపిణీ చేస్తామని తెలిపారు. మార్టేరు వ్యవసాయ క్షేత్రం శాస్త్రవేత్త నామాల శ్రీనివాసు ఎలుకలు కలిగించే నష్టంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం బ్రొమోడయోలిన్ మందును నూకలతో కలిపే విధానాన్ని రైతులకు చూపించారు. అగ్రికల్చరల్ టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుణ్ణం నాగబాబు

దళితులపై ప్రభుత్వానికి గౌరవం లేదు

నియోజక వర్గ వైసీపీ కన్వీనర్ నాగబాబు

పాలకొల్లు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వానికి దళితులంటే గౌరవం లేదని పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ గుణ్ణం నాగబాబు ఆరోపించారు. తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి ఆదినారాయణ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం రోజున చేసిన వ్యాఖ్యలు దళితులను మానసిక వేదనకు గురిచేసాయని, తక్షణం మంత్రి బహిరంగంగా దళితులకు క్షమాపణ చెప్పాలని, లేకుంటే సీఎం చంద్రబాబు నాయుడు ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెల్లెం ఆనందప్రకాశ్ వైసీపీ నాయకులు కర్ని జోగయ్య (మాస్టారు), ఇమ్మానియేలు, ఖండవల్లి వాసు, విప్పర్తి ప్రభాకరరావు, ఆర్. నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

ఎంఆర్ వ్యాక్సిన్లు పంపిణీ

పాలకొల్లు అర్బన్: స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 316 మంది చిన్నారులకు రుబెల్లా, తట్టు (ఎంఆర్) వ్యాక్సిన్లు వేయించారు. స్థానిక చిన్నగోపురం వీధిలోని అపోలో పబ్లిక్ స్కూలు, శంభుని పేటలోని డీఎన్ఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలోను లయన్స్ క్లబ్, ప్రభుత్వం సంయుక్తంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను లయన్స్ అధ్యక్షుడు డి. రవికుమార్ ప్రారంభించారు. అపోలో స్కూల్లో 66 మంది విద్యార్థులకు, డీఎన్ఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులకు వ్యాక్సిన్లు వేశారు. అనంతరం చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లను అందించారు. కార్యక్రమాల్లో లయన్స్ కార్యవర్గం పాల్గొంది.

ఆర్టిస్ట్స్, పెయింటర్స్ సంఘ అధ్యక్షుడిగా బాలు



తాళ్ళ బాల సుబ్రహ్మణ్యం (బాలు)

పాలకొల్లు అర్బన్: స్థానిక ఆర్టిస్ట్స్ అండ్ పెయింటర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా సీనియర్ పెయింటర్ తాళ్ళ బాల సుబ్రహ్మణ్యం (బాలు) ఎన్నికయ్యారు. స్థానిక సంఘ కార్యాలయంలో గురువారం జరిగిన సంఘ సమావేశానికి సీనియర్ సభ్యుడు పట్నాల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఎన్నికల అధికారులుగా ఎస్ఎస్ మొహిద్దీన్ బాషా, గొల్ల వెంకట నరసింహారావు వ్యవహరించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ సభ్యులందరితో సంప్రదించి పూర్తి స్థాయిలో సంఘ కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తోట సత్యనారాయణ, వల్లూరి రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

బాబాకు ప్రత్యేక పూజలు



దత్తసాయిబాబా

పాలకొల్లు అర్బన్: స్థానిక శంభన్న అగ్రహారంలోని దత్తసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. హారతులు ఇచ్చారు. అర్చకులు శ్రీకంఠం రామానందం పర్యవేక్షణలో భక్తులు బాబా చాలీసా పఠించారు. అలాగే స్థానిక డైలీ మార్కెట్‌లోని బాబా ఆలయంలోనూ, పెద్దసాయిబాబా ఆలయంలోనూ, ఆదిత్య కాలనీలోని బాబా ఆలయంలోనూ ప్రత్యేక పూజలు జరిగాయి. పలుచోట్ల అన్నసమారాధనలు జరిగాయి.

గత లెవెల్‌తో కల్వర్ట్ నిర్మాణం చేపట్టాలి

మొగల్తూరు : జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మొగల్తూరు న్యూచానల్‌ను గత లెవెల్ పాటిస్తూ పైపు కల్వర్ట్ నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు. మొగల్తూరు పంచాయతీ పరిధిలోని ప్రధాన కాలువ నుంచి వచ్చే న్యూచానల్ ఆయకట్టు పరిధిలో పూర్తిగా వెయ్యి ఎకరాలు వరిసాగు ఉందన్నారు. ఇదే చానల్ ప్రారంభంలో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఈ పైపు కల్వర్టు పునఃనిర్మాణాన్ని గతం కంటే ఒక అడుగు ఎత్తులో నిర్మిస్తున్నారని ఫలితంగా నీటి ఎద్దడి ఏర్పడిన సమయంలో న్యూచానల్‌కు నీరందని పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో గురువారం ఇరిగేషన్ అధికారులు స్పందించి నూతన నిర్మాణ లెవెల్‌ను పరిశీలించారు. ఒక అడుగు ఎత్తులో పనులు జరుగుతున్నాయని అధికారులు గుర్తించారు. నూతన నిర్మాణాన్ని తక్షణమే తొలగించి బ్రిటీష్ కాలం నుంచి ఉన్న లెవెల్‌ను పాటిస్తూ పునఃనిర్మాణం చేపట్టాలని రైతుల కోరిక మేరకు ఇరిగేషన్ అధికారుల సూచనలతో గత లెవెల్‌లోనే పునఃనిర్మాణం చేపట్టేందుకు జాతీయ రహదారుల శాఖాధికారులు హామీ ఇచ్చారు. ఇదే చానల్ నీటిని మొగల్తూరు బృహత్తర మంచినీటి ప్రాజెక్టుకు వినియోగిస్తున్నందున అటు రైతులు, మంచినీటి ప్రాజెక్టు అవసరాలను దృష్టిలో పెట్టుకుని అధికారుల హామీ మేరకు నిర్మాణం చేపట్టాలని రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు.


న్యూచానల్‌కు కల్వర్ట్ నిర్మాణం చేస్తున్న కార్మికులు


అభ్యర్థిని ఇంటర్వూ చేస్తున్న అధికారులు

ఇంటర్వ్యూలకు 100 మంది హాజరు

మొగల్తూరు : పేరుపాలెం ఆంధ్రాబ్యాంకు పరిధిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఇంటర్వ్యూలకు 100 మంది హాజరయ్యారని ఎంపీడీవో పి. రమాదేవి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్వయం సోపానం ఉపాధి పథకంలో ఓసీ 40, ఎస్సీ 4, బీసీ 25 మందికి రుణాలందించాల్సి ఉండగా 100 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ఇంటర్వ్యూలో బ్రాంచి మేనేజర్, జూనియర్ అసిస్టెంట్ అందే ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు శాంతి

దాతల సహకారాన్ని సద్వినియోగించుకోవాలి

మొగల్తూరు : విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారతిప్ప ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జక్కంశెట్టి శాంతి సూచించారు. గ్రామానికి చెందిన దొంగ నర్సింహస్వామి పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్, గ్రామర్, జనరల్ నాలెడ్జ్, నోట్ పుస్తకాలు విద్యాసామగ్రిని అందించారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వాటిని హెచ్ఎం విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో బేబి కుమారి, నాగిడి రాంబాబు, కొల్లాటి వెంకట రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎస్. రమేష్‌బాబు

విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

నరసాపురం రూరల్ : విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని కళాశాల కరస్పాండెంట్ ఎస్. రమేష్‌బాబు అన్నారు. స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల నుంచి జరుగుతున్న వర్క్‌షాపు సదస్సులు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాపులు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం వెలికితీయవచ్చన్నారు. ప్రపంచంలో జరుగుతున్న కొత్త విషయాలను తెలుసుకునేందుకు విద్యార్థులు ప్రయత్నించాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సభ్యులు కె. త్రినాథ్, అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌కుమార్, రిసోర్స్‌పర్సన్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ మండల సమావేశం

మొగల్తూరు : మొగల్తూరు మండల టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహిస్తామని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బళ్ళ శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరులోని గుబ్బల నాగరాజు కాంప్లెక్స్‌లో నిర్వహించే మండల స్థాయి సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

దళితులను అవమానించడం మంత్రికి తగదు

పాలకొల్లు అర్బన్: దళితుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం మంత్రి ఆదినారాయణ రెడ్డికి తగదని రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు వేళంగి శ్యామ్ అన్నారు. స్థానిక పెదపేటలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కుల వివక్షను తీసుకు వచ్చిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని మంత్రి వర్గం నుంచి తప్పించాలని, ఈ విధమైన వ్యాఖ్యలు భవిష్యత్‌లో ఎవరూ చేయకుండా చూడాలని సీఎంను కోరారు. సమావేశంలో రాష్ట్ర భూ పోరాట సమితి కన్వీనర్ గెడ్డం చంద్రరావు, జిల్లా చర్మకారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు సనమండ వీరాస్వామి, వసంతవాడ పేతురు ప్రసంగించగా పట్టణానికి చెందిన పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.


చర్మకారుల సంక్షేమ సమితి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు వేళంగి శ్యామ్

మంత్రి ఆదినారాయణరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

ఇటీవల జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో దళితులను కించపరిచేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని దళిత బహుజన ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ కోలాటి పెద్దిరాజు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

అలాగే దళితులను కించపరచిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని ఎస్సీ, ఎస్టీ యునైటెడ్ ఫ్రంట్ నియోజకవర్గ అధ్యక్షుడు బీరా వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎస్. భాస్కరరాజు ఒక ప్రకటనలో కోరారు. దళితులపై ఇటువంటి వ్యాఖ్యలు భవిష్యత్తులో ఎవ్వరూ చేయకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

రెండోరోజుకు చేరిన డాక్ సేవక్‌ల సమ్మె

పాలకొల్లు అర్బన్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డాక్‌సేవక్‌ల కేంద్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక హెడ్‌పోస్టాఫీస్ వద్ద డాక్ సేవక్‌లు చేస్తున్న సమ్మె గురువారం నాటికి రెండో రోజుకు చేరింది. రెండోరోజు సమ్మెలో పాల్గొన్న డాక్ సేవకులను ఉద్దేశించి ఐఎన్‌టీయుసి ప్రధాన కార్యదర్శి విన్నకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని పోస్టాఫీసుల్లో పనిచేస్తున్న దిగువస్థాయి సిబ్బంది అయిన డాక్ సేవక్‌లు ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నా సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. జిడిఎస్‌ల కోసం ఏర్పాటుచేసిన కమీషన్ నివేదికను తక్షణం అమలు చేయాలని లేకుంటే సమ్మెను నిరవధికంగా కొనసాగిస్తామని సంఘ కార్యదర్శి పి. జయంతిరావు హెచ్చరించారు.

పాత్రికేయులు విలువలు కాపాడాలి : విన్నకోట

పాలకొల్లు: సమాజంలో రుగ్మతలను ఎండగట్టేవి పత్రికలు. వాటిలో పనిచేసే పాత్రికేయులు విలువలకు కట్టుబడి పనిచేయాలని నేషనల్ కౌన్సిల్ సభ్యుడు విన్నకోట వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ భవనంలో గురువారం ఏపీయూడబ్ల్యూజే 60వ వార్షికోత్సవం సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో విన్నకోట ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఇంకా సీనియర్ సభ్యుడు కెవిఎస్ నర్సింహరాజు, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి బుడ్డిగ గోపి, సభ్యులు ఎంఎ అప్పలరాజు, తదితరులు ప్రసంగించారు. అనంతరం స్థానిక అంజలి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు అందించారు. కార్యక్రమాల్లో ప్రెస్ క్లబ్ సభ్యులు పీటీ వెంకటేశ్వరరావు, వీరా సత్యం, కె. చిన్ని, పోకల రాము, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


ప్రెస్‌క్లబ్ సమావేశంలో మాట్లాడుతున్న విన్నకోట

నేడు కాంభొట్లపాలెంలో గ్రామదర్శిని

యలమంచిలి: మండలంలో కాంభొట్లపాలెం గ్రామంలో ఈ నెల 18న గ్రామదర్శిని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ స్వామి నాయుడు తెలిపారు. గ్రామంలోని ప్రజలు ఏ సమస్యలైనా లిఖిత పూర్వకంగా తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి కృషిచేస్తానని తహసీల్దార్ వెల్లడించారు.

ఇలపకుర్రులో సాయిబాబాకు పూజలు

యలమంచిలి: మండలంలోని ఇలపకుర్రు శివారు కంబాలవారిపాలెంలో ఉన్న సాయినాథునికి గురువారం పురస్కరించుకుని భక్తులు విశేష పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల భక్తులు పెద్దఎత్తున వచ్చి సాయిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చి మల్లుభట్ల మాచిరాజు ఆశీర్వదించారు. అనంతరం భజనలు, కోలాటం నిర్వహించారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

వీరవాసరం: శ్రావణ శుక్రవారం ను పురస్కరించుకుని వీరవాసరంలోని శ్రీకనకదుర్గాంబ దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఏర్పాటు చేశామని చైర్మన్, కార్యనిర్వాహణ అధికారులు మద్దాల శ్రీరామకృష్ణ (రాంబాబు), నటరాజ షణ్ముగం తెలిపారు. ప్రతీ సంవత్సరం దేవస్థానం తరపున సామూహిక వ్రతాలు నిర్వహణలో భాగంగా వీటిని ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే గ్రామంలో మైకు ద్వారా ప్రచారం చేశారని మహిళలు వ్రతాలలో పాల్గొనటానికి నమోదు చేసుకోవాలని తెలిపారు.

బెల్టు షాపులు నిర్వహిస్తున్న ఐదుగురిపై బైండోవర్ కేసులు నమోదు

జీలుగుమిల్లి : మద్యం అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ తెలిపారు. జీలుగుమిల్లిలో గురువారం పలు గ్రామాల్లో ఎక్సైజ్‌శాఖ సిబ్బంది మద్యం గొలుసుదుకాణాలపై దాడులు చేశారు. మండలంలో ములగలంపల్లి, కామయ్యపాలెం, పి.అంకంపాలెంలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న ఐదుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే ఫోన్ నెంబరు 99632 17059 కు తెలియపరచాలని ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

గురుబోధ



క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి

వేదుల జనార్దనరావు, ఉపాధ్యాయుడు వంకవారిగూడెం

“ క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు భోధనతోపాటు అలవాటు చేయాలి. విద్యార్థులు, గురువులు, పెద్దలు దేశం పట్ల గౌరవ భావం కలిగి ఉండాలి. ఉపాధ్యాయులు విద్యార్థి పరిస్థితిని అర్థం చేసుకుని బోధన ఆసక్తికరంగా ఉండేలా చూడాలి. ఉపాధ్యాయుడు సత్ ప్రవర్తన కలిగి ఉండి, అంకిత భావంతో పనిచేయాలి. విద్యార్థుల్లో నైతిక వికాసానికి, సమాజ అభివృద్ధికి తోడ్పడేలా బోధన చేయాలి. విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతిలోనే ఉంది. ”

● జీలుగుమిల్లి

ఎమ్మెల్యే పరామర్శ

టి.నర్సాపురం : టి.నర్సాపురం మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబసభ్యులను పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. టి.నర్సాపురం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అద్దంకి జగ్గారావు తల్లి శ్రీలక్ష్మి, మరీదు వెంకటనాగేశ్వరరావు తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. బుధవారం రాత్రి గ్రామస్థుడు గంగయ్య మృతి చెందగా వారి కుమారుడు సాదనాల బూసిబాబు, కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వీరాస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

బుట్టాయగూడెం	:9948177877
టి నర్సాపురం	: 9912690499
కొయ్యలగూడెం	: 9948997745
జీలుగుమిల్లి	: 8985603329
పోలవరం	:9491714898

సినిమా గైడ్

పోలవరం :

గంగాభవాని	శమంతకమణి

కొయ్యలగూడెం :

మహాలక్ష్మి	డీజే
రామదుర్గ	మన్యం సూర్యుడు

ప్రజాప్రతినిధులు పనిచేయడం లేదు

ఎమ్మెల్యే శ్రీనివాస్



సీసీరోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

కొయ్యలగూడెం : ప్రజల కోసం పార్టీ పదవులు ఉన్న నాయకులు మాత్రమే పనిచేస్తున్నారు తప్ప ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు పనిచేయడం లేదని ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ అన్నారు. గురువారం సాయంత్రం మార్కెట్ యార్డులో పోలవరం నియోజకవర్గ టీడీపీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవలు అందించడంలో వెనుకబడి ఉన్నారని, ప్రజల సంక్షేమం కోసం ఇకనుంచైనా పనిచేయాలని హితవు పలికారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కష్టపడుతున్నారని, రోజుకు 20 గంటలు ఆయన శ్రమిస్తున్నారని అన్నారు. వైసీపీలో ఉన్న నాయకులకు నిబద్ధత లేదని, శాడిజంతో మాట్లాడుతున్నారని అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో జగన్ చేస్తున్న వ్యాఖ్యలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఈనెల 22 వ తేదీన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం, నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం కొయ్యలగూడెం మండలంలో నిర్వ హిస్తున్నామన్నారు. నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ చింతల వెంకటరమణ, ఏఎంసీ ఛైర్మన్ పారేపల్లి రామారావు, టి.నర్సాపురం ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, బుట్టాయిగూడెం మండల టీడీపీ ప్రెసిడెంట్ ఎం. సోంబాబు, కుక్కునూరు టీడీపీ అధ్యక్షుడు గంగరాజు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ నందిన సతీష్, పోలవరం జడ్పీటీసీ పుణ్యం సుభాషిణి, కొయ్యలగూడెం మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, పోలవరం టీడీపీ అధ్యక్షుడు పాపోలు రత్తయ్య, పాలడుగుల కోటేశ్వరరావు, రాచూరి మదన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీకి ఎన్నికైన సభ్యులకు అభినందన

జిల్లా టీడీపీ కమిటీలో నియోజకవర్గం నుంచి పదవులు దక్కిన వారికి ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ సన్మానించారు. ప్రతీ ఒక్కరికి శాలువా కప్పి పూలదండలు వేశారు. నియోజకవర్గం నుంచి 27 మందికి జిల్లా కమిటీలో స్థానం దక్కిందని ఆయన తెలిపారు.

గ్రామాభివృద్ధే టీడీపీ ధ్యేయం

గ్రామంలో ఉన్న మట్టి రోడ్లన్ని సీసీరోడ్లుగా మారుస్తున్నామని ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ అన్నారు. అంకాలగూడెం గ్రామంలో శివాలయంకు వెళ్లే రహదారికి రూ.4 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు, అంకాలగూడెం ప్రధాన సెంటర్‌లో రూ.10 లక్షలతో చేపట్టే కల్వర్టు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు లేక ప్రజలు బురద రోడ్లపై ప్రయాణిస్తున్నారని, ఇక నుంచి ప్రజలకు అటువంటి దుస్థితి లేకుండా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరస్తున్నామని తెలిపారు. అంకా లగూడెం గ్రామాభివృద్ధికి మరింత సహకారం అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పారేపల్లి రామారావు, జడ్పీ వైస్ ఛైర్మన్ చింతల వెంకటరమణ, సర్పంచ్ శుక్లబోయిన శ్రీను, ఎంపీటీసీ కూనపం రాజారత్నం, రాచూరి లక్ష్మి, మండల కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా సత్తిబాబు, టీడీపీ నాయకులు ముప్పనా పల్లి వెంకటేశ్వరరావు, రాచూరి మదన్, గంటా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్నపువారిగూడెంలో టీడీపీలోకి చేరిన వారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

టీడీపీలో చేరిక

టి.నర్సాపురం : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథ కాలకు ఆకర్షితులై టీడీపీలో చేరడానికి నాయకులు ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ తెలిపారు. మధ్యాహ్నపువారిగూడెంలో గురువారం ఎస్సీ కాలనీకి చెందిన సుమారు 100 మంది ఆయన సమక్షంలో టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తుండగా వాటిని కొందరు అడ్డుకుంటున్నారని అన్నారు. పంచాయతీలో అభివృద్ధి పనులకు అవసరమైన తీర్మానాలను కూడా ఇవ్వడం లేదని విచారం వ్యక్తం చేశారు. సర్పంచ్లు పదవిలో ఉండేది ఆరు నెలలేనని అనంత రం వారు అభివృద్ధి నిరోధకులుగా చరిత్రలో మిగిలిపోతారన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పంచాయతీ భవన నిర్మాణం జరగనివ్వకుండా కొందరు అడ్డుకుంటున్నారన్నారు. ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ అభివృద్ధిని అడ్డుకుంటున్న వారిని లెక్కచేయ వద్దన్నారు. కార్యక్రమంలో పోలవరం ఏఎంసీ ఛైర్మన్ పారేపల్లి రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి, జడ్పీ టీసీ నల్లూరి వెంకటచలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్ సేవక్‌ల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

బుట్టాయగూడెం : అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ (ఏఐజీడీఎస్‌యూ) ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ ఎస్ఎస్ మహదేవయ్య పిలుపు మేరకు బుట్టాయగూడెం సబ్ పోస్టాఫీస్ పరిధిలోని జీడీఎస్ కార్యాలయం ఆవరణలో గురువారం ధర్నా నిర్వ హించారు. తమన్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంపై నినదించారు. ధర్నాలో ఎన్‌సీహెచ్ ప్రవీణ్‌కుమార్, ఎస్ఏఏ బాజీ, ఎస్.బాబురావు, ఎన్. రామకృష్ణ, ఎం.కామేశ్వరావు, ఎస్‌కె.జరీనా, పి.సుధారాణి, గోకుల్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు



ఏటి గట్టుపై కుప్పలు తొలగిస్తున్న దృశ్యం

రివర్ బండ్‌పై జంగిల్ క్లియరెన్స్ పనులు

పోలవరం : అఖండ గోదావరి రివర్ బండ్‌పై జంగిల్ క్లియరెన్స్ పనులను గురువారం చేపట్టారు. ఏబీఆర్‌బీ అధికారుల ఆధ్వర్యంలో పోలవరం నుంచి తాళ్ళపూడి వరకు రూ.10 లక్షలతో కుప్పలు తోలగించే పనులు చేపట్టారు. అలాగే ఏటిగట్టుకు బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో మట్టి వేసి గట్టును పట్టిష్ఠం చేసే పనులు చేస్తున్నామని ఏఈ మణికంఠ తెలిపారు. పోలవరం నుంచి విజ్జేశ్వరం వరకు మొత్తం రూ.30 లక్షలతో పనులు జరుగుతున్నాయన్నారు.

పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించాలి

జీలుగుమిల్లి : జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాటియాకులగూడెం ఐసీడీఎస్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఏంఆర్ వ్యాక్సిన్ శిబిరాలను డబ్ల్యూహెచ్‌వో (ప్రపంచ ఆరోగ్య సంస్థ) పరిశీలకుడు మహ్మద్ అబ్బాస్, డీఐవో (జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి) మోహన్‌కృష్ణ పరిశీలించారు. వ్యాక్సిన్ నిల్వ ఉంచే విధానం, ఏ వయస్సు వారికి ఎంత మోతాదులో వ్యాక్సిన్ ఇస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఐసీడీఎస్ కేంద్రాలకు ఎంఆర్ వ్యాక్సిన్ తరలించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పీహెచ్‌సీలో వ్యాక్సిన్ నిల్వ ఉంచిన తీరును పరిశీలించారు. వ్యాక్సిన్ వేయించారా..? లేదా...? అనే విషయాన్ని చిన్నారుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ చిన్నారులకు ఇవ్వకుండా అశ్రద్ధ చేస్తే కలిగే నష్టాలను తల్లిదండ్రులకు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి కె.ప్రియదర్శిని, సీహెచ్‌వో కె.సత్యంనాయుడు, హెల్త్ సూపర్‌వైజర్ సుభద్ర కుమారి, ఏఎన్‌ఎంలు ఆదిలక్ష్మి, నాగమణి, ఆరోగ్య సిబ్బంది నాగేశ్వరావు, వేణు, కేశవ్, విజయ్, ప్రసాద్, శ్రీను, మోహన్, రాజేశ్ పాల్గొన్నారు.



ఎంఆర్ వ్యాక్సిన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రూ. 92 లక్షలతో మంచినీటి ట్యాంకుల నిర్మాణం

పోలవరం : పోలవరం ఏజెన్సీ గ్రామాల్లో రూ.92 లక్షలతో మంచినీటి ట్యాంకులు నిర్మిస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ తెలిపారు. గెడ్డపల్లి పంచాయతీలోని చిలకలూరు, చీమలూరు, గినెపల్లి, నెర్సప్పకోట, కొత్తపల్లి గ్రామాల్లో నూతనంగా బోర్లు వేసి పైప్ లైన్ల నిర్మాణంతో పాటు మంచినీటి ట్యాంకులు నిర్మించడానికి ఐటీ డీఏ ద్వారా రూ.92 లక్షలు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.



గురు బోధ



సంపాదన కాదు చదువే ముఖ్యం

హేమలత, హెచ్‌ఎం, ఆరవల్లి హైస్కూల్

కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా విద్యార్థులకు పాఠశాలలో విద్యనందించాలి. మనం ఎంత సంపాదిస్తున్నామన్నది ముఖ్యం కాదు.. విద్యార్థులకు ఎంత నేర్పామన్నదే ముఖ్యం. ఆ విధంగా ప్రతీ ఉపాధ్యాయుడు ఆలోచిస్తే ప్రభుత్వ విద్యకు అసలు తిరుగే ఉండదు. ఈ విధానమే నేను అవలంబిస్తా.. అందుకే పోటీలో కూడా మా పాఠశాలలో 319 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక పర్యవేక్షణలో విద్యను బోధించడం జరుగుతుంది. వెనుక బడిన విద్యార్థులపై దృష్టి కేంద్రీకరిస్తాం.

● అత్తిలి

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 11 తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 18న డెలివరీ ఇస్తారు.. ఫోన్‌: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 12,13 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 18న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 12,13 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 18న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	లై
నరేంద్ర	మరకతమణి
మినీ నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
శ్రీచిత్ర	గౌతమ్ నంద
వెంకటేశ్వర	జయ జానకి నాయక
ప్రత్యూష	దర్శకుడు
ప్రత్యూష మినీ	ఫిదా

అత్తిలి :

వెంకట్రామ	శమంతకమణి
కనకదుర్గ	నిన్ను కోరి

మూడు నెలల కిందటి వరకూ తణుకు జాతీయ రహదారిపై బయలుదేరితే ఇంటికి వచ్చే వరకూ గ్యారంటీ ఉండేది కాదు.. ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడేవారు.. ఎందుకంటే నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉండేది.. తాడేపల్లిగూడెం నుంచి తణుకు వరకూ జంక్షన్లు ప్రమాదాలకు నిలయాలుగా ఉండేవి.. అటువంటిది ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి.. పోలీస్ చర్యలు ఫలించాయి.. జాతీయ రహదారిపై ఈ మూడు నెలల్లో కేవలం 9 ప్రమాదాలు జరగడమే ఇందుకు నిదర్శనం..



తణుకు వై జంక్షన్.. సత్ఫలితాలిచ్చిన ఇసుక డబ్బాలు

ప్రమాదాలు పరార్!!

తణుకు : జాతీయ రహదారిపై ప్రమాదాలు సంఖ్య గణనీయంగా తగ్గింది. పోలీస్ చర్యలు ఫలించడంతో ప్రమాదాల తీవ్రత తగ్గింది. సాధారణంగా జాతీయ రహదారిపై ప్రయాణించాలంటే భయం భయంగా ఉండేది. అయితే ఇటీవల జాతీయ రహదారులపై జంక్షన్ల వద్ద వాహనాల వేగానికి కళ్లెం వేశారు. దీంతో ప్రమాదాల తీవ్రత తగ్గింది. గతంలో తణుకు జాతీయ రహదారిపై రోజుకో ప్రమాదం జరుగుతుం డేది. అయితే మే, జూన్, జులై నెలల్లో కేవలం 9 ప్రమాదాలు మాత్రమే జరిగాయి. వాటిలో ఐదుగురు మృతి చెందగా 9 మంది గాయాల పాలయ్యారు. గతంలో ఈ ప్రమాదాలు సంఖ్య చాలా ఎక్కువగా ఉండేది.

జంక్షన్ వచ్చినా.. నో టెన్షన్...

తణుకు పట్టణంలో జాతీయ రహదారి సుమారు 10 కి.మీ ఉంటుంది. ఇందులో ఆరు నుంచి 7 జంక్షన్లు ఉంటాయి. వీటిలో ఉండ్రాజవరం జంక్షన్ అత్యంత ప్రమాదకరమైన జంక్షన్‌గా రాష్ట్రస్థాయిలో పేరుంది.ఈ నేపథ్యంలోనే పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో ప్రమాదాల తీవ్రత తగ్గింది. గత మూడు నెలల్లో ఆ జంక్షన్‌లో ఒక ప్రమాదమూ లేదు. ఇక దువ్వ, తేతలి, షర్మిష్ఠ, వై జంక్షన్, ఎస్‌కెఎస్‌డీ కళాశాల వద్ద ఉన్న జంక్షన్లు ప్రమాదకరంగా ఉండేవి. అయితే అక్కడ కూడా ప్రమాదాల సంఖ్య తగ్గింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకుంటున్నారు..

పోలీసులేం చేశారు..

ఒక్క ఆలోచన ప్రమాదాల తీవ్రతనే తగ్గించి వేసింది. అదెలాగంటే ప్రమాదాల నివారణకు ప్రతీ జంక్షన్‌లోనూ ఇసుకతో నింపిన డ్రమ్ములను ఏర్పాటు చేశారు. దీంతో వాహనాలు ఆయా జంక్షన్ల వద్దకు వచ్చేసరికి ఖచ్చితంగా బ్రేక్‌పై కాలు వేయాల్సిందే. దీంతో వాహనాల వేగం తగ్గుతోంది. ప్రమాదాలు జరగకుండా ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. అంతే కాకుండా ప్రధానంగా కూడళ్లిలో ట్రాఫిక్ సిగ్నల్స్ కూడా ఫలితాలు ఇచ్చాయి. గతంలో వాహనాలు రాకపోకలకు నియంత్రణ లేకుండాపోయేది. ప్రస్తుతం పోలీసుల రక్షణ చర్యల్లో భాగంగా జంక్షన్‌లోని ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. దీంతో ఆయా వాహనాలు ఆగి మళ్లీ వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఆరంభంలో ఇబ్బందికరంగా ఉన్నా కూడా ప్రస్తుతం వాహనదారుల్లో అవగాహన పెరిగింది. దీంతో ఎటువంటి ఇబ్బంది లేకుండా వాహనదారులు కూడా ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నడచుకుంటున్నారు.

ఇసుక డ్రమ్ములే ప్రమాదాలు తగ్గించాయి : రాంబాబు, సీఐ



జంక్షన్లలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన ప్రాంతాల్లో పోలీసులను ఏర్పాటు చేశాం. మిగిలిన చోట్ల ఇసుకతో డ్రమ్ములను రోడ్డుకు అడ్డంగా ఉంచడం వల్ల వాహనాలు వేగ నియంత్రణకు మార్గం సుగమమైంది. దీంతో చాలా ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి. గతంలో రోజూ ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉండేది. అయితే ప్రస్తుతం ప్రమాదాల తీవ్రత తగ్గింది. జాతీయ రహదారిపై ప్రజలు భయం లేకుండా వెళ్లగలుగుతున్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర సభ్యుడు సుబ్బారావు



ఏపీయూడబ్ల్యూజే సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు

తణుకు : జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఏపీయూడబ్ల్యూజె పనిచేస్తుందని సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వానపల్లి సుబ్బారావు అన్నారు. తణుకు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఏపీయుడబ్ల్యూజె 60 వసంతాల వేడుకల సభలో ఆయన మాట్లాడారు. ఆరంభంలో కేవలం 37 మంది సభ్యులతో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నేడు 20 వేల మంది సభ్యులతో దేశంలోనే అతిపెద్ద ఆర్గనైజేషన్‌గా ఉందన్నారు. పత్రికా స్వేచ్ఛ -పరిరక్షణ అనే అంశంపై విద్యావేత్త డాక్టర్ గుబ్బల తమ్మయ్య మాట్లాడారు. భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందన్నారు. పత్రికలు దేశవ్యాప్తంగా వాస్తవ విషయాలను ప్రచురిస్తూ ప్రజాదరణ చూరగొంటున్నాయన్నారు. మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వానపల్లి సుబ్బారావు, విద్యావేత్త డాక్టర్ గుబ్బల తమ్మయ్యను ఘనంగా సత్కరించారు. తొలుత గాంధీ,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఏపీయూడబ్ల్యూజె పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పిర్ల చిన కృష్ణమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి కొడమంచిలి కృష్ణ, ప్రధాన కార్యదర్శి పంజా శివ, బీజేపీ కౌన్సిలర్ రాధాకృష్ణ, మోటుపల్లి శ్రీనివాసరావు, కోసూరి గాంధీ, బండి శ్రీనివాసరావు, టి.ఏడుకొండలు, నాగేశ్వరరావు, వీవీఎల్ నాగరాజు,ఆంజనేయులు,ప్రతాప్, సత్యనారాయణ, ఉదయ భాస్కర్,బడేటి బాబు, నాసరి రాంబాబు, ప్రవీణ్, వీఎన్ మూర్తి, ప్రసన్న,నారాయణరెడ్డి, సతీష్, రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

2,900 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

తణుకు : ప్రభుత్వం అందజేస్తున్న ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్య క్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దుర్గామ హేశ్వరరావు అన్నారు.ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని గురువారం పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ బి.దుర్గా మహేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించారు. కెకెఆర్ గౌతమ్ స్కూలు, బాయ్స్ హైస్కూలు,రూట్స్ స్కూలు, పీపీ యూనిట్‌లో 2 వేల 900 మందికి వ్యాక్సిన్ వేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

ఉపాధి శిక్షణకు దివ్యాంగుల ఎంపిక

తణుకు అర్బన్ : నిరుద్యోగులైన విభిన్న ప్రతిభా వంతులకు ఉపాధి నిమిత్తం శిక్షణ నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జి.రమణ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేసేందుకు ఈ నెల 19న ఏలూరు కార్పొరేషన్ కార్యాలయం, 22న తాడేపల్లిగూడెం,23న కొవ్వూరు, 26న భీమవరం మునిసిపల్ కార్యాలయాల వద్ద ఎంపిక చేస్తారన్నారు. యూత్ ఫర్ జాబ్స్ అనే సంస్థ ఎంపిక చేస్తుందన్నారు. 18 నుంచి 35 సంవత్సరాలు వయసు, 10వ తరగతి చదివిన వారు అర్హులన్నారు.శిక్షణలో ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తామన్నారు.40 శాతం వైకల్యం కలిగిన ధ్రువీకరణపత్రం ఉండాలన్నారు.అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

సర్వే టీమ్‌కు సహకరించండి : కమిషనర్

తణుకు అర్బన్ : ఇంటి యజమానులు తమ ఇళ్లకు సంబంధించిన ఆస్థిపన్ను అసెస్‌మెంట్, డిమాండ్ నోటీసు, ఆధార్ కార్డు, భవన నిర్మాణ అనుమతి ప్లాన్‌లు సిద్ధం చేసుకుని సర్వే టీమ్‌కు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ సాంబశివరావు అన్నారు.ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.పట్టణంలో వనరుల సమీకరణకు సర్వే ప్రారంభించామన్నారు.పట్టణంలోని అన్ని ఇళ్ల వివరాలు సేకరించి జియో మ్యాపింగ్ చేస్తారన్నారు.

బీజేపీ నియోజకవర్గ సమావేశం

తణుకు: బీజేపీ దళిత మోర్చ కమిటీని త్వరలో ప్రకటిస్తామని దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు బూసి బెనర్జి అన్నారు.తణుకు పట్టణ బీజేపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ దళిత మోర్చ అధ్యక్షుడు నందమూరి శ్రీనివాసు. యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లిన రాధాకృష్ణ, పట్టణాధ్యక్షుడు శేషాద్రి శాస్త్రి, ఇరగవరం అధ్యక్షుడు ఎం.రమా సత్యనారాయణ,అత్తిలి మండల అధ్యక్షుడు సోమసుందరరాజు,రాజశేఖర్, బి. రామ్మోహన్ పాల్గొన్నారు.

ఉపాధి సోపాన రుణాలు మంజూరు చేయాలి

అత్తిలి: స్వయం ఉపాధి సోపానం 2017-16 సంవత్సరానికి సంబంధించి రుణాలను ఇప్పటి వరకు మంజూరు చేయకపోవడం దారుణమని వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు ఇడుమూడి ప్రసాద్, బుంగా పద్మారావు అన్నారు. అత్తిలిలో గురువారం మాట్లాడారు. ఎంతో ఆర్భాటంగా గతేడాది స్వయం ఉపాధి సోపానం రుణాలకు లబ్ధిదారులను ఎంపిక చేసి యూనిట్ల స్థాపన మరిచారన్నారు. ఇకనైనా రుణాలను అందించి యూనిట్ల స్థాపనపై దృష్టి సారించాలన్నారు. గతేడాది రుణాలను ఇప్పటి వరకూ మంజూరు చేయకపోవడం దారుణమన్నారు.

ఆసుపత్రి అంటే ఎలా ఉండాలి... ఏ క్షణం రోగులొచ్చినా టక్కున వైద్యం అందించేలా ఉండాలి.. అన్ని సౌకర్యాలతో సిద్ధంగా ఉంచాలి.. మరి ఈ ఆసుపత్రిలో చూశారా.. రోగులు వచ్చిన తరువాత బెడ్‌లు వేస్తారులా ఉంది.. ఎందుకంటే ఈ చిత్రమే అందుకు ఉదాహరణ.. ఇది అత్తిలి మండలం మంచిలి ఆసుపత్రి.. ఈ ఆసుపత్రిలో వైద్యులున్నారు.. నర్సులున్నారు.. అయినా బెడ్‌లు మాత్రం ఇలా వదిలేస్తున్నారు. బెడ్‌లు విషయంలోనే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఇక రోగుల విషయంలో ఎంత జాగ్రత్తగా వ్యవహరిస్తారో ఆలోచించాల్సిందే మరి...

హా..సుపత్రి!


రోగుల వస్తే బెడ్‌లు పరుచుకోవాల్సిందే..


మంచిలి ఆసుపత్రి ఆవరణ

అత్తిలి : పేరుకే ఆసుపత్రి.. చుట్టూ సమస్యలే.. కనీసం ప్రజలకు ఆసుపత్రి ఉందన్న ధైర్యమే ఉండదు.. ఎందుకంటే ఆసుపత్రిలో వైద్య సేవలు అంతంతమాత్రమే.. ఇదీ అత్తిలి మండలంలోని మంచిలి ఆసుపత్రి దుస్థితి.. మంచిలి పీహెచ్‌సీలో కనీస సౌకర్యాల్లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పీహెచ్‌సీ పరిధిలో పది గ్రామాలకు పైగా ప్రజలు వైద్య సేవలు పొందుతుంటారు. అయినా సౌకర్యాల్లేకపోవడంతో వైద్య సేవలకు ఇతర ప్రాంతాలకు తరలి వెళుతున్నారు. పీహెచ్‌సీలో పూర్తిస్థాయి వైద్యాధికారిణి, ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి స్థానికంగా క్వార్టర్స్ లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి వస్తు న్నారు.రాత్రి సమయాల్లో అయితే స్టాఫ్ నర్సులు వైద్యులుగా వ్యవహరించి సేవలందిం చాల్సిన పరిస్థితి. పార్మాసిస్టు లేకపోవడంతో స్టాఫ్ నర్సు మందులు అందిస్తారు. ఇక చినుకు పడిందంటే చాలు ఆసుపత్రి భవనం పైనుంచి నీరు లీకవుతోంది. గతంలో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి స్పందించి ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికి నేటి వరకు నెరవేరలేదు.ఆసుపత్రి ఆవరణలో అపారిశుధ్యం తాండవిస్తోంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి సౌకర్యాలు అందించి ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలందించాలని కోరుతున్నారు.

మంచిలి పీహెచ్‌సీలో కనీస సౌకర్యాలు కరవు

అర్ధరాత్రి అందుబాటులో ఉండని వైద్య సిబ్బంది

శిథిలావస్థలో ఆసుపత్రి భవనం

10 గ్రామాల ప్రజలకు తీరని ఇబ్బందులు

ఆలయ దర్శిని

- **కపర్థీశ్వర స్వామి ఆలయం :** మునిసిపల్ కార్యాలయం పక్కన ఉంది. ప్రతీ సోమవారం శివపార్వతులకు అభిషేకాలు, పూజలు చేస్తారు.
- **కేశవస్వామి దేవస్థానం :** శ్రీ మహాలక్ష్మి సమేత కేశవ స్వామికి నిత్యపూజలు జరుగుతాయి.
- **సిద్ధేశ్వర స్వామి ఆలయం :** సంత మార్కెట్ సమీపంలో శివాలయం. ప్రతీ సోమవారం అభిషేకాలు, పూజలు చేస్తారు.
- **వెంకటేశ్వర స్వామి ఆలయం :** ప్రతీ శనివారం ప్రత్యేక పూజలు , నిత్యం నిత్య పూజలు, భజనలు జరుగుతాయి.
- **శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం :** ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామికి తమలపాకు, గంగసింధూర పూజలు, భజనలు జరుగుతాయి.
- **సూర్యదేవాలయం :** ప్రతీ ఆదివారం స్వామికి అభిషేకాలు ప్రతీ నిత్యం పూజలు జరుగుతాయి.
- **సాయిబాబా ఆలయం :** ప్రతీ గురు వారం ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం భజనలు,నిత్యపూజలు జరుగుతాయి
- **వినాయకుడి ఆలయం :** నిత్యం పూజలు ప్రతీ నెల పూర్ణిమ తదుపరి చవితికి సంకష్ట హర చతుర్థి పూజలు, ప్రతీ సోమవారం సాయంత్రం భజనలు, జరుగుతాయి. ప్రతీ ఏకాదశి రోజున గరికపూజలు జరుగుతాయి.
- **కన్యకా పరమేశ్వరి ఆలయం :** ప్రతీ శుక్రవారం ప్రత్యేక పూజలు , ప్రతీ నిత్యం కుంకుమ పూజలు జరుగుతాయి.
- **శ్రీరామసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం :** శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీ సుబ్రహ్మ ణ్య స్వామి ఆలయంలో ప్రతీ మంగళవారం ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయి.
- **ముత్యాలమ్మ ఆలయం :** నిత్య పూజలు జరుగుతాయి.ప్రతీ శుక్రవారం కుంకుమపూజలు చేస్తారు.
- **నటరాజ స్వామి ఆలయం :** ప్రతీ సోమవారం శివుడికి ప్రత్యేక అభిషేకాలు, నిత్యపూజలు జరుగుతాయి.

యువత ఉపాధికే సోపాన రుణాలు


ఇరగవరంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో

తణుకు : ప్రభుత్వ రుణాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జి.రమణ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు నిర్వహించి మాట్లాడారు. రుణాలు తీసుకున్న యువత తప్పనిసరిగా యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. కొమరవరం గ్రామానికి చెందిన నిరుద్యోగ యువతకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. గ్రామం నుంచి మొత్తం 13 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ కేవీకేకే శర్మ, కె.సురేష్‌కుమార్, జెడ్‌పీటీసీ ఆత్మకూరి బుల్లిదొరరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి సోపాన ఇంటర్వ్యూలు ప్రారంభం

ఇరగవరంలో..

ఇరగవరం : నిరుద్యోగ యువత ఉపాధి సోపాన రుణాలతో ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మండలంలోని కత్తవపాడు, పొదలాడ గ్రామాలకు చెందిన స్వయం ఉపాధి సోపాన అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 45 మంది అభ్యర్థులు హాజరయ్యారు.31 తేదీ వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు విజయ బ్యాంక్ బ్యాంక్ మేనేజర్ వై.అనిల్, వంక సోమచంద్రరావు పాల్గొన్నారు.

మంత్రి దిష్టిబొమ్మ దహనం

ఇరగవరం : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిని కేబినెట్ నుంచి భర్తరఫ్ చేయాలని వైసీపీ నాయకులు బూసి వినీత, కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు.తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం వైసీపీ ఆధ్వర్యంలో మంత్రి ఆదినారాయణ రెడ్డి దిష్టిబొమ్మను దహ నం చేశారు.మంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ద్వారంపూడి సత్యనారాయణరెడ్డి,పాలేశ్వరరావు,శ్రీను, సుబ్బారావు పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్యలకు డీవైఈవోకు వినతి

తణుకు అర్బన్: స్వాతంత్ర్య వేడుకలు జరపకుండా పాఠశాలలకు సెలవులు ప్రకటించిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు చుండూరి శేషాద్రిశాస్త్రి అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో సెలవులు ప్రకటించిన ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం డీవైఈవో అన్నె సత్యజ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు బూసి బెనర్జి, రాజశేఖర్,సుబ్బారావు,రాణి, ఎన్ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేల్పూరు రోడ్డు విస్తరణ ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న చైర్మన్

తణుకు : వేల్పూరు రోడ్డు విస్తరణకు వ్యాపారులు, ప్రజల సహకారం మరువలేనిదని చైర్మన్ పరిమి వెంకన్న బాబు అన్నారు.వేల్పూరు రోడ్డు విస్తరణ పనులను గురు వారం ప్రారంభించి మాట్లాడారు. రోడ్డు విస్తరణ పనులకు రూ. 8 కోట్లు మంజూరైందన్నారు.50 అడుగుల మేర విస్త రణ చేస్తామన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బసవా రామకృష్ణ,వైస్ చైర్మన్ వెంకటరత్నం,కలగర వెంకట కృష్ణ,కీర్తి శివప్రసాద్, దూలం చిట్టిపాప,కమిషనర్ సాంబ శివరావు,టీపీవో ఝాన్సీలక్ష్మి,టీపీఎస్ వెంకయ్య పాల్గొన్నారు.


పార్థివ దేహానికి సెల్యూట్ చేస్తున్న సీఐ చింతా రాంబాబు , ఎస్ఐ రుక్మాంగధరరావు (ఫైల్)

ఎస్ఐ రుక్మాంగధరరావు గుండెపోటుతో మృతి

తణుకు : తణుకు పట్టణ రెండవ ఎస్ఐ రుక్మాంగధరరావు (59) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు.ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. తణుకు పట్టణ పోలీస్ స్టేషన్‌లో రుక్మాంగధరావు హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ పదోన్నతిపై పెరవలి ఏఎస్ఐగా బదిలీపై వెళ్లారు.అక్కడ కొంత కాలం పని చేసిన అనంతరం మళ్లీ తణుకు రెండవ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.ఆయన మృతికి పోలీసులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.పట్టణ ఎస్ఐ రుక్మాం గధరరావు మృతి బాధాకరమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.రుక్మాంగధరరావు మృతి తీరని లోటని సీఐ చింతా రాంబాబు అన్నారు.పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన అంతిమ సంస్కారాన్ని నిర్వహించారు. ఏలూరు నుంచి పది మంది ఆర్మ్‌డ్ పోలీసులు హాజరై గౌరవవందనంగా గాల్లోకి కాల్పులు జరిపారు. కుటుంబ సభ్యులకు పోలీస్ సిబ్బంది సానుభూతి తెలిపారు.



నేడు ప్రధానోపాధ్యాయుల సమావేశం

తాడేపల్లిగూడెంరూరల్ : తాడేపల్లిగూడెం మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించనున్నట్టు ఎంఈవో హనుమ తెలిపారు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో నిర్వహించనున్న నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేద్వారా విద్యార్థుల్లో అభ్యసనా ఫలితాలు పరీక్షించేందుకు ఉపాధ్యాయులకు శుక్రవారం సమావేశం ద్వారా అవగాహన కలిగించనున్నట్టు ఆయన వెల్లడించారు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమాలు ఉంటాయని ఎంఈవో వివరించారు. మండలంలోని ఆయా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయుల్లో సగంమందికి 21న, మిగిలిన సగం మందికి 22వ తేదీన సమావేశాలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానంపై 22వ తేదీన, అప్పర్ ప్రైమరీ, హై స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులపై టెలీ కాన్ఫరెన్స్‌లు ఉంటాయని వివరించారు. టెలీ కాన్ఫరెన్స్‌లకు అంతరాయం కలుగకుండా జనరేటర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మార్సీ భవనంలో ఆర్ఓటీ లేకుంటే ఎమ్మార్సీ గ్రాంట్ నుంచి కొత్తది ఏర్పాటు చేసుకోవాలని ఎంఈవో పేర్కొన్నారు.

రైల్వే సమాచారం


రాజమండ్రి వైపు వెళ్ళే రైళ్ళ వివరాలు

నెంబర్ రైలు పేరు	ఎక్కడ వరకు	సమయం
12728 గోదావరి ఎక్స్	విశాఖ	00.42
12784 ఏసీ ఎక్స్	విశాఖ(7)	01.20
12740 గరీభ్‌రథ్	విశాఖ	03.15
18048 అమరావతి	హౌరా(1,3,5,6)	04.19
12738 గౌతమి	కాకినాడ	04.40
17487 తిరుమల	విశాఖ	05.00
18510 ఎక్స్‌ప్రెస్	విశాఖ(4,5,1)	05.15
12829 సూపర్ ఎక్స్	భువనేశ్వర్ (6)	05.35
22802 వీక్లీ ఎక్స్‌ప్రెస్	విశాఖ(7)	06.30
67300 ప్యాసింజర్	రాజమండ్రి	07.00
12718 రత్నాచల్	విశాఖ	07.24
12840 మెయిల్	హౌరా	08.00
18464 ప్రశాంతి	భువనేశ్వర్	08.15
12862 లింక్	విశాఖ	08.25
13352 బొకారో	దన్‌బాద్/టాటానగర్	08.50
18190 లింక్	టాటానగర్ లింక్	08.50
18502 గాంధీధామ్	విశాఖ (2)	09.00
57225 ప్యాసింజర్	విశాఖ	10.54
12864 సూపర్‌ఫాస్ట్	హౌరా	11.01
17239 సింహాద్రి	విశాఖ	11.17
12804 స్వర్ణజయంతి	విశాఖ (1,4)	12.40
22416 ఏపీ ఎక్స్‌ప్రెస్	విశాఖ(2,4,6)	14.14
12806 జన్మభూమి	విశాఖ	15.00
57257 ప్యాసింజర్	కాకినాడపోర్టు	15.30
11019 కోణార్క్	భువనేశ్వర్	15.40
12842 కోరమండల్	హౌరా	16.40
17205 ఎక్స్‌ప్రెస్	కాకినాడ(1,3,5)	16.00
18646 ఈస్ట్‌కోస్ట్	హౌరా	18.16
57231 ప్యాసింజర్	కాకినాడ పోర్టు	19.25
67261 ప్యాసింజర్	రాజమండ్రి	20.45
12704 ఫలక్‌నుమా	హౌరా	23.01
57271 ప్యాసింజర్	రాయగడ	23.21

● బ్రాకెట్లలో ఉన్న సంఖ్యలకు సంబంధించి 1- సోమవారం, 2- మంగళవారం అలా.. 7- ఆదివారం అని చదువుకోవాలి

- తాడేపల్లిగూడెం టౌన్

నీటి ఎద్దడికి చెక్



పట్టణంలో రెండోసమ్మర్ స్టోరేజ్ ట్యాంక్

రూ.31.65 కోట్లతో నిర్మాణం

టెండర్ల ప్రక్రియ ప్రారంభం

వేసవిలో సమృద్ధిగా నీటి సరఫరాయే లక్ష్యం

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

వేసవిలో సమృద్ధిగా తాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధమయింది. తాడేపల్లిగూడెం పట్టణానికి దాహార్తిని తీర్చే రెండో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌ను రూ.31.65 కోట్లతో బృహత్తర ప్రాజెక్టును నిర్మించనున్నారు. కడియపు చెరువులో 58 ఎకరాలను ప్రభుత్వం రెండో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ కోసం కేటాయించింది. ఏలూరు కాల్వ నుంచి కడియపు చెరువుకు అక్కడ నుంచి పంపుల చెరువుకు నీరు మళ్ళించేలా పైపు లైన్ వేయనున్నారు. కడియపు చెరువు చుట్టూ పటిష్టమైన బండ్‌ను ఏర్పాటు చేస్తారు. వీటన్నింటికి అమృత్ పథకంలో రెండో దశలో నిధులు సమీకరించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు కోసం దాదాపు రూ.8కోట్ల నిధులను కేటాయించనుంది. మునిసిపాలిటీ అధిక మొత్తంలో నిధులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఆదిశగా మునిసిపాలిటీ సంసిద్ధమవుతోంది. ఆర్థిక సంఘం నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొంత మేర నిధులు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు మునిసిపాలిటీ ఆదాయంలోను కొంత మొత్తాన్ని ప్రాజెక్టు కేటాయించేలా నిర్ణయం తీసుకున్నారు. నిధుల విషయంలో భారమే ఎదురవుతున్నప్పటికీ నిధుల సమీకరణలో అన్ని మార్గాల్లోనూ రప్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. కడియపు చెరువులో 980 మిలియన్ లీటర్ల నిల్వ సామర్థ్యం ఉండే సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌ను తీర్చిదిద్దనున్నారు. తద్వారా వేసవిలోను రెండు పూటలా సమృద్ధిగా నీరు అందించేందుకు అవకాశం ఉంటుంది. 75 రోజుల పాటు నిరంతరాయంగా మంచినీటి సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం వేసవిలో నెలరోజుల పాటు మంచినీరు ఇవ్వడానికి కటకటలాడుతున్నారు. ఉదయం పూట విద్యుత్ సరఫరా నిలిపివేస్తూ మంచినీటి పంపిణీ చేపడుతున్నారు. రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పూర్తయితే అటువంటి ఇబ్బందులు ఏమీ ఉండవు. వేసవిలోను సమృద్ధిగా మంచినీరు అందించేందుకు అవకాశం ఉంటుంది.

50 కిలోమీటర్లు పైపులైన్..

రెండో సమ్మర్ స్టోరేజ్‌ట్యాంకుతో పాటు పట్టణంలోను సమర్థవంతంగా అమలుచేసేలా నీటి సరఫరా కోసం కొత్తగా 50 కిలోమీటర్ల విస్తీర్ణంలో పైపులైన్‌లు వేయనున్నారు. ప్రస్తుతం ఆరు ఓవర్ హెడ్‌ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. కడకట్ల, యాగర్లపల్లిలో మరో రెండు ఓవర్ హెడ్‌ట్యాంకులు నిర్మాణం అవుతున్నాయి. మంచినీరు ప్రస్తుతం ఒక్కో వ్యక్తికి 70 లీటర్ల వంతున సరఫరా చేయగలుగుతున్నారు. ఆ సామర్థ్యాన్ని పెంచాలంటే మరో ట్రీట్‌మెంట్ ప్లాంట్ అవసరం కానుంది. తొలుత రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పూర్తిచేసినట్టైతే తదుపరి ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు చర్యలు తీసుకోవచ్చునన్న భావన మునిసిపాలిటీల్లో ఉంది.

రెండేళ్ళలో పూర్తి : చైర్మన్ బొలిశెట్టి



రెండో సమ్మర్ స్టోరేజ్‌ట్యాంకును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ఇప్పటికే పట్టణంలో ప్రధాన రహదారులు, డ్రెయిన్లు వంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చాం. తాగు నీటి సరఫరాను పెంపొందించేందుకు రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు ప్రణాళిక సిద్ధం చేశాం. ఆదిశగా రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ప్రస్తుతం టెండర్లు పిలిచారు. రెండేళ్ళలో రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెస్తాం.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

బ్యాంకర్ల సమీక్షలో చైర్మన్ శ్రీనివాస్



బ్యాంకర్లతో సమీక్షిస్తున్న మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్

తాడేపల్లిగూడెం అర్బన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ లబ్ధిదారులను ఎంపిక చేసే సమయంలో బ్యాంక్ అధికారులు పారదర్శకత ప్రదర్శించాలని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఛాంబర్‌లో గురువారం బ్యాంకర్లతోను, కౌన్సిలర్లతోను ఆయన సమీక్షించారు. చైర్మన్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి వివిధ బ్యాంక్‌ల ఆధ్వర్యం లో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. దీన్ని గుర్తించి ఆయా బ్యాంక్‌ల పరిధిలో నమోదు చేయించుకున్న లబ్దిదార్లు విధిగా హాజరై బయోమెట్రిక్ వేయాలని సూచించారు. రుణాలు తీసుకున్నవారు యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇలా చేయడం వల్ల నిజంగా రుణాలు అవసరమైన వారిని గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఇచ్చిన రుణాలు అస్తవ్యస్తంగా జరిగింది. నేరుగా కౌన్సిల్ ఆమోదం పొందిన లబ్ధిదారులకే రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు చైర్మన్ సూచించారు. మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి 23వ తేదీ వరకు లబ్ధిదారుల ఎంపి క ఉంటుందన్నారు. లబ్ధిదారుల నుంచి బయోమెట్రిక్ తీసుకోవాలని కోరారు. 18వ తేదీన ఉదయం ఎస్టీలకు 10.30 గంటల నుంచి 11.30 వరకు, ఎస్సీలకు 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు, బీసీలకు 12.30 నుంచి 1.30 గంట వరకు, మైనార్టీలకు 3గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు, కాపులకు 4గంటల నుంచి 5గంటల వరకు నిర్వహిస్తారన్నారు. ఓరియంటల్ బ్యాంక్, కార్పోరేషన్‌బ్యాంక్, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, దేనా బ్యాంక్ పరిధిలో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. ఇదే సమయాల్లో పైకేటగిరిల వారికి 19వ తేదీన కరూర్ వైశ్యాబ్యాంక్, సిండికేట్ బ్యాంక్, కెనరా బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, 21న యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్‌ఆఫ్ బరోడా, 22న ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్, మార్కెట్ బ్రాంచ్, సత్యవతి నగర్ బ్రాంచ్‌లకు చెందిన లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. 23న ఆంధ్రాబ్యాంక్ మెయిన్ బ్రాంచ్, మార్కెట్ బ్రాంచ్, సుబ్బారావుపేట బ్రాంచ్‌ల పరిధిలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, కౌన్సిలర్లు, వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

● యోగంతో సహవాసం చేయాలి

తాడేపల్లిగూడెం టౌన్ : రోగసమయాల్లో మానవులు యోగంతో సహవాసం చేయాలని బీకే కృపాకర్ పేర్కొన్నారు. శివపరమాత్మ జ్ఞానయోగ మందిరంలో గురువారం రెండో రోజు నిర్వహించిన యోగభట్టీ కార్యక్రమం మందిర అధ్యక్షుడు బీకే ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కృపాకర్ మాట్లాడుతూ రోగం విషయంలో ఎక్కువగా ఆలోచించడం, వర్ణించడం చేయకూడదన్నారు. వ్యక్తి ఆరోగ్యాభిమానిగా కాకుండా ఆత్మాభిమానిగా ఉండాలన్నారు. ఎవరి మనసు పరమాత్మ స్మృతిలో ఉంటుందో వారి మనసు సదా ఆనందమయంగా ఉంటుందని పేర్కొన్నారు. భగవంతుడంటే సత్యమన్నారు. మనస్సు సమర్థ స్థితిలో ఉంటే వ్యర్థం వల్ల అలజడి కాదన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్, రాజంపేట, కర్నూలు, కడప, ఉభయ గోదావరి జిల్లాల నుంచి జ్ఞానాభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● 'లోటస్'లో స్వచ్ఛత పక్షోత్సవం

తాడేపల్లిగూడెం రూరల్ : ప్రధాని నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్‌లో భాగంగా భారత రైల్వే జరుపుతున్న స్వచ్ఛతా పక్షోత్సవం సందర్భంగా పెదతాడేపల్లి లోటస్ పాటశాలలో స్వచ్ఛభారత్ అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఉమా శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా స్వచ్ఛభారత్, స్వచ్ఛవిద్యాలయం కార్యక్రమాలు చేపడుతున్నామని స్వచ్ఛభారత్, స్వచ్ఛరైలు కార్యక్రమంలో భాగస్వాములు అయినందుకు ఆనందంగా ఉందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ శనివారం స్వచ్ఛతా రైలు అనే అంశంపై రైల్వేస్టేషన్ నుంచి అవగాహన ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు 'విజిట్' విద్యార్థులు

తాడేపల్లిగూడెం టౌన్ : విద్యార్థులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేవిధంగా కాకినాడ జేఎన్‌టీయూలో శుక్రవారం నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు విజిట్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఎనిమిది మంది విద్యార్థులకు అవకాశం లభించినట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ రాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ఎస్‌డీసీ), అమెరికా బోస్టన్ లోని నార్త్ ఈస్ట్రన్ విశ్వ విద్యాలయం, ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడలో ఈ సదస్సు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. కాకినాడకు వెళ్లనున్న శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విద్యార్థులలో టి.భరణిరాజేశ్వరి, కె.సుమ, పీఎన్‌డీ ప్రసన్న, ఎన్.మనోహర్, డి.నాగసాయి, యూడీఎన్‌వీఎస్ఎస్ కిరణ్, వి.విజయదుర్గ, ఎం.చినబాబు ఉన్నట్టు ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించిన ఎంబీఏ విభాగాధిపతి ఆచార్య కేవీ సత్యప్రకాష్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి బి.వెంకటేష్‌లను ప్రిన్సిపాల్ అభినందించారు.

నిర్మాణాల్లో కాంట్రాక్ట్ కమిటీ భాగస్వామ్యం అత్యవసరం : చైర్మన్

తాడేపల్లిగూడెం అర్బన్ : మునిసిపాలిటీలో చేపట్టే అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్ట్ కమిటీ బాధ్యతాయుతమైన పాత్ర వహించాలని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. కాంట్రాక్ట్ కమిటీ సమావేశం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో గురువారం చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలకు ధీటుగా ఉండాలని పేర్కొన్నారు. నిర్మాణాల విషయంలో కాంట్రాక్ట్ కమిటీ పర్యవేక్షణ ఉంటే పారదర్శకంగా ఉంటుందన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి దానితో కూడిన పనులు వేగవంతంగా జరిగేలా కౌన్సిల్ ఇప్పటికే పర్యవేక్షిస్తోందన్నారు. కాంట్రాక్ట్ కమిటీ టెండర్లదారులను ఎంపికచేయడంలో పారదర్శకంగా ఉండాలన్నారు. కొంతమంది టెండర్‌దారులు తక్కువ శాతానికి కోడ్ చేసి నాణ్యతల విషయంలో సరిగా పాటించడం లేదనే విమర్శలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ కమిటీ సభ్యులు మారిశెట్టి సుబ్బారావు, సింగం సుబ్బారావు, అడపా జమున, పెంటరాజేశ్వరీ, శ్రీరాముల విజయలక్ష్మీ, మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ, ఎంఈ బ్రహ్మాజీ కౌన్సిల్ సిబ్బంది పాల్గొన్నారు.

566 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

తాడేపల్లిగూడెం రూరల్ : మాధవరం పీహెచ్‌సీ పరిధిలోని ఆరుగొలను సబ్ సెంటర్‌లోని పాఠశాలలకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను వైద్య సిబ్బంది గురువారం నిర్వహించారు. 643 మంది విద్యార్థులకు గాను 566 మంది విద్యార్థులకు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించినట్టు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.విజయ కుమార్ పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ ఈవ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు. సర్పంచ్ మలకా వెంకట్రావు, ఆరోగ్య విస్తరణాధికారి పి.కృపావరం, సూపర్‌వైజర్‌లు జేఎన్ జోసెఫ్, ఈ సుజాత, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	: 99854 11547
,, అర్బన్	: 9912838999
,, టౌన్	: 9966977066
,, రూరల్	: 7386843577
పెంటపాడు	: 9989983579

● హలో..హలో..

తాడేపల్లిగూడెం మండల అధికారుల ఫోన్ నెంబర్‌లు

ఎంపీడీవో - రామాంజనేయశర్మ	9493742457
తహసీల్దార్-పాశం నాగమణి	9491041447
ఎంఈవో : పాపారావు	9515159442
హౌసింగ్ ఏఈ: కె.రాంబాబు	7093930626
ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ : శ్రీనివాస్‌బాబు	9100121230
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ : ఎన్ పార్వతి	9100946362
పీఆర్ డీఈ :శ్రీనివాసరావు	9989382861
ఏవో : కె.వేణుగోపాలకృష్ణ	8886612962
హెచ్‌వో :సుధీర్‌కుమార్	8374449137
ఏపీఎం : రత్నకుమారి	9949778268
ఎస్సై : వి.చంద్రశేఖర్	9440796612
ఇరిగేషన్ ఏఈ: వెంకటేశ్వరరావు	9701375829
ఐసీడీఎస్ సూపర్ వైజర్: దుర్గాభవాని	9912565666
ఐసీడీఎస్ సూపర్‌వైజర్ : అమ్మాజీ	9908684236

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	జయజానకి నాయక
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	లై
శ్రీపద్మజ	దండుపాళ్యం-2

ఎలుకల నివారణే లక్ష్యంగా పనిచేయాలి

వ్యవసాయ శాఖ డీడీ వరలక్ష్మి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న వ్యవసాయ అధికారులు, ఎంపీపీ, ఏఎంసీ చైర్మన్

తాడేపల్లిగూడెం రూరల్ : ఎలుకల నివారణకు రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిర్మూలించాలని వ్యవసాయ శాఖ డీడీ పీఎల్ వరలక్ష్మి పేర్కొన్నారు. కృష్ణాయపాలెంలో తాడేపల్లిగూడెం డివిజన్ స్థాయిలో ఎలుకల నివారణపై ఏవోలు, ఏఈవోలు, ఎంపీఈవోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 18 19 తేదీల్లో ఎలుకల నివారణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అందించే బ్రోమోడయోలిన్ మందును నూకలు, నూనె కలిపిన మిశ్రమం చేసి పొట్లాల కింద కట్టుకుని గుర్తించిన ఎలుకల బొరియల వద్ద ఉంచాలని సూచించారు. ఎంపీపీ గన్నమని దొరబాబు మాట్లాడుతూ ఎలుకలను నివారించి పంటను కాపాడేందుకు సహకరించాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ మాట్లాడుతూ ఎలుకల వల్లే పంట చాలా వరకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఏరువాక శాస్త్రవేత్త చలం మాట్లాడుతూ బ్రోమోడయోలిన్ మందును నూకలు, నూనె కలిపి ఎర మందు తయారుచేసి 10 గ్రాములు పొట్లాలను ఎలుక కన్నాల వద్ద ఉంచాలన్నారు. ఏడీఏ మురళీకృష్ణ మాట్లాడుతూ ఎలుకల నివారణకు మొదటి రోజు 18న రైతులంతా ఎలుక కన్నాలను గుర్తించి మట్టితో మూసివేయాలని, రెండో రోజు 19న ప్రతీ గ్రామ పంచాయతీల వద్ద ఎరమందు తయారుచేసి రైతులకు 10 గ్రాముల పొట్లాల కింద కట్టి పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏవో బి.రాజారావు, సర్పంచ్ రెడ్డి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



మాధవరంలో హౌసింగ్ గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామ సభలు

తాడేపల్లిగూడెం రూరల్ : అర్హత గల లబ్ధిదారులను గుర్తించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నారని సర్పంచ్ కౌలూరి పరిమళ పేర్కొన్నారు. మాధవరం పంచాయతీలో హౌసింగ్ లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ వి.రాంబాబు పల్స్‌సర్వేలోని అర్హుల జాబితాను చదివి వినిపించారు. గ్రామసభలో పాల్గొన్న వారు అర్హత ఉన్న వారి పేర్లు సూచించారు. మాధవరం, ఉప్పరగూడెం, బంగారుగూడెం, వీరంపాలెం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. సర్పంచ్‌లు బుర్ల దుర్గ, రాపాక భానుమూర్తి, కేతిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీలు మాదాసు వరలక్ష్మి, పసల వెంకటలక్ష్మి, కొండయ్య, ముత్యాలరాజు, కార్యదర్శులు, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో, ఎంపీపీ తదితరులు

అర్హులకే రుణాలు : ఎంపీపీ

తాడేపల్లిగూడెం రూరల్ : అర్హత గల వారికి రుణాలు అందుతాయని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూల్లో ఆయన పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం డీసీసీబీ బజార్ బ్రాంచ్ పరిధిలోని గ్రామాల అర్జీదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూల్లో 85 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా 54 మందికి మాత్రమే బయోమెట్రిక్ హాజరు పడింది. దీంతో మాన్యూల్ ప్రకారం హాజరు వేసి లబ్ధిదారుల ఎంపిక నిర్వహించారు. ఎంపీడీవో రామాంజనేయశర్మ, వైస్ ఎంపీపీ కొండపల్లి రాయుడు, డీసీసీబీ బజార్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, టీడీపీ జిల్లా కార్యదర్శి మద్దుకూరి ధనరాజు, సర్పంచ్‌లు వెంకటలక్ష్మి, మాదాసు అశోక్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు మండలంలో..

పెంటపాడు : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగించుకుని ఆర్థికంగా రాణించాలని ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి తాడేపల్లిగూడెం యూనికాన్ బ్యాంక్ పరిధిలోని లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు 77 మంది హాజరయ్యారన్నారు. శుక్రవారం తిరుపతిపురం చైతన్య గోదావరి బ్యాంక్, తాడేపల్లి గూడెం ఎస్‌బీఐ బ్యాంక్ పరిధిలో ఇంటర్వూలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు గారపాటి ఉదయ్ భాస్కరరావు, మద్దుకూరి రామకృష్ణ, దత్తుప్రసాద్, వీర్ల సత్యవతి, ఈవోపీఆర్డీ ఎస్‌వీ రమణారావు తదితరులు పాల్గొన్నారు.



పెంటపాడులో ఇంటర్వూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో మల్లికార్జునరావు , తదితరులు



అంధుల ఆర్కెస్ట్రాలో పాటలు పాడుతున్న సభ్యులు

అలరించిన అంధుల ఆర్కెస్ట్రా

పెంటపాడు : ఆశయ సాధనకు అంధత్వం అడ్డుకాదని సాటి చెపుతున్నారు విశాఖ జిల్లా సింహాచలానికి చెందిన స్వర నయన ట్రైనింగ్, రెహిబిలిటేషన్ ఆఫ్ డిసెబుల్డ్ సొసైటీకి చెందిన వై.అమ్మినాయుడు బృందం సభ్యులు తాము అంధులమైనప్పటికి తమ గాన మాధుర్యంతో ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పెంటపాడు ప్రభుత్వ పోస్టు బేసిక్ పాఠశాల ప్రాంగణంలో గురువారం హెచ్ఎం జి.విలియం అనుమతితో ఆర్కెస్ట్రా నిర్వహించి అందరిని మంత్ర ముగ్దులను చేశారు. సొసైటీ ఆర్గనైజర్ అమ్మినాయుడు మాట్లాడుతూ తమ బృందంలో అందరూ అంధులేనని, డిగ్రీలు పూర్తి చేసిన నిరుద్యోగులమన్నారు. ఆర్కెస్ట్రా నిర్వహించగా వచ్చిన సొమ్ముతో మరో 30 మంది అంధ విద్యార్థులకు, 20 మంది అంధ దంపతులకు చేయూతనిస్తున్నామన్నారు.



జట్లపాలెం లో నిర్మాణాలు జరుగుతున్న ఇళ్ళను పరిశీలిస్తున్న డీఈ విజయ్‌బాబు

● త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

పెంటపాడు : ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో రుణాలను పొంది ఇళ్ళను నిర్మించుకుంటున్న లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ డీఈ విజయబాబు సూచించారు. జట్లపాలెంలో జరుగుతున్న ఇంటి నిర్మాణాలను గురువారం డీఈ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 978 మంది లబిదారులకు ఇంటి రుణాలు మంజూరు అయ్యాయని, ప్రస్తుతం 50 ఇళ్ళు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు జయరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● ఉచిత కంటి వైద్యపరీక్షలు

తాడేపల్లిగూడెం రూరల్ : దాతలు ఏర్పాటు చేసే కంటి వైద్యపరీక్షలు ఉపయోగించుకుని మన కంటి లోపాలు ఉంటే సవరించుకునే అవకాశం ఉంటుందని ఎంపీపీ గన్నమని దొరబాబు, ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి పేర్కొన్నారు. జగన్నాథపురంలో నవాబుపాలెం సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పరిమి వీరభద్రరావు అధ్యక్షతన పాలకొల్లు వైద్యుడు కె.వెంకటేశ్వరరావు నేత్రవైద్యశాల సిబ్బందితో ఉచిత కంటి వైద్యపరీక్షలను వారు ప్రారంభించారు. 200 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు, కంటి ఆపరేషన్‌ల నిమిత్తం ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుల్లా అన్నవరం, నీటి సంఘం అధ్యక్షుడు బొల్లిన రామకృష్ణ, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి గూడవల్లి శ్రీను, సొసైటి ఉపాధ్యక్షుడు శేషగిరి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు

● ఆసక్తితో అభ్యసిస్తే ఉన్నత స్థానం

తాడేపల్లిగూడెం రూరల్ : మేనేజ్‌మెంట్ విద్యను ఆసక్తితో చదివితేనే ఉన్నత స్థాయికి చేరగలుగుతారని వాసవి కళాశాల అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు పేర్కొన్నారు. వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం వాసవి ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ మొదటి సంవత్సర క్లాసుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పలు విద్యార్థులకు సూచనలు చేశారు. చక్కని ప్రణాళికతో దువుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నడుచుకునే విధంగా ఉంటే ముందుకు సాగుతామన్నారు. కళాశాల ఉపాధ్యక్షుడు చెక్కా శ్రీమన్నారాయణ మూర్తి, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ జీవీ సుబ్బరాజు, కళాశాల డైరెక్టర్ ఎ.శ్రీహరిరావు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నకరరావు, తదితరులు పాల్గొన్నారు.

● సీనియర్ అసిస్టెంట్‌గా మధుకుమార్

పెంటపాడు : తహసీల్దార్ కార్యాలయంలో మధుకుమార్ సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలను చేపట్టారు. ద్వారకాతిరుమల మండలంలో ఆర్ఐగా పనిచేస్తూ బదిలీపై సీనియర్ అసిస్టెంట్‌గా మండలానికి వచ్చారు. కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న స్వర్ణదుర్గ సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీపై ఏలూరు కలెక్టరేట్‌కు వెళ్ళారు. ప్రస్తుతం కార్యాలయంలో ఆర్ఐ పోస్టు భర్తీ కావాల్సి ఉంది.

● పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

పెంటపాడు : పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని టీడీపీ మండల అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ అన్నారు. బోడపాడు యూపీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. మౌంజీపాడులో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గురు బోధ



బాలికలను ఉన్నత విద్య దిశగా మరింత ప్రోత్సహించాలి

కాకర్ల రాజేశ్వరి, జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఆకివీడు

'గతంలో ఉన్న విద్యా విధానం విద్యార్థులు చదువుకోవడానికి ఉపయోగపడింది. ఆడపిల్లలను బయటకు పంపడానికి తల్లిదండ్రులు సంకోచించి బాలురకే విద్యలో ప్రాధాన్యం కల్పించేవారు. పాఠశాలలు కూడా తక్కువగా ఉండేవి. ఎక్కువ దూరం వెళ్లాల్సి వచ్చేది. నేడు అందుబాటులోనే పాఠశాలలు అభివృద్ధి చెందాయి. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందిస్తున్నారు. సృజనాత్మకతను వెలికితీసి, విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం సమగ్ర మూల్యాంకన విధానం ద్వారా సమీక్షిస్తున్నారు. బాలికల విద్యకు ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు కల్పిస్తోంది. శాస్త్రీయ సాంకేతిక విద్యా విలువలు పెరగడంతో పాఠశాలలో కూడా కంప్యూటర్ విద్య లాంటి కోర్సులు మొదలు పెట్టారు.'

● ఆకివీడు

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
,, రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	ఆనందోబ్రహ్మ
వెంకటలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సంగీత	లై
శ్రీవెంకట గంగారత్నం	మాయా మాల్

సమష్టిగా కదిలితేనే ఎలుకల నుంచి రక్షణ

కాళ్ళ : సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని సమష్టిగా నిర్వహించాలని ఆకివీడు వ్యవసాయ శాఖ ఏడీఏ ఎం. జగ్గారావు అన్నారు. కాళ్ళ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు సామూహిక ఎలుకల నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆకివీడు ఏడీఏ జగ్గారావు మాట్లాడుతూ వరి పంటలో ఎక్కువ నష్టం ఎలుకల ద్వారానే జరుగుతుందని, ఎలుకల నివారణ చేపట్టేందుకు రైతులందరూ సమష్టిగా కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈనెల 18, 19 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. బ్రొమోడయోలోన్ అనే విషపు ఎరను ప్రభుత్వం రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్నామన్నారు. గ్రామస్థాయి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. గ్రామసర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, గ్రామకార్యదర్శి, వ్యవసాయ అధికారి, అభ్యుదయ రైతులు, రైతుమిత్ర గ్రూపులు సభ్యులుగా ఈ కమిటీలో ఉంటారన్నారు. రైతులందరూ కలిసి విషపు ఎరను సామూహికంగా తయారు చేసుకుని పొలాలతో పాటు ఖాళీ స్థలాల్లో కూడా ఎలుకల బొరియలను గుర్తించి విషపు ఎర పొట్లాలను ఉంచినట్లయితే సమర్ధవంతంగా వాటిని నివారించడం సాధ్యమవుతుందన్నారు. వ్యవసాయాధికారి వైవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ నూకలు, నూనెలకు గ్రామపంచాయతీల నుంచి నిధులు ఇచ్చేందుకు డీపీవో అంగీకరించారన్నారు. మేజర్ పంచాయతీ రూ.3వేలు, మైనర్ పంచాయతీ రూ.2వేలు గ్రామ పంచాయతీ నిధుల నుంచి ఖర్చు చేయాలన్నారు.



సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు, అధికారులు

రూబెల్లా వ్యాక్సిన్‌తో ప్రయోజనాలు

పాలకోడేరు : ప్రభుత్వం ప్రతీఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్ధేశ్యంతో ప్రవేశపెట్టిన మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ ఎంతో మేలు చేకూరుస్తుందని, ఈ వ్యాక్సిన్‌ను ప్రతీఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని పాలకోడేరు పీహెచ్‌సీ సూపర్‌వైజర్ రామకృష్ణ అన్నారు. కుముదవల్లి గ్రామంలో పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీని పాలకోడేరు వైద్యసిబ్బంది గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ ఒకే టీకాతో రెండు రోగాలను నయం చేస్తుందన్నారు. ఇదెంతో ఖరీదైందని, 9 నెలలు నిండిన పసిబిడ్డల నుంచి 15సంవత్సరాల్లోపు పిల్లందరికీ ఈ వ్యాక్సిన్ అందించాలన్నారు. అనంతరం విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెరువులకు వేలం పాట

కాళ్ళ : పెదఅమిరం గ్రామంలో రక్షిత మంచినీటి చెరువు, అబ్బాయిచెరువు, పశువుల చెరువు, ఎన్టీఆర్ ఆదర్శ కాలనీలో చిన్న మంచినీటి చెరువులకు గురువారం చెరువుల వేలం పాట నిర్వహించారు. ఈ చెరువుల్లో ఉన్న చేపలను పట్టేందుకు ఒకరోజు వేలం పాట నిర్వహించారు. గ్రామంలో ఉన్న పంచాయతీస్థలాల్లో పచ్చగడ్డి వేలం పాటను కూడా నిర్వహించారు. గ్రామకార్యదర్శి సీహెచ్ సత్యనారాయణ, యిళ్ళా హరిరామకృష్ణ, డొక్కు సోమేశ్వరరావు, గ్రామప్రజలు, వేలం పాటదారులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

కాళ్ళ : జిల్లాస్థాయిలోనే ఉత్తమ ఎంపీడీవోగా అవార్డును అందుకోవడం అభినందనీయమని జడ్పీకో ఆప్షన్ సభ్యుడు గేదెల జాన్ అన్నారు. కాళ్ళ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్‌యాదవ్‌కు ఆత్మీయ అభినందన సత్కారసభ నిర్వహించారు. ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్ ఈ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించి మాట్లాడుతూ శివప్రసాద్‌యాదవ్ వృత్తిలో ఎంతో నిబద్ధతతో పని చేయడం వల్లే ఈ అవార్డు సాధించారన్నారు. ఆకివీడు ఏడీఏ ఎం. జగ్గారావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఉత్తమ అధికారిగా అవార్డు అందుకోవ డం సంతోషించదగ్గ విషయమన్నారు. తహసీల్దార్ ఎంవీ తిలక్, జడ్పీటీసీ బర్రెశ్రీవెంకటరమణ, వ్యవసాయాధికారి వైవీఎస్ ప్రసాద్, బండారు వేణుగోపాలరావు, బర్రె జయరాజు, కట్రెడ్డి శ్రీనివాసరావు, వివిధ శాఖాధికారులు, గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.



ఎంపీడీవో శివప్రసాద్‌యాదవ్‌ను సన్మానిస్తున్న నేతలు



కాళ్ళలో ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న చిత్రం

బీసీ కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కాళ్ళ : బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందేందుకు ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తప్పనిసరిగా యూనిట్‌ను ఏర్పాటు చేసి లబ్ధి పొందాలని కాళ్ళ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్ అన్నారు. కాళ్ళ మండల పరిషత్ కార్యాలయంలో బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందేందుకు లబ్ధిదారులు ధరఖాస్తు చేసుకున్నారు. గురువారం నాడు వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. హాజరైన లబ్ధిదారులకు తొలుత వేలిముద్రలు సేకరించి ఏ యూనిట్ ఏర్పాటు చేస్తున్నారు, ఎలా నిర్వహిస్తారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.



కాళ్ళ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న జడ్పీటీసీ బర్రెశ్రీవెంకటరమణ

మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

కాళ్ళ : మధ్యాహ్న భోజన పథకాన్ని జడ్పీ హైస్కూల్లో సక్రమంగా అమలు చేయాలని జడ్పీటీసీ బర్రెశ్రీవెంకటరమణ అన్నారు. కాళ్ళ హైస్కూల్‌లో గురువారం నాడు మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించి, వంటలు స్వయంగా రుచి చూశారు. వంటలు శుభ్రమైన వాతావరణంలోనే చేయాలని, ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రతతో పాటు హైస్కూల్‌లో చెత్తచెదారాలు లేకుండా చూడాలని వెంకటరమణ ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. ఆగష్టు 15వ తేదీన కాళ్ళ హైస్కూల్‌కు జెండా వందనానికి విచ్చేసినప్పుడు హైస్కూల్ ప్రాంగణం అపరిశుభ్ర వాతావరణంతో నిండి ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు పాఠశాల అభివృద్ధి, పాఠశాల పరిశుభ్రత పాటించేలా కృషి చేయాలన్నారు.



పెన్నాడలో మొక్కలు నాటుతున్న పంచాయతీ సిబ్బంది

పచ్చదనంతో పర్యావరణ రక్షణ

పాలకోడేరు : గ్రామాల్లో మొక్కలు నాటడం ద్వారా గ్రామ వాతావరణం పచ్చగా ఉండటమే కాకుండా ఈ మొక్కలు పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదం చేకూరుతాయని పెన్నాడ సర్పంచ్ ఇట్టా సురేష్‌బాబు అన్నారు. పెన్నాడ గ్రామంలోని ఖాళీస్థలాల్లో, శ్మశానవాటికల వద్ద, రహదారుల వెంబడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పంచాయతీ సిబ్బంది గురువారం చేపట్టారు. దీనిలో భాగంగా హిందూ శ్మశానవాటిక వద్ద గ్రామసర్పంచ్ సురేష్‌బాబు కొబ్బరిమొక్కలను నాటారు. ప్రతీఒక్కరూ మొక్కలను పరిరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. మొక్కలు నాటడం ద్వారా ప్రతీఒక్కరూ ఆరోగ్యంగా ఉండగలుగుతారన్నారు. గ్రామ వాతావరణాన్ని సుందర వాతావరణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎలుకల నిర్మూలన మందు పంపిణీ

పాలకోడేరు : ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 18,19 తేదీల్లో ఎలుకల మందును పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయాధికారి జయవాసుకి తెలిపారు. దీనిలో భాగంగా 18వ తేదీన పంటపొలాల వద్ద ఎలుకల కన్నాలను గుర్తించి మట్టితో పూడ్చే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. 19వ తేదీన తెరబడిన ఎలుకల కన్నాల్లో ఉచితంగా పంపిణీ చేసిన బ్రొమోడయోలోన్ విషపు ఎర పొట్లాలను ఆ కన్నాల వద్ద పెట్టే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం ద్వారా ఎలుకలను నివారించి రైతులు లబ్ధి పొందాలని కోరారు.

మహానందిని సందర్శించిన ఎమ్మెల్యే శివ

కాళ్ళ : కర్నూలు జిల్లా నంద్యాలలో ఉపఎన్నికల ప్రచారం కోసం ఎమ్మెల్యే శివరామరాజు వెళ్ళారు. ఈ సందర్భంగా మహానంది శివాలయాన్ని ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు గురువారం సందర్శించి స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు అందుకున్నారు. ఆయన వెంట తెలుగుదేశం నాయకుడు పొత్తూరి వెంకటేశ్వరరాజు, ఉండి ఏఎంసీ వైస్‌ఛైర్మన్ జుత్తిగ నాగరాజు, పలువురు తెలుగుదేశం నాయకులు ఉన్నారు.



నోటికి నల్ల రిబ్బన్లతో నిరసన తెలుపుతున్న కాపు నేతలు

నల్లబ్యాడ్జీలతో కాపు నేతల నిరసన

కాళ్ళ : కాపులను బీసీల్లో చేర్చే వరకు తమ పోరాటం ఆగదంటూ కాళ్ళ మండల కాపు నాయకులు గురువారం నాడు నోటికి నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. నంద్యాల ఉపఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కొంతమంది కాపు నాయకులతో సమావేశం నిర్వహించారన్నారు. ముద్రగడకు చెందిన కాపు నాయకులను ఆ సమావేశానికి పిలవలేదన్నారు. సీఎం చంద్రబాబునాయుడు కాపులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. లేని పక్షంలో 2019ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. తెలుగుదేశం, కాంగ్రెస్, బీజేపీ పార్టీకి చెందిన కాపు నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు కూడా నిరసన తెలిపారు. కాళ్ళ మండల కాపు సంఘం అధ్యక్షుడు చిన్నాపురపు రాంబాబు, గంటా బాలు, ఆరేటి రంగారావు, ఎరుబండి రామాంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లికొండ నవీన్, దిలీప్, బండి మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు రూబెల్లా వ్యాక్సిన్లు

ఉండి: ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చెరుకువాడలోని వడ్డిగూడెం అంగన్‌వాడి కేంద్రంలో మీజిల్స్-రుబెల్లా కార్యక్రమం జరిగింది. గురువారం అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్ళి పిల్లలకు టీకాలు వేసినట్లు వైద్యఅధికారి గౌతమి తెలిపారు. ఇప్పటివరకు 33ప్రభుత్వ పాఠశాలలు, 6ప్రైవేట్ పాఠశాలలు, 34 అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు టీకాలు వేశామన్నారు. టీకాలు వేయించుకోని వారిని గుర్తించి సెప్టెంబర్ 1వ తేదీన ఆయా కేంద్రాలలో వేస్తామన్నారు.. ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతీరోజు ఈ టీకాలు వేస్తున్నామన్నారు. 9నెలలు నుంచి 15సంవత్సరాలు లోపు పిల్లలు 6,448మంది లక్ష్యంగా గుర్తించి ఇప్పటి వరకు 5,433మందికి టీకాలు వేశామన్నారు.

పైప్ లైన్ లీకేజీ పనులు పూర్తి చేయాలి

● బొండాడ తాగునీటి ప్రాజెక్టును పరిశీలించిన ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ అమరేశ్వరరావు

కాళ్ళ : బొండాడ తాగునీటి ప్రాజెక్టు పనులను ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ అమరేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే శివరామరాజు సూచనల మేరకు ఎస్‌ఈ అమరేశ్వరరావు 11గ్రామాల సర్పంచ్‌లు, నాయకులతో సమావేశమయ్యారు. పైపులైన్ లీకేజీలు అరికట్టి శివారు ప్రాంతాలకు స్వచ్ఛమైన నీటిని అందిస్తామని ఆయన అన్నారు. బొండాడ నుంచి గోగుతిప్ప శివారు ప్రాంతాలకు పైపులైన్ ద్వారా స్వచ్ఛమైన నీటిని అందించే ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్కడక్కడ పైపులైన్ లీకేజీల మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఎస్‌ఈ సూచించారు. బొండాడ, బొండాడపేట, ఎల్ఎన్ పురం, ఆనందపురం, మేకలదిబ్బ, సత్యనారాయణపురం, మాలవానితిప్ప, గోగుతిప్ప గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆయన వెంట ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ బీవీ గిరి, ఏఈటి శ్రీనివాసరావు, బొండాడపేట సర్పంచ్ గుడ్ల మోహన్ రావు, ఎల్ఎన్ పురం సర్పంచ్ తంపాకుల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు కట్రెడ్డి శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, ఎంపీటీసీ సభ్యుడు గుడాల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్ఈ అమరేశ్వరరావు

దళితుల రాస్తారోకో

ఆకివీడు: రాజ్యాంగం రాసింది దళితుడు అంబేద్కర్ అని మంత్రి ఆదినారాయణరెడ్డి తెలుసుకోవాలని దళిత నాయకులు దుయ్యబట్టారు. దళితులపై మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారని, వాటిని వెనక్కు తీసుకోవాలంటూ గురువారం ఆకివీడులో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దళితులు అంజలి రమేష్, గుండుగొలను ధనరాజ్, జంగం సుధాకర్ మాట్లాడుతూ దళితుల్లో ఉన్నత చదువులు చదివిన వారున్నారన్నారు. మంత్రి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని లేకపోతే ఆదినారాయణరెడ్డి మంత్రి పదవి నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్లాడ్‌సన్, సాయమ్మ, రాజు, సీతయ్య, మేరీశిశా, మద్దా వెంకటరత్నం, కిస్‌మిస్‌రావు తదితరులు ఉన్నారు.



ఆకివీడులో ఆందోళన చేస్తున్న దళితులు



ఉండి మండల పరిషత్ కార్యాలయంలో ఎలుకల నిర్మూలనపై మాట్లాడుతున్న వ్యవసాయాధికారి విశ్వాసరావు

సామూహిక ఎలుకల నిర్మూలనకు రైతులంతా కలిసి సాగాలి

ఉండి: ఈనెల 18.19వ తేదీలలో మండలంలోని అన్ని గ్రామాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టాలని ఉండి మార్కెట్‌యార్డు ఛైర్మన్ సాగిరాజు సాంబశివరాజు అన్నారు. గురువారం ఉండి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏఎంసీ ఛైర్మన్ సాంబశివరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎలుకల నిర్మూలన కార్యక్రమంను చేపడుతుందన్నారు. వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు సూచించన మేరకు రైతులు ఎలుకల కన్నాలపై మందును ఏర్పాటుచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో అధికారులు ప్రచారం చేయించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏవో విశ్వాసరావు, ఎండీవో రెడ్డియ్య, తహసీల్దార్ దుర్గాకిశోర్ , కేవీకే శాస్త్రవేత్త సుమన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు

వైభవంగా వారాలమ్మ పండుగ

ఉండి: ఉండిలోని కోండ్రోతుపేటలో గురువారం వైభవంగా వారాలమ్మ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలను జరిపారు. అమ్మవారికి బిందెలతో నీటిని తీసుకెళ్లి అభిషేకాలను నిర్వహించారు. యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ వీధులవెంట మేళతాళాలు, వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. గరగ నృత్యాలు ప్రదర్శించారు. అలాగే ఉండి మండలం ఎన్ఆర్‌పీ అగ్రహారంలోని బీసీ కాలనీలో వారాలమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. యువతీయువకులు చేసిన కర్రసాము, తదితర ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొన్నారు.



ఉండిలో జెండా ఆవిష్కరణ చేస్తున్న పాత్రికేయులు

ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 60 వసంతాల వేడుకలు

● ఉండి పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ

ఉండి: ఉండిలో ఏపీయూడబ్ల్యూజే 60వ వసంత వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా నాయకులు ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని గురువారం ఉండి పెద్దవంతెన సెంటర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన స్థూపం వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణమోహన్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యుల ఆధ్వర్యంలో. తొలుత జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రెస్ క్లబ్ నాయకులు ఏపీయూడబ్ల్యూజే జిందాబాద్, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్ళి అగ్రహారంలో వున్న రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడ నుంచి ఉండి రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద వున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



చంద్రన్న రైతుక్షేత్రం సమావేశంలో వ్యవసాయాధికారి శ్రీనివాసు

సార్వా సాగులో మందుల వాడకం వద్దు

ఆకివీడు: సార్వా సాగు వరి పంటలు ప్రస్తుతానికి ఆశాజనకంగా ఉన్నాయని వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాసు అన్నారు. గురువారం స్థానిక దొడ్డనపూడి కాలువ ప్రాంతంలోని ఇల్లాపు చిన అప్పారావు పొలం గట్టు దగ్గర చంద్రన్న రైతుక్షేత్ర సమావేశం నిర్వహించి మాట్లాడారు. వ్యవసాయాలు ప్రస్తుతానికి బాగున్నాయని రైతులు ఎటువంటి మందులు వాడనవసరంలేదన్నారు. ఎలుకలను వ్యవసాయాధికార సూచనల మేర సరైన సమయంలో నివారించకపోతే నష్టం వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో రాజు, ప్రసాద్, నరసింహారావు, ఏఈవో లావణ్య తదితరులు ఉన్నారు.



మహదేవపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో చర్చిస్తున్న నేతలు, అధికారులు

అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు

ఉండి: అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేస్తామని సర్పంచ్ జుత్తుగ శ్రీను తెలిపారు. గురువారం ఉండి మండలం మహదేవపట్నంలోని పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశం జరిగింది. 2016కు సంబంధించి ప్రజాసాధికారిక సర్వే ద్వారా ఇళ్లులేని వారిని 905 మందిని గుర్తించామన్నారు. దీంట్లో అర్హులెంతమంది, అనర్హులెంతమంది వాటి వివరాలను ఒక తీర్మానం చేసినట్లు తెలిపారు. దాంతో 878మంది అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. 27మంది అనర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతీ వానికి ఇళ్ళుండాలని లక్ష్యంతో వుందన్నారు. ఈసమావేశంలో హౌసింగ్ ఏఇ, ఉపసర్పంచ్ నరసింహామూర్తి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసనలు

ఆకివీడు: ఆర్థికంగా వెనుకబడిన కాపులకు రిజర్వేషన్‌లు కల్పించాలని రాధా-రంగా మిత్రమండల నిర్వాహకుడు నిమ్మల నాగు అన్నారు. కాపుల కోసం కాపు ఉద్యమనేత ముద్రగడ చేపట్టిన పాదయాత్రను అడ్డుకోవడం దుర్మార్గం కావడంత గురువారం వెంకయ్య వయ్యేరు కాలువలో జలదీక్ష చేపట్టి నిరసనలు తెలిపారు. నాగు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన రిజర్వేషన్ హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చుండూరి భోగారావు, సత్తినేడి మణి, పుప్పాల టీంకు, మంతెన సాయి, తలారి రవి, బండి నరేష్, చినమిల్లి ప్రసాద్, బండారు వెంకటరత్నంనాయుడు, మోటుపల్లి రాఘవేంద్రరావు, నక్కా మణి తదితరులు ఉన్నారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఆకివీడు: విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యాభ్యాసం చేయగలరని పీహెచ్‌సీ వైద్యుడు రవికిరణ్‌రెడ్డి అన్నారు. గ్రామంలో ఉన్న బీసీ, ఎస్సీ బాలురు-122, ఎస్సీ బాలికలు-64 మంది విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందచేశారు. రవికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో డయోరియా, విష జ్వరాలు ప్రబలుతుండడంతో వసతి గృహాల్లోన్ని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా తుమ్ములు, దగ్గు, నీరసం, కాళ్ళు-తల నొప్పులు వంటి చిన్న చిన్న సమస్యలున్నాయని వాటి తగ్గట్టుగా మందులు అందచేశామన్నారు. ఈయన వెంట సూపర్‌వైజర్ ఉమామహేశ్వరావు, భాస్కరావు, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఏఎన్ఎం పద్మ, సంతోష్ తదితరులు ఉన్నారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు


నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు



		వనామి రొయ్య ధర కేజీలో	
కట్లా-బొచ్చె	రూ.104=00		
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.430=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.380=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.330=00
రూప్‌చంద్	రూ. 85=00	60 కౌంట్	రూ.300=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.280=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.270=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.240=00
పంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.230=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

నిడమర్రు : ఎంఆర్ వ్యాక్సిన్ ద్వారా ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను కాపాడవచ్చని, తల్లిదండ్రులు 15 సంవత్సరాల్లోపు పిల్లలకు తప్పక టీకా వేయించాలని పెదనిండ్రకొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సాగిరాజు జానకిరామరాజు అన్నారు. పెద నిండ్రకొలను, పత్తేపురం గ్రామాల్లో గురువారం అంగన్ వాడీ కేంద్రాల్లో సుమారు 690 మంది పిల్లలకు మిజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేసే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కేవీఎన్ హరీష్ మాట్లాడుతూ మిజిల్స్ వ్యాక్సిన్ ద్వారా పిల్లలకు తట్టు, పొంగు వంటి వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు.

గురుబోధ



ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య

కెఎల్ఎన్ శర్వాణి, ఉపాధ్యాయురాలు

"ప్రైవేట్ కాన్వెంట్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనకు ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలి. అన్ని పాఠ్యాంశాలతోపాటు తెలుగు భాష బోధనకు ఉపాధ్యాయులు పాటుపడాలి. ఆ దిశగా విద్యార్థులకు తర్ఫీదును ఇవ్వాలి. విద్యార్థులకు సంస్కృతి, ఇతిహాసాలను, వాటిలో నీతిని వివరించాలి. అలాగే పాఠ్యాంశాలపై విద్యార్థులు ఎంతమేర శ్రద్ధపెడుతున్నారో ఎప్పటికప్పుడు పరిశీలించాలి. క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు బోధనతోపాటు అలవాటు చేయాలి."

● భీమడోలు

నంద్యాలలో పార్టీ గెలుపునకు ప్రచారం

ఉంగుటూరు : నంద్యాలలో ఉప ఎన్నికల్లో మంత్రి భూమా అఖిలప్రియతో ఉంగుటూరు జడ్పీటీసీల ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు చింతల శ్రీనివాస్, పలువురు టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ చింతల శ్రీనివాస్ ఫోన్‌లో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఆయన టీడీపీ ప్రధాన కార్యదర్శి సిరిబత్తుల కృష్ణమోహన్, పెద్దిరెడ్డి శివలు ఉన్నారు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఉంగుటూరు : ఉంగుటూరు మండలం చేబ్రోలులోని షిరిడీసాయి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో గుత్తా గాంధీ, బొడ్డు రవిచంద్రకుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	జయ జానకి నాయక
కుమారి	లై

భీమడోలు :

శ్రీనివాస	నక్షత్రం

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ సభ్యుడు తన్నీడి పుల్లారావు



ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు

గణపవరం : భారతదేశ చరిత్రలో ఏపీయూడబ్ల్యూజే ప్రజా సమస్యలపై పోరాటం చేసి అతి పెద్ద యూనియన్‌గా గుర్తింపు పొందిందని ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ సభ్యులు తన్నీడి పుల్లారావు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక వేడుకలు గణపవరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే గణపవరం ఏరియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, సంత మార్కెట్‌లో ఉన్న పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తొలుత గణపవరం పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా రామాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ 1957లో ఆగస్టు 17న ఏపీయూడబ్ల్యూజే 35మంది సభ్యులతో ఏర్పడి శాఖోపశాఖలుగా విస్తరించి భారతదేశంలో అతిపెద్ద జర్నలిస్టు సంఘంగా రూపాంతరం చెందిందన్నారు. ఈ ఆరు దశాబ్దాల కాలంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏపీయూడబ్ల్యూజే చేసిన పోరాటాల ఫలితంగా విలేకర్లకు అక్రిడేషన్‌లు, బస్, రైల్వేపాస్‌లు, ఆరోగ్యబీమా వంటి సంక్షేమ పథకాలు సాధించుకోగలిగామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు కార్పొరేట్‌స్కూల్‌లో 50 శాతం ఫీజు రాయితీ సాధించగలిగామన్నారు. ఒకజిల్లాలో 1000 మంది జర్నలిస్టులకు ప్రమాద బీమా పత్రాలు అందజేస్తున్నారన్నారు. విజయవాడలో రాష్ట్రసదస్సు నిర్వహించిన ఫలితంగానే జర్నలిస్టులకు మూడు పడకల గదులు నిర్మించి ఇస్తామని సీఎం ప్రకటించడం ఏపీయూడబ్ల్యూజే సాధించిన విజయం అన్నారు. జర్నలిస్టులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేసేందుకు ఏపీయూడబ్ల్యూజే నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు త్రినాథ్, సీహెచ్ ప్రసాద్, పిల్టోస్ పువ్వాడ సూర్యం, శివ, కె. శ్రీమన్నారాయణ, ప్రభుత్వ వైద్య అధికారి రవి కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ హరి, వీఆర్వో ప్రసాద్, కందుల పాటి సత్యనారాయణ పాల్గొన్నారు.



ఉంగుటూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

సమాజాన్ని ప్రభావితం చేసేవి పత్రికలే

ఉంగుటూరు : సమాజంలో పత్రికలు ప్రజలను అత్యంత ప్రభావితం చేస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం ఏపీయూడబ్ల్యూజే వజ్రోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ప్రెస్‌క్లబ్ వద్ద జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చేబ్రోలు యస్సై తాడి నాగవెంకట్రాజు మాట్లాడుతూ జర్నలిస్టుల ద్వారా సమాజంలో ఉన్న అనేక అసమానతలను తొలగించడానికి పత్రికలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఉంగుటూరు, తల్లాపురం సర్పంచ్‌లు గంటా శ్రీలక్ష్మి, పైడిముక్కల రామకృష్ణ, పాండ్రాకుల శ్రీను, శివ, మారోతు వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం ఏరియా ప్రెస్‌క్లబ్ కార్యదర్శి భుజంగరావు, కార్యవర్గసభ్యులు గుత్తికొండ శ్రీనివాసరావు, పీవీ పెద్దిరాజు, ఉంగుటూరు హాస్టల్‌వార్డెన్ వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధికారుల సలహాలు పాటించండి

భీమడోలు : వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించి వరిసాగులో అధిక దిగుబడులు సాధించాలని ఆత్మ పీడీ విజయలక్ష్మి అన్నారు. భీమడోలు వ్యవసాయ కార్యాలయంలో గురువారం ఆత్మ క్షేత్ర ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఎనిమిది మంది రైతులకు ఒక్కొక్కరికీ నాలుగు వేల విలువైన ఎరువులు, పురుగు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఆత్మ పీడీ విజయలక్ష్మి హాజరై వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందని, రైతులు సాగులో మెళకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. మోతాదుకుమించి పురుగుమందులు వినియోగించవద్దని సూచించారు. కార్యక్రమంలో ఆత్మ డీపీడీ శ్రీహరి, ఆత్మ ఛైర్మన్ కృష్ణమోహన్, ఏడీ జయదేవరాజన్, ఏవో ఉషారాజకుమారి, రైతులు పాల్గొన్నారు.



రైతులకు ఎరువులు అందజేస్తున్న అధికారులు



మంత్రి ఆదినారాయణ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

మంత్రి దళితులకు క్షమాపణ చెప్పాలి

నిడమర్రు : మంత్రి ఆదినారాయణ అహంకారంతో దళితులపై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని కేవీపీఎస్ నాయకుడు కె.విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. నిడమర్రులో గురువారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంత్రి ఆదినారాయణ దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు.అనంతరం జరిగిన ధర్నా కార్యక్రమంలో గవర సత్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ నుంచి పదవుల కోసం, అధికారం కోసం తెలుగుదేశంలో చేరిన ఆదినారాయణ నైతిక విలువకు తిలోదకాలు ఇచ్చారని, వెంటనే ఆయన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబునాయుడు దళితులకు వ్యతిరేకంగా మాట్లాడే మంత్రులను క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుడిసే వెంకటరత్నం, జయమ్మ, సుగుణమ్మ, సత్తుల జానకమ్మలు పాల్గొన్నారు.

విపత్తుల నుంచి రక్షించుకునేందుకు అవగాహన ఒక్కటే శరణ్యం

గణపవరం : సమాజంలో జరుగుతున్న విపత్తుల నుంచి పరిరక్షించుకునేందుకు అవగాహన ఒక్కటే శరణ్యమని యువజన సర్వీసులశాఖ సెట్‌వెల్ మేనేజర్ ప్రభాకరరావు అన్నారు. గణపవరంలోని చింతలపాటిమూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీకాలేజీలో విపత్తు నిర్వహణపై కాలేజీ విద్యార్థులకు నిర్వహించే మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ యువజన సర్వీసులు, సెట్‌వెల్‌సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో మూడురోజులు జరిగే ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ పి.మధురాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యువజన సర్వీసులశాఖ సెట్‌వెల్ మేనేజర్ ప్రభాకరరావు మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న విపత్తుల వల్ల ప్రాణ,ఆస్తి నష్టాలు జరుగుతున్నాయని వీటిని పరిరక్షించుకునేందుకు అవగాహన పెంచుకోవాలన్నారు. సెట్‌వెల్ సంస్థ ద్వారా జిల్లాలోని 400 మంది విద్యార్థులకు ఉచితంగానే విపత్తుల నిర్వహణపై శిక్షణ ఇస్తున్నామన్నారు.సెట్‌వెల్ సంస్థ ద్వారా ఈ ఏడాది సెప్టెంబర్‌లో విజయవాడలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కమాండర్ పోస్టును నిర్వహిస్తున్నారన్నారు. ఈ కమాండ్ పోస్టుల్లో పాల్గొనే వారు ర్యాలీలో పాల్గొనేందుకు ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులు ఇంటర్ 50 శాతం మార్కులను సాధించాలన్నారు. 1998 జనవరి 13 నుంచి 2001 జూన్ 21 మధ్య జన్మించిన వారే అర్హులన్నారు. అక్టోబర్‌లో విజయనగరంలో జరిగే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనేందుకు ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. విద్యావంతులైన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభాకరరావు కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సెట్‌వెల్ మేనేజర్ ప్రభాకరరావు

ఎలుకలు నిర్మూలించడంలో రైతులు సహకరించాలి

ఉంగుటూరు : జిల్లా వ్యాప్తంగా ఎలుకల నిర్మూలనలో భాగంగా రైతులు సహకరించాలని వ్యవసాయశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు గౌసియాబేగమ్ కోరారు. ఉంగుటూరు మండలం రావులపర్రు గ్రామంలో గురువారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంపై ఎంపీఈవోలు, రైతులు, వ్యవసాయ కాలేజీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జేడీ గౌసియాబేగమ్‌మాట్లాడుతూ ఎలుకల వలన జరుగుతున్న పంట నష్టాన్ని వివరించాలంటే రైతులంతా సామూహికంగా వ్యవసాయాధికారులకు సహకరించాలని కోరారు. జిల్లా ఉప సంచాలకులు పీఎల్ వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతి రైతు ఎలుకల నివారణపై అవగాహన పెం చుకుని పంటలను రక్షించుకునేందుకు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో శిక్షణ ఉపసంచాలకురాలు ఉదయకుమారి, డాట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చలం, శాస్త్రవేత్తలు దిబోరా, జాకబ్, కృష్ణాజీ, భీమడోలు సహాయ వ్యవసాయ సంచాలకులు జయదేవరాజన్, ఉంగుటూరు, భీమడోలు వ్యవసాయాధికారులు ఆర్‌ఎస్ ప్రసాద్, ఉషారాజకుమారి, ఎంపీఈవోలు, ఎంఈవోలు, రాజమండ్రి వ్యవసాయ కాలేజీ విద్యార్థినులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై విద్యార్థులకు అవగాహన

ఉంగుటూరు : హాస్టల్ విద్యార్థులు స్వచ్ఛభారత్, పరిసరాల పరిశుభ్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని చేబ్రోలు యస్సై తాడి నాగవెంకట్రాజు కోరారు. ఉంగుటూరు బీసీ బాలుర వసతిగృహంలో విద్యార్థులకు గురువారం సాయంత్రం పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ గంటా శ్రీలక్ష్మి, పైడిముక్కల రామకృష్ణ, ఉంగుటూరు లీగల్ ఎయిడ్ క్లినిక్ అడ్వకేట్ గుత్తికొండ శ్రీనివాసరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సోపానం ఇంటర్వ్యూలు

ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలో సోపానం ఇంటర్వ్యూలకు సంబంధించి గురువారం దూబచర్ల ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో నల్లమాడు, కంసాలిగుంట, గొల్లగూడెం, గోపాలపురం గ్రామాలకు చెందిన 150 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.